

'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 170

శనివారం 10-9-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'కోహినూర్' నీరజ్

డైమండ్ లీగ్ ఫైనల్లో విజేతగా నిలిచిన భారత స్టార్ ప్లేయర్ - 15లో



అక్రమ రుణ యాప్‌లకు చెక్


కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నిర్మల ఆదేశం - 15లో



ప్రిన్స్‌గా వెళ్లి.. రాజుగా లండన్‌కు

బ్రిటన్ రాజు హోదాలో చార్లెస్ శుక్రవారం లండన్‌లో అడుగుపెట్టారు. అనంతరం బ్రిటన్ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

వివరాలు 6లో



కాంగ్రెస్ క్షిపణులను అడ్డుకున్నా

'కాంగ్రెస్ క్షిపణులతో దాడి చేస్తే.. రైఫిల్స్‌తో ధ్వంసం చేశాను' అని ఆ పార్టీ మాజీ నేత గులాంనబీ ఆజాద్ పరోక్షంగా విమర్శించారు.

వివరాలు 6లో



గోగ్రా నుంచి సైన్యం వెనక్కి

లద్దాఖ్‌లోని గోగ్రా హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలోని సైన్యాలను మూడు రోజుల్లో ఉపసంహరించాలని భారత్, చైనా నిర్ణయించాయి.

వివరాలు 6లో



అవి దేశం కోసం ఆలోచించవు

తెలంగాణలో ఒక్క కుటుంబమే అభివృద్ధి చెందుతోందని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ విమర్శించారు.

వివరాలు 16లో

స్థిరంగా అల్పపీడనం

- మరింత బలపడే అవకాశం
- నేడు, రేపు విస్తారంగా వర్షాలు

3 లో

మరో 6,500 మందికి ప్రొబేషన్

- ఈ నెల 1 నుంచి కొత్త వేతనాలు అందుకుంటున్న సచివాలయాల ఉద్యోగులు
- జూన్ నెలాఖరులోగా పరీక్షలు రాసి.. పాసైన వారికి ప్రొబేషన్ ఖరారు

2 లో



హైదరాబాద్‌లో ఘనంగా మహా నిమజ్జనం 2 లో

శుక్రవారం హైదరాబాద్‌లో భక్తజన సందోహం మధ్య నిమజ్జనానికి తరలి వెళ్తున్న ఖైరతాబాద్ గణనాథుడు

కాలువలతో చెరువుల అనుసంధానం

ఉన్నత స్థాయి సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశం

- నియోజకవర్గం యూనిట్‌గా పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలి
- కరువు ప్రాంతాల్లో చెరువులకు నీరు చేరేలా దృష్టి సారించాలి.. అవసరమైన చోట కొత్తగా చెరువులు నిర్మించాలి
- ఆ తర్వాత ఈ ప్రాజెక్టుల పనులు పరుగులు పెట్టించాలి.. ఇందుకు ప్రపంచ బ్యాంకు లాంటి ఆర్థిక సంస్థల సాయం తీసుకోండి
- 10 ప్రాజెక్టుల కోసం రూ.25,497.28 కోట్లు
- గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిన వంతెనల పనులు పూర్తి చేయాలి
- పోర్టుల పరిధిలో ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు



సాక్షి, అమరావతి: రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర తదితర కరువు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువులను అనుసంధానం చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఉండాల్సిన చోట చెరువులు ఉన్నాయా? లేవా? ఉన్న చెరువుల పరిస్థితి ఏంటి? వాటికి నీరు చేరడంలో ఉన్న ఇబ్బందులు, తదితర అంశాలపై సమగ్రంగా

మిగతా 2వ పేజీలో ▶

'వైఎస్సార్ అవార్డుల' అర్హుల ఎంపికకు హైపవర్ కమిటీ

నవంబర్ 1న అవార్డుల ప్రదానం 16 లో

షరతులతో సమ్మతి

అమరావతి రైతుల పాదయాత్రపై డీజీపీకి హైకోర్టు ఆదేశం



- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకే యాత్ర
- ఎక్కడా బహిరంగ సభలు నిర్వహించొద్దు.. అధికారులు, ప్రభుత్వ పెద్దలపై దూషణలు, వ్యాఖ్యలు చేయొద్దు
- ఇతరులెవర్నీ యాత్రలో పాల్గొనేందుకు అనుమతించొద్దు
- 600 మందికే అనుమతి.. వివరాలు డీజీపీకి అందజేయాలి
- షరతులు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టవచ్చు
- రద్దు చేయాలనుకుంటే కారణాలను వివరిస్తూ హైకోర్టుకు రండి

5 లో

మహా నగరాలతో అమరావతి పోలికా?



- గ్రాఫిక్స్‌తో మభ్యపుచ్చి రైతులకూ చంద్రబాబు వెన్నుపోటు: మాజీ మంత్రి కొడాలి నాని
- విశాఖ వాసులను రెచ్చగొట్టడానికే ఇప్పుడు పాదయాత్ర
- అల్లర్లు జరిగితే ఆ మంటల్లో చలి కాచుకోవాలని బాబు కుట్రలు
- లిక్కర్ స్కామ్ అవసరం ఆయనకే ఉంది.. మతి భ్రమించి పిచ్చి వాగుడు
- వైఎస్సార్‌సీపీ మూడు రాజధానులకు కట్టుబడి ఉంది

2 లో

అది పాదయాత్ర కాదు.. ఉత్తరాంధ్రపై దండయాత్రే

- రైతుల పేరుతో ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మాభిమానంపై చేస్తున్న దాడే
- దానిపై ఉత్తరాంధ్ర ప్రజలు తిరగబడితే.. అందుకు బాధ్యుడు చంద్రబాబే
- మంత్రులు బొత్స, ధర్మాన, బూడి, పీడిక, గుడివాడ, సీదిరి స్పష్టీకరణ
- విశాఖకు రాజధాని వద్దని దండయాత్ర చేస్తే.. ఉత్తరాంధ్ర ప్రజలు ఊరుకోరు
- ఇది ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి చేస్తున్న యాత్రే

10 లో

క్లుప్తంగా

ఈ నెల 15 నుంచి అసెంబ్లీ సమావేశాలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్నాయి. 15వ తేదీ ఉదయం 9 గంటలకు శాసనసభ, 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశమై నిర్ణయం తీసుకుంటుంది.

మరో 6,500 మందికి ప్రొబేషన్

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే మరో 6,500 మంది ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రొబేషన్ ఖరారు చేసింది. జూన్ నెలకు ముందు ఏపీపీఎస్సీ నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు హాజరై, జూలై నెలలో వెల్లడైన ఫలితాల్లో అర్హత సాధించిన ఈ ఉద్యోగులకు ప్రొబేషన్ ఖరారు చేసింది. ఈ నెల ఒకటో తేదీ నుంచే పెరిగిన పే స్కేళ్లతో కూడిన వేతనాలను వారికి అందజేస్తోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. రికార్డు స్థాయిలో 1.34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కొత్తగా సృష్టించడంతో పాటు కేవలం నాలుగు నెలల్లోనే వాటి భర్తీ కూడా పూర్తి చేశారు. 2019 డిసెంబరునాటికి తొలి విడత ఉద్యోగాల భర్తీ పూర్తయింది. తొలి విడతలో మిగిలిపోయిన కొద్ది ఖాళీలను కూడా 2020 నవంబరు – 2021 జనవరి మధ్య రెండో విడతగా ప్రభుత్వం భర్తీ చేసింది. నిబంధనల ప్రకారం.. మొదటి విడతలో ఉద్యోగాలు పొంది రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారిలో అర్హత ఉన్న అందరికీ ఒకేసారి ఈ ఏడాది జూన్ 30వ తేదీన ప్రొబేషన్ ఖరారు చేసింది. జూలై నెల (ఆగస్టు 1వ తేదీన అందుకునే వేతనం) నుంచి పే స్కేళ్లతో కూడిన వేతనాలు అందజేసింది. మొదటి విడతలో ఉద్యోగాలు పొంది రెండేళ్ల సర్వీసు పూర్తయినప్పటికీ, నిబంధనల ప్రకారం డిపార్టుమెంట్ పరీక్ష పాసవడంలో ఆలస్యమైన 6,500 మందికి తాజాగా ప్రొబేషన్ ఖరారు చేసింది.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు ఇవ్వలేదు

- నకిలీ ఉత్తర్వులు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు

సాక్షి అమరావతి: ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ అంటూ సామాజిక మాధ్యమాలలో ప్రచారంలో ఉన్న ఉత్తర్వులు నకిలీవని, ఇటువంటి ఉత్తర్వులు ఏపీ ప్రభుత్వం జారీ చేయలేదని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి పోస్టులను ఎవరూ నమ్మవద్దని చెప్పారు. నకిలీ ఉత్తర్వులు సృష్టించిన వారిపైన, సామాజిక మాధ్యమాలలో వ్యాప్తికి కారణమైన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

• తెలంగాణ

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమ్మె

గోదావరిఖని (రామగుండం)/సింగరేణి(కొత్తగూడెం): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లోని కార్మికులు విధులు బహిష్కరించారు. మరోమూడు రోజుల తర్వాత సమావేశం ఏర్పాటు చేస్తామని.. సమ్మె యోచన విరమించాలని యాజమాన్యం గురువారం కోరినా కాంట్రాక్టు కార్మిక సంఘాలు ససేమిరా అన్నాయి. సింగరేణి వ్యాప్తంగా సుమారు 23 వేల మంది కాంట్రాక్టు కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భూపాలపల్లి, ఆర్జీ–1,2,3, ఏపీఏ, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో పలు విభాగాల్లో పనులు నిలిచిపోయాయి. అత్యవసర విభాగాల్లో మాత్రం పనులు కొనసాగాయి. గోదావరిఖని, రామగుండం, కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద వివిధ రూపాల్లో కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. భూపాలపల్లిలో రాస్తారోకో, మణుగూరులో ర్యాలీ, సభ నిర్వహించారు.



కష్టం మేడం! అందరూ ప్రధాని అభ్యర్థిగా ఊహించుకుంటున్నారు!!

కృష్ణాలో మరింతగా పెరిగిన వరద

శ్రీశైలంలోకి 4.51 లక్షల క్యూసెక్కులు.. పది గేట్లు 15 అడుగుల మేర ఎత్తివేత

- నాగార్జున సాగర్ నుంచి 3,81,520 క్యూసెక్కులు దిగువకు
- ప్రకాశం బ్యారేజ్‌లోకి 4.23 లక్షల క్యూసెక్కులు.. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- బ్యారేజ్ 70 గేట్ల ద్వారా 4.11 లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి



శ్రీశైలం ప్రాజెక్టు స్పిల్‌వే ద్వారా సాగర్‌కు విడుదలవుతున్న నీరు

సాక్షి, అమరావతి/శ్రీశైలం ప్రాజెక్ట్/విజయపురి సౌత్: పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం, ఉప నదులు తుంగభద్ర, వేదవతి, భీమాలు ఉరకలెత్తుతుండటంతో శుక్రవారం కృష్ణా నదిలో వరద ఉధ్ధృతి మరింతగా పెరిగింది. సుంకేశుల బ్యారేజ్, జూరాల ప్రాజెక్టుల నుంచి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి 4,51,248 క్యూసెక్కుల నీరు వస్తోంది. స్పిల్ వే పది గేట్లను 15 అడుగుల మేర ఎత్తి 3,79,630 క్యూసెక్కులు, కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 62,071 క్యూసెక్కులు,, మొత్తం 4,41,701 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, హంద్రీ–నీవా, కల్వకుర్తి ద్వారా 11,813 క్యూసెక్కులను తరలిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో పూర్తి స్థాయిలో అంటే 885 అడుగుల్లో 215.80 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. నాగార్జున సాగర్‌లోకి 3,93,553 క్యూసెక్కులు చేరుతుండగా.. కుడి, ఎడమ కాలువలు, ఏఎమ్మార్పీ, వరద కాలువలకు 12,033 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. స్పిల్ వే గేట్లు ఎత్తి, విద్యుదుత్పత్తి చేస్తూ 3,81,520 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌లో 588.1 అడుగుల్లో 306.39 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. పులిచింతల ప్రాజెక్టులోకి 3,53,934 క్యూసెక్కులు చేరుతుండటం, ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో వరద నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రాజెక్టును ఖాళీ చేస్తున్నారు. 4,22,489 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. ఈ జలాలకు కట్టలేరు, మున్నేరు, వాగుల ప్రవాహం తోడవడంతో ప్రకాశం బ్యారేజ్‌లోకి 4,23,138 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. బ్యారేజ్ వద్ద నీటి మట్టం 12 అడుగులను దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కృష్ణా డెల్టాకు 11,258 క్యూసెక్కులను విడుదల చేస్తూ.. మిగులుగా ఉన్న 4,11,880 క్యూసెక్కులను 70 గేట్ల ద్వారా సముద్రంలోకి వదిలేస్తున్నారు.

కడలి వైపు పెన్నమ్మ..

సోమశిల గేట్లు ఎత్తివేత.. 52,510 క్యూసెక్కులు దిగువకు విడుదల పరీవాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం, ఉప నదులు ఉరకలెత్తుతుండటంతో పెన్నమ్మ కడలి వైపు పరుగులు తీస్తోంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సోమశిల ప్రాజెక్టులోకి 51 వేల క్యూసెక్కులు నీరు వస్తోంది. సోమశిల నుంచి కండలేరుకు 7,900 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వరద భారీగా ఉండటంతో సోమశిల ప్రాజెక్టు గేట్లు ఎత్తి 52,510 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. ప్రస్తుతం సోమశిలలో 71.77 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఇక్కడ వదిలేసిన జలాలు మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజ్‌కు చేరుతున్నాయి. శనివారం ఉదయానికి నెల్లూరు బ్యారేజ్‌కు చేరతాయి. ఇక్కడి నుంచి ఆయకట్టుకు నీటిని వదులుతూ మిగులుగా ఉన్న జలాలను సముద్రంలోకి వదిలేయనున్నారు.

పెరుగుతున్న గోదావరి వరద

పోలవరం రూరల్: పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలో వరద క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటి మట్టం 29.120 మీటర్లకు చేరుకుంది. స్పిల్‌వే 48 గేట్ల నుంచి 1,72,986 క్యూసెక్కుల నీరు దిగువకు చేరుతోంది.

‘మనసానమః’ దర్శకుడికి సీఎం ప్రశంసలు



గిన్నీస్ బుక్ పత్రాన్ని సీఎం వైఎస్ జగన్‌కు చూపుతున్న దర్శకుడు దీపక్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ‘మనసానమః’ అనే లఘు చిత్రాన్ని రూపొందించి, ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక అవార్డులు సాధించిన యువ దర్శకుడు దీపక్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఈ లఘు చిత్రం దాదాపు 900 పైగా పురస్కారాలు అందుకోవడంతో పాటు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం తనను కలిసిన దీపక్ రెడ్డికి సీఎం వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇకపై మరిన్ని మంచి చిత్రాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ షార్ట్ ఫిల్మ్‌కు గజ్జల శిల్ప నిర్మాణ బాధ్యతలు వహించారు.

కాలువలతో చెరువుల అనుసంధానం

▶ మొదటి పేజీ తరువాయి

అధ్యయనం చేయాలని చెప్పారు. ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు లాంటి ఆర్థిక సంస్థల సహాయంతో ఈ ప్రాజెక్టు కింద పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. విదేశీ ఆర్థిక సంస్థల సాయంతో (ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్) రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పనుల పురోగతిపై శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరువు ప్రాంతాల్లో చెరువులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. అవసరమైన చోట చెరువులు లేకపోతే.. అక్కడ కొత్తగా చెరువులు నిర్మించాలని ఆదేశించారు. ఈ చెరువులన్నింటికీ గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించేలా కాల్వలతో అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. దీనివల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, పర్యావరణ సమతుల్యత కూడా ఉంటుందన్నారు. చెరువు కింద చక్కగా భూముల సాగు జరుగుతుందని, వ్యవసాయం బాగుండడంతో ఉపాధి, ఆదాయాలు కూడా స్థిరంగా ఉంటాయని తెలిపారు.

ఆ ప్రాజెక్టుల పనుల్లో వేగం పెరగాలి

విదేశీ ఆర్థిక సంస్థల సాయంతో వివిధ రంగాలలో చేపట్టిన ప్రాజెక్టుల పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయంలోగా ఆయా ప్రాజెక్టుల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. న్యూ డెవలప్‌మెంట్ (ఎన్డీబీ)బ్యాంకు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా), ప్రపంచ బ్యాంకు, కేఎఫ్‌బీ.. తదితర బ్యాంకుల రుణ సహాయంతో మొత్తం 10 ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.25,497.28 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా గత చంద్రబాబు ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన వంతెనల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లను వెంటనే పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.



ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

పోర్టుల పరిధిలో సత్వర అభివృద్ధి

రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడుల్లో మూడు పోర్టులు కడుతున్నామని, వీటి చుట్టుపక్కల అభివృద్ధి జరిగే అవకాశాలు బాగా ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వాటి పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం అన్నది చాలా అవసరం అని స్పష్టం చేశారు. దీనివల్ల పోర్టు ఆధారితంగా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ సమీర్ శర్మ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి.సృజన, ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ పి.రాజాబాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలను పరిశీలించిన పీపీఏ బృందం



చల్లవారిగూడెంలో పునరావాస గృహాలను పరిశీలించిన పీపీఏ బృందం



ఎల్ఎన్‌డీపేట పునరావాస కేంద్రం వద్ద ఒక వ్యక్తితో మాట్లాడుతున్న పీపీఏ బృందం

జంగారెడ్డిగూడెం రూరల్/పోలవరం రూరల్: ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ పునరావాస కాలనీలను శుక్రవారం పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) బృందం పరిశీలించింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం, పోలవరం మండలంలోని ఎల్ఎన్‌డీ పేట పరిధిలో ఉన్న కోండ్రుకోట పునరావాస కాలనీలను పీపీఏ బృంద సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, సీఈ రాజేష్‌కుమార్, డైరెక్టర్ దేవేందర్‌రావ్ పరిశీలించారు. కాలనీల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి మౌలిక సదుపాయాల కల్పన, ఆర్ అండ్ ఆర్ పరిహారం గురించి అడిగి తెలుసుకున్నారు. కోండ్రుకోట పునరావాస కాలనీలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించలేదని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందించిన పీపీఏ బృందం తక్షణమే శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించింది. జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీరాణి, సీఈ సుధాకర్‌బాబు, ఐటీడీఏ ఈఈ రమాదేవి, తహశీల్దార్ బి.సుమతి, ఐటీడీఏ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహా నగరాలతో అమరావతి పోలికా?

గ్రాఫిక్స్‌తో మభ్యపుచ్చి రైతులకూ చంద్రబాబు వెన్నుపోటు: మాజీ మంత్రి కొడాలి

సాక్షి, అమరావతి: దేశంలోని మహా నగరాలన్నింటిలో కనీసం 30 మంది ఎమ్మెల్యేలతో పాటు పలు కార్పొరేషన్లు ఉంటాయని అమరావతిలోని తాడికొండ నియోజకవర్గంలో మాత్రం ఐదారు మండలాలు, 29 గ్రామాలు మాత్రమే ఉన్నాయని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. ఇలాంటి ప్రాంతాన్ని మహా నగరాలతో పోలుస్తూ ఆశలు కల్పిస్తున్న ఫోర్ ట్వంటీ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అని మండిపడ్డారు. గ్రాఫిక్స్‌తో మభ్యపెట్టిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. అమరావతి రైతులకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ముంబైలా మారేదంటూ సొల్లు కబుర్లు

దేశంలో మహా నగరం ఢిల్లీ. అక్కడ ఏకంగా 72 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ముంబై నగరానికి 39 మంది శాసనసభ్యులున్నారు. కోల్‌కతాకు దాదాపు 30 మంది ఎమ్మెల్యేలున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 24 మంది ఎమ్మెల్యేలుండగా చెన్నైలో 29 మంది, బెంగళూరులో దాదాపు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. ఆ నగరాలది వందేళ్ల చరిత్ర. అమరావతిలో ఎన్ని సంవత్సరాలు, ఎన్ని లక్షల కోట్లు ఖర్చు చేస్తే, మహా నగరంగా అభివృద్ధి చెందుతుంది? ప్రజలు ఆలోచించాలి. చంద్రబాబు మాయగాడు. ఏమైనా చెబుతారు. తాను రాజధాని నిర్మాణం ప్రారంభిస్తే సీఎం జగన్ ఆపేశారని, లేదంటే అమరావతి ముంబై మాదిరిగా మారేదని సొల్లు కబుర్లు చెబుతున్నారు.

సీఎం జగన్ నిప్పులాంటి మనిషి..

సీఎం జగన్ నిలువెత్తు నిప్పులాంటి మనిషి. ఆయనకు ఒక్క అవ లక్షణం కూడా లేదు. ఆయన్ను తప్పు పట్టాలని ఎల్లో మీడియా ఎంతో ప్రయత్నించింది. ఆయన్ను ఏమీ చేయలేక ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగితే భారతమ్మకు ఆపాదిస్తున్నారు. సీఎం జగన్, ఆయన భార్య ఢిల్లీ వెళ్లి లిక్కర్ కుంభకోణానికి పాల్పడతారా? అసలు ఏమైనా అర్థం ఉందా? ఏ దిక్కూ లేని చంద్రబాబు పక్క రాష్ట్రానికి వెళ్లి అడుక్కోవాలి. హెరిటేజ్‌లో లిక్కర్ అమ్ముకుంటామని కేసీఆర్, స్టాలిన్‌ను అడుక్కోవాలి. అయినా ఏపీతో పోలిస్తే ఢిల్లీలో మద్యం అమ్మకాలు ఎంత?

దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..

అసెంబ్లీని 20 రోజులు నిర్వహించాలని కోరుతున్న యనమల సమావేశాలకు చంద్రబాబును రప్పించాలి. లేనిపోని ఆరోపణలు చేసి వాకౌట్ చేయకుండా సభలో ఉండమని, ఏడవొద్దని చెప్పాలి. అన్నీ చర్చిస్తాం. టీడీపీ సభ్యులకు సభకు వచ్చే ధైర్యం లేదు. వాకౌట్ చేసి బయట మాట్లాడడం, ఎల్లో మీడియాలో చర్చలు పెట్టడమే వారి పని. ఇప్పుడు అమరావతి రైతులు పాదయాత్ర ఎందుకు తలపెట్టారు? విశాఖ వాసులను రెచ్చ గొట్టడానికే. అక్కడ అల్లర్లు జరిగితే ఆ మంటల్లో చలి కాచుకోవాలని చంద్రబాబు కుట్ర పన్నారు.

మూడు రాజధానులతోనే రాష్ట్రాభివృద్ధి..

వైఎస్సార్‌సీపీ మూడు రాజధానులకు కట్టుబడి ఉంది. విశాఖ పరిపాలనా రాజధానిగా తథ్యం. మాకు అమరావతి, కర్నూలు, విశాఖ అన్నీ సమానమే. విశాఖలో రూ.10 వేల కోట్లు వెచ్చిస్తే రాష్ట్రానికి సంపద వస్తుంది. మూడు రాజధానులతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతున్నాం. సీఎం జగన్ సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మందిని అనాథలను చేసి సంపదంతా ఒకే దగ్గర ఖర్చు పెడితే ఎంత మంది లబ్ధి పొందుతారు? ఒకే చోట సంపద మొత్తం ఖర్చు చేస్తే రాష్ట్రం దివాలా తీయదా? ప్రజలు, మేధావులు ఆలోచించాలి.

బాబు ఉచ్చులో పడి మోసపోవద్దు..

చంద్రబాబుకు మతి భ్రమించి పిచ్చి వాగుడు వాగుతున్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను తానే కట్టాడంటాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బాబు భూసేకరణ చేస్తే వైఎస్సార్ నిర్మించారట. గ్రాఫిక్స్‌తో రైతులను పచ్చి దగా చేశాడు. వారి పొలాలు తీసుకుని ఐదేళ్లు ఏ ఒక్క పనీ చేయలేదు. అన్నీ తాత్కాలిక నిర్మాణాలే. ఇప్పుడు మళ్లీ మోసకారి మాటలు చెబుతున్నాడు. తిరుపతి పాదయాత్ర ద్వారా రూ.100 కోట్లు వసూలు చేశారు. ఇప్పుడు అరసవల్లి యాత్ర పేరుతో మరో రూ.100 కోట్లు లాగేస్తున్నాడు. రైతులను రోడ్ల మీద తిప్పుతూ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నాడు. రైతులు చంద్రబాబు ఉచ్చులో పడొద్దు. ఇంకా మోసపోవద్దు.

వైఎస్సార్ చేయూత దరఖాస్తుల గడువు 11 వరకు పొడిగింపు

సాక్షి, అమరావతి: ఈ ఏడాది 45 ఏళ్ల వయసు నిండి అర్హత పొందిన మహిళలకు కూడా ఆర్థిక సహాయం అందించడం కోసం వైఎస్సార్ చేయూత పథకం దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 11వ తేదీ వరకు పొడిగించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల్లోని 45–60 మధ్య వయసున్న మహిళలకు వైఎస్సార్ చేయూత పథకంలో ప్రభుత్వం ఏడాదికి రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా మహిళలకు రూ. 9,179.67 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసింది. ఈ నెల 22వ తేదీన వైఎస్సార్ చేయూత మూడో విడత ఆర్థిక సహాయం అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కొత్తగా అర్హత పొందిన వారి నుంచి ఈ నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించాలని తొలుత గడువు నిర్ధారించగా దానిని ఏడవ తేదీ వరకు పొడిగించారు. తాజాగా ఆ గడువును మళ్లీ ప్రభుత్వం పొడిగించింది.

ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జ్‌గా పురందేశ్వరి తొలగింపు

- ఇటీవలే ఒడిశా ఇన్‌చార్జ్ బాధ్యతల్లోనూ కోతలు
- రెండు చోట్లా మోదీ, అమిత్ షా సన్నిహితులకు పగ్గాలు
- గెలుపే లక్ష్యంగా బీజేపీ హై కమాండ్ వ్యూహ రచన



సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరికి పార్టీ హైకమాండ్ గట్టి షాక్ ఇచ్చింది. ఇప్పటికే ఒడిశా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ బాధ్యతల్లో కోతలు విధించగా తాజాగా ఛత్తీస్‌గఢ్ బాధ్యతల నుంచి పురందేశ్వరిని పూర్తిగా తప్పించారు. 2020 నవంబర్ నుంచి ఆమె ఛత్తీస్‌గఢ్, ఒడిశా బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. పురందేశ్వరి స్థానంలో రాజస్తాన్‌కు చెందిన కీలక నాయకుడు ఓం మాథుర్‌ను ఛత్తీస్‌గఢ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తాజాగా అక్కడ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఇన్‌చార్జ్‌ను మారుస్తూ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది.

యూపీ విజయంలో కీలక పాత్ర

ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు అత్యంత సన్నిహితుడిగా భావించే ఓం మాథుర్ గతంలో గుజరాత్ ఇన్‌చార్జ్‌గా, గతేడాది ఉత్తర ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. యూపీ విజయంలో మాథుర్ తనదైన శైలిలో కీలక పాత్ర పోషించారు. ఏడాదిన్నరగా పురందేశ్వరి అంచనాలకు తగ్గట్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేయని కారణంగానే ఆమెను తప్పించారనే చర్చ జరుగుతోంది.

గెలుపే లక్ష్యంగా మార్పు..

వచ్చే సార్వత్రిక ఎన్నికలతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ క్షేత్రస్థాయిలో భారీ మార్పులు చేపట్టింది. అందులో భాగంగా 15 రాష్ట్రాల్లో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌లుగా బలమైన నేతలకు బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా వచ్చే ఏడాది డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఛత్తీస్‌గఢ్‌లో అధికార కాంగ్రెస్‌ను గద్దె దింపేందుకు బీజేపీ సన్నద్ధమైంది. ఒడిశా ఇన్‌చార్జ్‌గా ఉన్న పురందేశ్వరి బాధ్యతల్లో హై కమాండ్ కోత విధించింది. అంతేకాకుండా ఛత్తీస్‌గఢ్‌కు మరో ఇన్‌చార్జ్‌గా జాతీయ ప్రధాన కార్యదర్శి, అమిత్ షాకి సన్నిహితుడైన సునీల్ బన్సల్‌ను నియమించింది. బన్సల్ రంగంలోకి దిగడంతో పురందేశ్వరి పాత్ర నామమాత్రమే అనే చర్చ జరుగుతోంది. రానున్న రోజుల్లో మరిన్ని మార్పులు చోటు చేసుకొనే అవకాశాలున్నాయని కీలక నేత ఒకరు వెల్లడించారు.

హైదరాబాద్‌లో ఘనంగా మహా నిమజ్జనం

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- 7 గంటలు సాగిన ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర
- 24.60 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ, చేవెళ్లలో రూ.20.20 లక్షలు



సాక్షి, హైదరాబాద్/చేవెళ్ల: తొమ్మిది రోజులపాటు భక్తుల నిత్య పూజలందుకున్న గణనాథుల మహా నిమజ్జనం ఘనంగా పూర్తయింది. హైదరాబాద్‌లో జోరు వానను సైతం లెక్క చేయకుండా పెద్దసంఖ్యలో భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు. డప్పు వాయిద్యాలు, ఆటపాటలు, కోలాటాలతో భక్తులు సందడి చేశారు. ఖైరతాబాద్ 50 అడుగుల పంచముఖ మహాలక్ష్మీ గణపతి నిమజ్జన శోభాయాత్ర 7 గంటలపాటు సాగింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఖైరతాబాద్ మండపం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర సాయంత్రం 6:59 గంటలకు నిమజ్జనంతో ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లో క్రేన్ నంబర్ 4 వద్ద హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం పూర్తవడంతో భక్తులు, నిర్వాహకులు, పోలీసులు సంతోషంతో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన శోభాయాత్రలు, పోలీసు బందోబస్తును డీజీపీ మహేందర్‌రెడ్డి కమాండ్ సెంటర్‌లో సీసీటీవీల ద్వారా పర్యవేక్షించారు. 35,000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మహేందర్‌రెడ్డి వెల్లడించారు.

వేలంలో భారీగా ధర పలికిన లడ్డూలు

ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణనాథుని లడ్డూను బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి వంగేటి లక్ష్మారెడ్డి రూ.24.60 లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. మాదాపూర్‌లోని మైహోమ్ భుజాలో జరిగిన వేలం పాటలో లడ్డూ రూ.20.60లక్షలు పలికింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో రచ్చబండ వినాయకుడి లడ్డూను రూ.20.20 లక్షలకు చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజారెడ్డి దక్కించుకున్నారు. బడంగ్‌పేట్, వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన వినాయక వేడుకల్లో రూ.12 లక్షలకు, కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరినిటీలో రూ.11,12,000కు లడ్డూ కైవసం చేసుకున్నారు. హస్తినాపురం డివిజన్ లక్ష్మీనర్సింహపురం కాలనీలో రూ.9.91 లక్షలకు, మణికొండలో రూ.9.29 లక్షలకు చేజిక్కించుకున్నారు. అత్తాపూర్‌లో న్యూస్టార్ భక్త సమాజం వేలంలో రూ.8.11లక్షలు, మంచిరేవులలో రూ.7.11 లక్షలు, తుక్కుగూడ బొట్రాయి గణేశ్ లడ్డూ రూ.7లక్షలు, చేవెళ్ల మండలం ముడిమేర గ్రామంలో రూ.6.50 లక్షలు, జిల్లెలగూడలో జరిగిన వేలంలో 6.10లక్షలు, మల్లికార్జున కాలనీలో రూ.6లక్షల చొప్పున లడ్డూలను భక్తులు సొంతం చేసుకున్నారు.

స్థిరంగా అల్పపీడనం

నేడు బలపడే అవకాశం

- నేడు, రేపు విస్తారంగా వర్షాలు
- తీరం వెంబడి 45 నుంచి 65 కి.మీ. వేగంతో ఈదురు గాలులు
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వానలు


విజయవాడలో కురుస్తున్న వర్షం

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలపై ఉపరితల ఆవర్తనంతో కలిసి స్థిరంగా ఉంది. ఇది శనివారం నాటికి తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. మరోవైపు రుతు పవన ద్రోణి రాజస్థాన్ నుంచి ప్రస్తుత అల్పపీడనం ప్రాంతం మీదుగా పయనిస్తోంది. మరొక ద్రోణి దక్షిణ కొంకణ్ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తువరకు వ్యాపించి ఉంది. వీటి ఫలితంగా ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడనం ప్రభావంతో శని, ఆదివారాల్లో కోస్తాంధ్రలో అనేక చోట్ల, రాయలసీమలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శుక్రవారం రాత్రి నివేదికలో తెలిపింది. కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రధానంగా ఉమ్మడి విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలకు ఆస్కారం ఉందని వివరించింది. శని, ఆది, సోమవారాల్లో తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది.

భీమునిపట్నంలో 21 సెంటీమీటర్ల వర్షం

అల్పపీడనం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. విశాఖ జిల్లా భీమునిపట్నంలో అత్యధికంగా 21 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో 17.3, విజయనగరం జిల్లా గోవిందపురంలో 16.9, విశాఖ జిల్లా గంభీరంలో 16.2, పరదేశిపాలెంలో 15.9, విజయనగరం జిల్లా డెంకాడలో 15.5, పశ్చిమగోదావరి జిల్లా ఉండిలో 13.9 సెంటీమీటర్లు, భీమవరంలో 11, కాకినాడ జిల్లా తాళ్లరేవులో 10.9, అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో 10.7 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

ప్రజలకు సత్వర న్యాయసేవలు

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కొంగర విజయలక్ష్మి
- శ్రీకాళహస్తి కోర్టును వర్చువల్‌గా ప్రారంభించిన హైకోర్టు సీజే మిశ్రా


మాట్లాడుతున్న జస్టిస్ విజయలక్ష్మి

శ్రీకాళహస్తి: ప్రజలకు సత్వర న్యాయసేవలు అందించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కొంగర విజయలక్ష్మి చెప్పారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో అదనపు జిల్లా కోర్టు, సెషన్స్ కోర్టును శుక్రవారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను త్వరలో న్యాయస్థానాన్ని సందర్శిస్తానని చెప్పారు. జస్టిస్ విజయలక్ష్మి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా త్వరితగతిన కేసులను పరిష్కరించుకునే వీలు కలిగిందన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర, అదనపు జూనియర్ సివిల్ జడ్జి నరేంద్రరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అనంతబాబుపై కేసుల వివరాలివ్వండి

- మృతుని పోస్టుమార్టం నివేదిక సమర్పించండి
- పోలీసులకు హైకోర్టు ఆదేశం.. విచారణ 14కి వాయిదా

సాక్షి, అమరావతి: ఎమ్మెల్సీ అనంతబాబుపై ఉన్న కేసులు, కింది కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్, మృతుడు సుబ్రహ్మణ్యం పోస్టుమార్టం నివేదికను తమ ముందుంచాలని హైకోర్టు శుక్రవారం పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 14కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు జారీచేశారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ అనంతబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనితోపాటు 90 రోజుల్లో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేయనందుకు తనకు డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాలపై శుక్రవారం జస్టిస్ రవి విచారణ జరిపారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ స్వయంగా చెప్పిన వివరాలు తప్ప హత్య విషయంలో ఎలాంటి ఆధారాలు లేవన్నారు. పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్‌లో లోపాలున్నాయన్న కారణంతో కింది కోర్టు దానిని తిరస్కరించిందన్నారు. బెయిల్ మంజూరు చేస్తూ ఎలాంటి షరతులు విధించినా అభ్యంతరం లేదన్నారు. మరోవైపు.. ఈ వ్యాజ్యాల్లో మృతుడు తల్లి నూకరత్నం ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ, అనంతబాబుకు నేరచరిత్ర ఉందని.. ఆయనపై పోలీసులు రౌడీషీట్ కూడా తెరిచారని తెలిపారు. దీంతో న్యాయమూర్తి, పిటిషనర్‌పై ఉన్న కేసులు, అతనిపై దాఖలు చేసిన చార్జిషీట్ వివరాలతో పాటు మృతుడు సుబ్రహ్మణ్యం పోస్టుమార్టం నివేదికను తమ ముందుంచాలని పోలీసులను ఆదేశించారు.

లొంగిపోయిన అనంతబాబు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): తాత్కాలిక బెయిల్ గడువు ముగియడంతో ఎమ్మెల్సీ అనంతబాబు శుక్రవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోయారు. గత నెలలో అనంతబాబు తల్లి చనిపోవడంతో కోర్టు ఆయనకు ఈ నెల 9 వరకు బెయిల్ ఇచ్చింది. గడువు ముగియడంతో ఆయన జైలు అధికారుల ముందు హాజరయ్యారు.

టీడీపీ నేత వంగలపూడి అనితకు బ్యాంకు నోటీసులు

- రూ.82 లక్షల రుణం తీసుకుని చెల్లించని వైనం
- రుణాన్ని రెండు నెలల్లో చెల్లించకపోతే ఆస్తిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక

నక్కపల్లి (అనకాపల్లి జిల్లా): రూ.82 లక్షలు రుణం తీసుకుని చెల్లించని టీడీపీ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు కర్ణాటక బ్యాంకు నోటీసులు జారీ చేసింది. రూ.82 లక్షలను 60 రోజుల్లో చెల్లించాలని లేదా తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో హెచ్చరించింది. ఈ మేరకు బ్యాంకు ఇచ్చిన పత్రికా ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలిగా ఉన్న వంగలపూడి అనిత 2015లో విశాఖపట్నం జిల్లా నక్కపల్లిలో లోక్రిష్ గోకుల్ లేఔట్‌లో తన పేరుతో ఉన్న స్థలాలను విశాఖపట్నంలో ఉన్న కర్ణాటక బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.82 లక్షలు రుణం తీసుకున్నారు. అయితే, సకాలంలో చెల్లించకపోవడంతో కర్ణాటక బ్యాంకు ఈ నెల ఒకటో తేదీన పత్రికా ప్రకటనతోపాటు వంగలపూడి అనితకు నోటీసులు జారీ చేసింది. తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా 60 రోజుల్లో చెల్లించాలని, లేని పక్షంలో తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించింది.

అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్‌గా వేదాంతం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్‌గా వేదాంతం రాజగోపాల చక్రవర్తిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి రెండేళ్లపాటు ఆ పదవిలో రాజగోపాల చక్రవర్తి కొనసాగుతారు.

● తెలంగాణ

మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి

సాక్షి, న్యూఢిల్లీ: మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతి పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీకి మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ టికెట్ కోసం పాల్వాయి స్రవంతితోపాటు స్థానిక నేతలు కృష్ణా రెడ్డి, పి.రవి, కైలాష్ పోటీపడినా అధిష్టానం గోవర్ధన్ రెడ్డి కుమార్తె వైపే మొగ్గుచూపింది. మునుగోడులో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ ట్వీట్ చేశారు.

కోచ్‌ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సంయుక్త నిర్వహణలోని స్పోర్ట్స్ స్కూళ్లలో కోచ్‌ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శాప్ ఎండీ ఎన్.ప్రభాకరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు రెసిడెన్షియల్, ఆశ్రమ స్పోర్ట్స్ స్కూళ్లలో వివిధ క్రీడాంశాలకు సంబంధించి 23 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సంతకం చేసిన సంబంధిత ధ్రువపత్రాలను 19వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు kisce.ap@gmail.comకు మెయిల్ చేయాలని సూచించారు. వివరాలకు శాప్ వెబ్‌సైట్ sports.ap.gov.inను సంప్రదించాలన్నారు.

వివిధ క్రీడాంశాలకు సంబంధించి అవసరమైన కోచ్‌లు

పాఠశాల	క్రీడాంశం
సీతంపేట (బాలురు), పార్వతీపురం మన్యం	ఆర్చరీ, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్
భద్రగిరి (బాలికలు), పార్వతీపురం మన్యం	అథ్లెటిక్స్, హాకీ, జూడో, వెయిట్‌లిఫ్టింగ్
ముసురుమిల్లి (బాలురు), తూర్పుగోదావరి	ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్‌బాల్
వైజీ పాలెం (పీటీజీ-బాలురు), ప్రకాశం జిల్లా	ఆర్చరీ, అథ్లెటిక్స్, హాకీ, వాలీబాల్
మహానంది (బాలికలు), నంద్యాల జిల్లా	ఆర్చరీ, అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్
గొల్లలదొడ్డి (బాలురు), అనంతపురం జిల్లా	అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్

● తెలంగాణ

జీడీపీలో ఖ'నిజ' లక్ష్యం 2.5 శాతం

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

సాక్షి, హైదరాబాద్: దేశ జీడీపీలో బొగ్గు, పెట్రోలియం మినహా ఇతర ఖనిజాల వాటాను 2030 నాటికి 2.5 శాతానికి చేర్చడమే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జరిగే రాష్ట్రాల గనుల శాఖ మంత్రుల జాతీయ సదస్సును శుక్రవారం ప్రహ్లాద్‌జోషి ప్రారంభించారు. ఖనిజ రంగాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు ఈ సదస్సు దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారత ఆర్థికరంగంలో భూగర్భ వనరుల రంగం పాత్ర చాలా తక్కువ. పెట్రోలియం, బొగ్గును కూడా కలుపుకుంటే దేశ జీడీపీలో మైనింగ్ రంగం వాటా సుమారు రెండు శాతంగా ఉంది. పెట్రోలియం, బొగ్గును మినహాయిస్తే ఒక శాతానికి అటుఇటుగా ఉంది' అని జోషి వెల్లడించారు. 'బొగ్గు గనుల వేలం కోసం కేంద్రం ఎన్నో ప్రయాసలకోర్చినా, వచ్చిన ఆదాయం మాత్రం రాష్ట్రాలకే ఇస్తున్నాం. ఈ విధానం ద్వారా రాష్ట్రాల్లో ఉద్యోగాల కల్పనతోపాటు ఆర్థిక రంగానికి ఊతం లభిస్తోంది. నామినేషన్ పద్ధతికి స్వస్తి పలుకుతూ 2015లో తెచ్చిన సంస్కరణల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఇప్పటికే వంద శాతం ఖనిజాన్వేషణ పూర్తయినా భారత్‌లో మాత్రం పదిశాతంగానే ఉంది.' అని కేంద్రమంత్రి ప్రకటించారు. గనుల మంత్రిత్వ శాఖ పథకాలు, కార్యక్రమాలను వివరించే 'ది మైనింగ్ ఎరీనా' డిజిటల్ వేదికను మంత్రి ప్రారంభించారు. ఈ సదస్సుకు ఏపీ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహా 11 రాష్ట్రాల మంత్రులు, 19 రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

గాలి లేనిచోట పెట్టిన దీపము నిశ్చలముగా ప్రకాశించునట్లే, మనోనిగ్రహము కలిగి అత్మయోగం అభ్యసించిన వాని చిత్తము నిశ్చలముగా ఉండును.
– భగవద్గీత

సాక్షి
శనివారం, సెప్టెంబర్, 10

అరుదైన వ్యక్తిత్వం

'రవి అస్తమించని సామ్రాజ్యం' తన ప్రాభవం క్రమేపీ కోల్పోతూ, కొడిగడుతున్న తరుణంలో బ్రిటిష్ పట్టపు రాణిగా వచ్చిన రాణి ఎలిజబెత్–2 గురువారం రాత్రి కన్నుమూశారు. బ్రిటన్‌తో పాటు మరో 14 దేశాలకు లాంఛనప్రాయపు రాజ్యాంగాధినేత హోదాలో అయితేనేమి, పూర్వపు బ్రిటిష్ వలస దేశాలతో కూడిన కామన్వెల్త్ అధినేత హోదాలో అయితేనేమి... ఈ ఏడు దశాబ్దాలూ ఆమె తనదైన ముద్రవేశారు. ఎలిజబెత్–2 సింహాసనం అధిష్ఠించేనాటికి అదే యూరప్ ఖండంలోని అనేక దేశాలు హింసాత్మకంగానో, సామరస్యపూర్వక మార్గంలోనో రాచరిక వ్యవస్థల్ని పూర్తిగా వదుల్చుకుని ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లుగా అవతరిస్తున్నాయి. బ్రిటన్ గురించే చెప్పాలంటే అంతకు రెండున్నర శతాబ్దాల పూర్వమే అది ప్రజాస్వామ్య ఫలాలను రుచిచూడటం ప్రారంభించింది. అయినా బ్రిటన్ ప్రజాజీవన రంగం ఈనాటికీ రాచరిక వ్యవస్థతోనే పెనవేసుకుని ఉండటం, బకింగ్‌హామ్ రాజప్రాసాద పరిణామాలు ఈనాటికీ అక్కడి పౌరుల్లో ఆసక్తిదాయకం కావడం ఆ సమాజ తీరుతెన్నుల్ని పట్టిచూపుతుంది. ఇందుకు రాణిగా ఎలిజబెత్–2 నిర్వహించిన పాత్ర కూడా తక్కువేమీ కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారేందుకు సిద్ధపడటం, తమ పరిధులు, పరిమితులు గుర్తెరిగి మసులుకోవడం వ్యక్తులకైనా, వ్యవస్థలకైనా శోభనిస్తుంది. రాణి ఎలిజబెత్ ఆ పని చేశారు కాబట్టే పెద్దగా వివాదాలు ముసురుకోలేదు. తనదైన ఆ శైలే 70 ఏళ్లపాటు ఆమెను అవిచ్ఛిన్నంగా నిలబెట్టింది. దేశానికి రాచరికం ఎందుకన్న ప్రశ్న తలెత్తకుండా చేసింది.

రాజ్యాధినేతగా ఆమె ప్రతి వారం ప్రధానితో, విదేశాంగ మంత్రి తదితరులతో సంభాషించటం ఆనవాయితీ. ఇంటా బయటా జరిగే పరిణామాలను తెలుసుకోవటం, సలహాలివ్వటం రివాజు. ఆమె రాణి అయ్యేనాటికి విన్‌స్టన్ చర్చిల్ దేశ ప్రధాని. అప్పటికే రెండో ప్రపంచయుద్ధంలో బ్రిటన్ అన్నివిధాలా దెబ్బతిని, తన వలస రాజ్యాల్లో పెల్లుబుకుతున్న జనాగ్రహం పర్యవసానంగా ఒక్కో దేశంనుంచే నిష్క్రమించకతప్పని దుస్థితిలో పడింది. ఆమె వచ్చాక సైతం అది కొనసాగింది. తన తాతలకాలం లోనే రాజ కుటుంబీకులకు ప్రత్యేక ప్రతిపత్తి ఉండే దశ అంతరించి సమానత్వ భావన వచ్చింది. ఇక 1956 నాటి సూయెజ్ కాల్వ సంక్షోభం బ్రిటన్ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీసింది. ప్రపంచంలో తన వాస్తవ స్థానమేమిటో చూపింది. సామ్రాజ్యంగా వెలుగులీనిన బ్రిటన్ యూరోప్ యూనియన్ (ఈయూ)లో ఒక భాగస్వామిగా మారడం... ఆర్థిక సంక్షోభం పర్యవసానంగా అదే ఈయూ నుంచి రెండేళ్లక్రితం బయటకు రావడం వంటి పరిణామాలకు ఆమె ప్రత్యక్ష సాక్షి. స్కాట్‌లాండ్‌లో స్వాతంత్ర్య కాంక్ష క్రమేపీ పెరిగి ఒక దశలో ఆ ప్రాంతం విడిపోతుందేమోనన్న భయాందోళనలు వ్యక్తమయ్యాయి. కూటమి ప్రభుత్వాలూ, వాటి అస్థిరతా సరేసరి. వీటన్నిటినీ చూస్తూ, దశాబ్దాల తన అనుభవంతో ప్రభుత్వంలో ఉండేవారికి ఎప్పటికప్పుడు సలహాలిస్తూ ఆమె తన ప్రభావాన్ని చూపగలిగారు. అదే సమయంలో అనవసర జోక్యం చేసుకుంటున్నారన్న అపప్రథ రాకుండా చూసుకున్నారు. అందుకే బ్రిటన్ రాచరికానికి ఇప్పటికీ ప్రాసంగికత అడుగంటకపోవటం వెనక ఆమె వ్యక్తిగత ముద్రను కాదనలేం.

'రాచరిక వ్యవస్థలోకి తొంగి చూడనంత కాలం దానిపై పూజ్యభావన ఉంటుంది. ఒక్కసారి అలా చూశాక మరి దాన్ని కీర్తించడం అసాధ్యం. అందుకే ఆ మార్మికతను అట్లే కొనసాగనీయండి' అన్నాడు రాజ్యాంగ నిపుణుడు వాల్టర్ బాజెట్ ఒక సందర్భంలో వ్యంగ్యంగా. అలా చూస్తే బకింగ్ హామ్ రాజప్రాసాదంలో దిగ్భ్రాంతిపరిచేవి ఎన్నో కనబడతాయి. 1992లో ఒకేసారి ఆమె సంతానం లోని ముగ్గురు విడాకులు తీసుకోవటం బ్రిటన్ ప్రజానీకం జీర్ణించుకోలేకపోయారు. ఆ మాటకొస్తే తాను రాణి అయిన కొద్దికాలానికే తన సోదరి ఒక సాధారణ వ్యక్తితో సాన్నిహిత్యం నెరపడం, మీడియాలో అది చిలవలు పలవలుగా రావడం, చివరికామె అతన్ని పెళ్లాడి, ఆ తర్వాత కొద్దికాలానికే విడాకులు తీసుకోవటం వంటి పరిణామాలు రాజకుటుంబీకుల్ని ఊపిరాడని స్థితిలో పడేశాయి. ఎందుకంటే రాణిగా ఆమె చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్‌కు సుప్రీం గవర్నర్. సంప్రదాయానికి అత్యంత విలువ నిచ్చే సమాజం దృష్టిలో ఇవన్నీ 'జరగకూడని ఘోరాలు'. ఇక యువరాణి లేడీ డయానా స్పెన్సర్ విషయంలో ఆమె తీవ్ర విమర్శలే ఎదుర్కొన్నారు. కోడలిగా సంప్రదాయ పాత్రలో ఒదిగి, ప్రచారానికి దూరంగా ఉండాల్సిన డయానా ప్రముఖురాలిగా మారడం రాజప్రాసాదంలో ఎవరికీ నచ్చలేదంటారు. డయానాను ఆమె అత్తగా ఆరళ్లు పెట్టారని ఆరోపణ లొచ్చాయి. దానికి తగ్గట్టే 1995లో ప్రిన్స్ చార్లెస్‌తో విడిపోయిన డయానా మరో రెండేళ్లకు పారిస్‌లో దుర్మరణం పాలైనప్పుడు మొదట్లో రాణి నుంచి స్పందన లేదు. చివరకు ప్రజాభిప్రాయానికి ఆమె తలొగ్గక తప్పలేదు. నాలుగురోజులు ఆలస్యమైనా విషాద సూచకంగా రాజప్రాసాదంపై ఉన్న యూనియన్ జాక్‌ను అవనతం చేయమని ఆదేశించవలసి వచ్చింది. ఇక భిన్న సందర్భాల్లో రాజ్యాధినేతగా అమెరికా, ఇజ్రాయెల్ తదితర దేశాల అధినేతలకూ, సీనియర్ సైనికాధికారులకూ నైట్‌హుడ్, ఆనరరీ నైట్ కమాండర్ వంటి భుజకీర్తులు తగిలించడం విమర్శలకు తావిచ్చింది. వీరంతా వియత్నాం, పాలస్తీనా, ఇరాక్ తదితరచోట్ల రక్తపుటేర్లు పారించారన్న ఆరోపణలు ఎదు ర్కొన్నవారు. ఏదేమైనా ఎలిజెబెత్‌లా సంయమనంతో మెలగటం, ఆ ఒరవడిని కొనసాగించటం కుమారుడు చార్లెస్‌కు సంక్లిష్టమైనదే. ఆయన ఆ బాధ్యత ఎలా నెరవేరుస్తారో బ్రిటన్ గమనిస్తూనే ఉంటుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు భాద్రపద మాసం, **తిథి:** పౌర్ణమి ప.3.57 వరకు, తదుపరి బ.పాడ్యమి, **నక్షత్రం:** శతభిషం ఉ.10.54 వరకు, తదుపరి పూర్వాభాద్ర, **వర్జ్యం:** సా.5.04 నుండి 6.35 వరకు
దుర్ముహూర్తం: ఉ.5.51 నుండి 7.58 వరకు
అమృతఘడియలు: రా.2.17 నుండి 3.51 వరకు.

సూర్యోదయం : 5.50
సూర్యాస్తమయం: 6.05
రాహుకాలం : ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

విమోచన కాదు, సమైక్యత!

విశ్లేషణ



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

ప్రతి ఏడాదీ సెప్టెంబర్ 17కు ముందు మొదలయ్యే చర్చ ఈసారి మరింత తీవ్రమైంది. హైదరాబాద్ విమోచనా దినంగా ఏడాది పొడవునా సంబరాలు జరుపుతామని బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'ఐక్యతా విగ్రహం' పేరిట భారీ సర్దార్ పటేల్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దాన్ని విముక్తి విగ్రహం అని ఎందుకు అనలేదు? సమైక్యతా వైఖరి, విముక్తి వైఖరి మధ్య ఉన్న సూక్ష్మమైన తేడా వల్ల విముక్తి వైఖరితో ముస్లిం జనాభాను రెచ్చగొట్టవచ్చు. కానీ పాత గాయాలను మర్చిపోవడంలో, రాజీపడి శాంతియుతంగా జీవించడంలో తామెంతో ఉదార హృదయులమని భారత ప్రజలు నిరూపించుకున్నారు. అందుకే విలీనమా, విమోచనా అనే ప్రశ్నలను దాటి సమైక్యత అనే సమాధానం దగ్గర స్థిరపడటమే ఇప్పుడు మనకు కావలసింది!

తెలంగాణలో సెప్టెంబర్ 17... ఆరెస్సెస్/బీజేపీ చుట్టూ సమీకృతమవుతున్న హిందుత్వ శక్తులకూ, విస్తృతార్థంలో ఉదార ప్రజాస్వామ్య వాదులైన ఇతరులకూ మధ్య రాజకీయ వివాదం సృష్టించింది. తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆ రోజును హైదరాబాద్ విమోచనా దినంగా నిర్ణయించడంతో పాటు, 2023 సెప్టెంబర్ 17 వరకు ఏడాది పొడవునా సంబరాలు జరుపుతామనడంతో ఈసారి ఆరోజు మరింత స్పర్థాత్మకంగా మారింది. బహుశా ఆ పార్టీ చివరి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ రాజరిక పాలన నుంచి విముక్తి పొందిన దినంగా భావిస్తూండవచ్చు. అదే సమయంలో ఆరెస్సెస్/బీజేపీ జాతీయ వ్యూహాన్ని ఎదుర్కోవడానికి, జాతీయ సమైక్యతా దినాన్ని సెప్టెంబర్ 16 నుంచి ఏడాదిపాటు జరుపుకోవాలని టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆరెస్సెస్/బీజేపీ తొలినుంచీ నిజాం పాలనను రాచరిక పాలనగా కాకుండా హిందువులపై ముస్లింల పాలనగా చూస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ దూకుడుతో కూడిన ముస్లిం వ్యతిరేక వైఖరి నేపథ్యంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ రోజును జాతీయ సమైక్యతా దినంగా అధికారికంగా జరపాలని నిర్ణయించింది. మోదీకి వ్యతిరేకంగా తనను తాను జాతీయ నేతగా కేసీఆర్ ప్రదర్శించుకుంటున్న నేపథ్యంలో దీనికి ప్రాధాన్యత ఉంది. అదే సమయంలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పిలుస్తున్న కమ్యూనిస్టులను పట్టించుకునే వారే లేరు.

జునాగఢ్ సంస్థానాన్ని అక్కడి ముస్లిం పాలకుడు మూడవ ముహమ్మద్ మహబత్ ఖాన్‌జీ పాకిస్తాన్‌లో కలిపేస్తున్నట్లు ప్రకటించి, చివరకు పాకిస్తాన్‌కు పారిపోయాడు. దీంతో భారతదేశంలో విలీనమైన చిట్టచివరి రాష్ట్రంగా జునాగఢ్ నిలిచింది. కానీ ఆరెస్సెస్/బీజేపీ కూటమి దీని గురించి ఎంతమాత్రమూ మాట్లాడటం లేదు. నాడు దేశ ఉప ప్రధానిగానూ, హోంమంత్రిగానూ ఉన్న సర్దార్ పటేల్ నిర్ణయాత్మకమైన నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానం 1948లో భారత దేశంలో విలీనం కావడంపై పూర్తి స్థాయి చర్చ జరగాల్సి ఉంది. కశ్మీర్ తర్వాత హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలిపిన నేపథ్యంలో జాతీయ సమైక్యత అంశంపై అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. దేశం నడిబొడ్డున భంగకరమైన సంస్థానాన్ని వదిలేయకుండా భారతదేశం ప్రస్తుత రూపంలోని రాజ్యాంగబద్ధమైన యూనియన్‌గా 1948 సెప్టెంబర్ 17 నుంచి ఉనికిలోకి వచ్చింది.

భారత యూనియన్‌లో కశ్మీర్ 1947 అక్టోబర్ 27న చేరిందని అందరికీ తెలిసిన సత్యమే. వాస్తవానికి కశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు స్వతంత్ర దేశాలుగా ఉండాలని అనుకోగా, జునాగఢ్ రాజు పాకిస్తాన్‌తో కలిసిపోవాలని నిశ్చయంగా కోరుకున్నాడు. సర్దార్ పటేల్, ఆనాడు హోంశాఖ కార్యదర్శిగా ఉన్న వీపీ మీనన్ నిర్వహించిన దౌత్య చర్చల ఫలితంగా మిగిలిన సంస్థానాలు భారత్‌లో విలీనమయ్యాయి. సంప్రదింపులు జరిపే సామర్థ్యంలో మీనన్ ప్రసిద్ధుడు.

కశ్మీర్ అనేది హిందూ రాజు ఏలుబడిలోని ముస్లింలు మెజా



రిటీగా ఉన్న రాజ్యం. అదే హైదరాబాద్‌లో హిందువులు మెజారిటీగా ఉండగా, ముస్లిం రాజు పాలనలో ఉండేది. దేశ విభజన సందర్భంగా భారత్ నుంచి పశ్చిమ పాకిస్తాన్, బంగ్లాదేశ్ విడిపోయిన తర్వాత కశ్మీర్, హైదరాబాద్‌లను భారత యూనియన్‌లో కలుపుకోవడంపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండేది. దేశం లోపల గానీ, సరిహద్దుల మీద గానీ ఇతర దేశాలు లేకుండా భారత్ ఒక సార్వభౌమాధికార, స్వతంత్ర దేశంగా ఇలాంటి సమైక్యత ద్వారానే ఉనికిలో ఉండగలుగుతుంది. కశ్మీర్ భారత సరిహద్దులోని సమస్యాత్మక ప్రాంతంగా కనిపించగా, హైదరాబాద్ సంస్థానం కేంద్రానికి మరింత పెద్ద సమస్యగా ఉండేది. ఈ సమస్య పట్ల నెహ్రూ, పటేల్ చాలా తీవ్ర దృష్టితో ఉండేవారు. హైదరాబాద్ సంస్థానం విలీనం కాకపోయి నట్లయితే, భారతదేశానికి అర్థమే మారిపోయి ఉండేది.

ఆరెస్సెస్ కూడా హైదరాబాద్ సంస్థానానికి సంబంధించి అలాంటి విలీనమే జరగాలని కోరుకుంది. భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ సంస్థానాన్ని తన సాయుధ పోరాటానికి ప్రయోగాత్మక స్థావరంగా చేసుకుంది. హైదరాబాద్ ముస్లిం సంస్థానం కాబట్టి ఆరెస్సెస్ దాని మనుగడకే వ్యతిరేకంగా ఉండేది. కానీ ఆరోజుల్లో ఆరెస్సెస్ గుర్తించదగిన శక్తిగా ఉండేది కాదు. ప్రారంభం నుంచీ వారి జాతీయవాదం ముస్లిం వ్యతిరేక ఎజెండా చుట్టూనే తిరుగుతుండేది.

భౌగోళికంగా ఐక్యమైన, పాలనకు అనువైన దేశాన్ని పాలక పార్టీగా కాంగ్రెస్ కోరుకుంది. పోలీసు చర్య తర్వాత హైదరాబాద్ సంస్థానం విలీనమయ్యాకే అలాంటి దేశం ఏర్పడింది. కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాల్లో అనేక మరణాలు, హింసకు దారితీసేటటువంటి బలప్రయోగం జరపడం కేంద్ర ప్రభుత్వానికి అవసరమైంది. అది పూర్తిగా మరొక గాథ!

ప్రతి సంవత్సరం ఈ అంశంపై ఆరెస్సెస్/బీజేపీ రాష్ట్రంలో మతపరమైన ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తుండటంతో, చాలాకాలం ఊగిసలాట తర్వాత టీఆర్ఎస్ ఈసారి ఒక స్పష్టమైన వైఖరి తీసుకుంది. ముస్లింలు, ముస్లిమేతరుల మధ్య పెరిగిన విభేదాలతో 2023లో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలుపును ఆశిస్తూ కేంద్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగిపోయింది. సమైక్యతా వైఖరి, విముక్తి వైఖరి మధ్య ఉన్న సూక్ష్మమైన తేడా వల్ల విముక్తి వైఖరిని చేపడితే తెలంగాణలోని 15 శాతం ముస్లిం జనాభాను రెచ్చగొట్టి, వారిని లక్ష్యంగా చేసుకుని వేధించవచ్చు. అయినా 1948 సెప్టెంబర్ 17న ఏం జరిగిందని? భారత యూనియన్‌లోకి మరో సంస్థానం విలీన మైంది. అంతే కదా!

'ఐక్యతా విగ్రహం' పేరిట గుజరాత్‌లో భారీ సర్దార్ పటేల్ విగ్రహాన్ని ప్రధాని మోదీ స్వయంగా ప్రతిష్ఠించారు. జునాగఢ్, హైదరాబాద్, కశ్మీర్‌లను విశాల భారత్‌లో ఐక్యం చేయడానికి బాధ్యుడు పటేల్. మరి ఆయన విగ్రహానికి విముక్తి విగ్రహం అని ఎందుకు పేరు పెట్టలేదు? మరే హోంమంత్రి అయినా ఇతర సంస్థానాలను సులభంగా విలీనం చేసేవారు. కానీ ఈ మూడు సమస్యాత్మక సంస్థానాలను విలీనం చేయడంలోనే పటేల్ గొప్పతనం ఉంది. ఈ ఒక్క కారణం వల్లే కాంగ్రెస్ శిబిరం నుంచి సర్దార్ పటేల్‌ను లాగి, ఆయనను ఆరెస్సెస్/బీజేపీ తమ ఘన చిహ్నంగా రూపొందించుకున్నాయి. నెహ్రూ లాగా వంశపారంపర్య సమస్యలు ఏమీ లేని అతి పెద్ద శూద్ర వ్యవసాయ నేపథ్యం కలిగిన వాడు కాబట్టే పటేల్ చుట్టూ రాజకీయ, ఆర్థిక పెట్టుబడిని ఆరెస్సెస్/బీజేపీ ఖర్చు చేస్తున్నాయి.

తెలంగాణ ప్రజలు, ఇతర పార్టీలు ఒక సామూహిక సంకల్పంతో సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినంగా జరుపుకోవడమే సరైనది. అప్పుడు మాత్రమే ఈ సమస్య చుట్టూ ఉన్న మతపరమైన ఎజెండాను సామూహికంగా పాతరేయవచ్చు.

హైదరాబాద్ చేరిక ఒప్పందంపై ఇరువురూ సంతకాలు చేశాక సర్దార్ పటేల్, నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పక్కపక్కనే నడుచుకుంటూ వెళుతున్న చక్కటి ఫొటోగ్రాఫ్ కనబడుతుంది. పైగా జునాగఢ్ పాలకుడిలా కాకుండా, ఉస్మాన్ అలీఖాన్ భారత్‌లోనే చివరివరకూ ఉండిపోయారు. ఆయన గానీ, ఆయన కుటుంబం గానీ పాకిస్తాన్ పట్ల ఎన్నడూ విశ్వాసంతో లేరు. ఆయన కుటుంబ ఆస్తిలో చాలా భాగాన్ని భారత యూనియన్‌కే ఇచ్చేశారు. ఢిల్లీలోని సుప్రసిద్ధమైన హైదరాబాద్ హౌజ్ కూడా భారత ప్రభుత్వానికి నిజాం ఇచ్చిందే. అమృతోత్సవాలుగా పిలుస్తున్న ఈ కాలంలోనూ నిజాంనూ, ముస్లిం సమాజాన్నీ దూషించడం ఎందుకు?

పాత గాయాలను మర్చిపోవడంలో రాజీపడి శాంతియుతంగా జీవించడంలో తామెంతో ఉదార హృదయులమని భారత ప్రజలు నిరూపించుకున్నారు. జాతీయవాదం అంటే స్వాతంత్ర్య పూర్వ కాలపు గాయాలను మళ్లీ కెలికి, వాటిపై కారం పూయడం కాదు. జాతీయవాదం అంటే ప్రజలు నిత్యం కొట్టుకునేలా చేయడం కాదు. ఈ సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినంగా జరుపుకొందాం. సర్దార్ పటేల్‌కూ, ఆనాటి సమరంలో అన్ని వైపులా మరణించిన అమరులకు నివాళులు అర్పిద్దాం.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

రాజ్యమేలిన మౌనం



వార్త బయటికి రాగానే (ఎలిజబెత్ రాణి మరి లేనట్టు) బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు పోగైన భారీ జనంలో ముందు మొత్తం నిశ్శబ్దం రాజ్యమేలింది. ఆ తర్వాత 'గాడ్ సేవ్ ద కింగ్' పాటను వాళ్లు అందుకున్నారు.

– ఆన్ స్టివార్ట్, జర్నలిస్ట్

గురి తప్పింది



ఒక్క మాటలో 'బ్రహ్మాస్త్ర' సమీక్ష: నిరాశ పరిచింది. విజువల్ ఎఫెక్ట్స్ మీద ఎక్కువ, విషయం మీద తక్కువ దృష్టి పెట్టారు. మెరుపులు ఎక్కువ, ఆత్మ తక్కువ.

– తరణ్ ఆదర్శ్, విమర్శకుడు

అమెరికా విధానం



రష్యాతో పోరాడేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా సుమారు 11 బిలియన్ డాలర్ల సైనిక సహాయం చేస్తోంది. చైనాను ఎదుర్కొనేందుకు తైవాన్‌కు 3 బిలియన్ డాలర్లనూ, తన వాయుసేనను సిద్ధం చేసుకోవడానికి పాకిస్తాన్‌కు 45 కోట్ల డాలర్లనూ వాగ్దానం చేసింది. ఘర్షణలు లాభకరం, శాంతి నాశనం.

– విక్రమ్ సూద్, మాజీ ఉన్నతాధికారి


కన్నీళ్లు కార్చలేం



చరిత్ర పొడుగునా బ్రిటిష్ వాళ్లు ఏనాడూ దురాక్రమించని దేశాలు కేవలం 22. 'నూతన ప్రపంచానికి' బ్రిటిష్ నౌకలు 30 లక్షల ఆఫ్రికన్లను బానిసలుగా రవాణా చేశాయి. ఆసియా, ఆఫ్రికా ఖండాలకు బ్రిటిష్ సామ్రాజ్యం కరువునూ, దుర్భర పరిస్థితులనూ తెచ్చిపెట్టింది. కాబట్టి రాణికి కన్నీళ్లు లేవు. బ్రిటిష్ రాచరికానికి కన్నీళ్లు లేవు.

– అద్వైద్, హిస్టారియన్

అంతరంగం తెలియట్లే?



తన ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని రెజిమెంట్లకు సుభాష్ బోసు ఎందుకు గాంధీ, నెహ్రూ, ఆజాద్, ఝాన్సీ రాణీ పేర్లు పెట్టుకున్నారు? ఎందుకు సావర్కర్, హెగ్డేవార్, గోల్వాల్కర్, ముంజే పేర్లు పెట్టుకోలేదు? మోదీ లేదా ఇంకెవరైనా ప్రముఖ చరిత్రకారుడు దీన్ని నాకోసం వివరించగలరా దయచేసి. థాంక్యూ.

– సలీల్ త్రిపాఠి, సంపాదకుడు

మొదటి ప్రధాని



ఇక ఇప్పుడు నేతాజీ విగ్రహానికి మోదీ తగిన స్థానం ఇచ్చారు కాబట్టి, 1943లో స్వతంత్ర భారత మొదటి ప్రధాన మంత్రిగా నేతాజీని ప్రకటించాల్సిన సమయం వచ్చింది. 1947లో భారత్‌ను విడిచి బ్రిటిష్‌వాళ్లు పారిపోవడానికి నేతాజీ ఉత్ప్రేరకంగా పనిచేశారని బ్రిటిష్ ప్రధానమంత్రి అట్లీ బహిర్గత పరిచారు.

– సుబ్రమణియన్ స్వామి, కేంద్ర మాజీ మంత్రి

ఒక్కడే లక్ష్యమా?




భారత ప్రభుత్వ గణాంకాలు 1.25 కోట్ల మంది హిందువులు బీఫ్ (పెద్దకూర) తింటారని చెబుతున్నాయి. మోదీ క్యాబినెట్‌లోని న్యాయశాఖా మంత్రి కిరెన్ రిజిజు బీఫ్ తింటారు. మరి ఈ సోకాల్డ్ హిందువులు కేవలం నటుడు రణ్‌బీర్ కపూర్‌ను మాత్రమే ఎందుకు బహిష్కరిస్తున్నారు?

– అశోక్ స్వెయిన్, ప్రొఫెసర్

ఆత్మహత్యలను నివారించవచ్చు

సందర్భం



డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్

ఆధునిక జీవన విధానం ప్రపంచానికి బహూకరించిన అనర్థాల్లో ప్రధానమైనది ఆత్మహత్య. ఉరుకుల పరుగుల జీవి తాల్లో మనుషులు విపరీతమైన ఒత్తిడికి లోనై విలువైన ప్రాణాలు స్వయంగా తీసుకుంటున్నారు. ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం వల్ల కనీసం 135 మంది జీవితాలపై దాని ప్రభావం పడుతోందనేది పరిశీలకుల మాట. ప్రపంచంలో ప్రతి 45 సెకన్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీన్ని బట్టి ఎన్ని కోట్లమంది ఆత్మహత్యల కారణంగా అతలాకుతలం అవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. అందుకే 2003వ సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ 'అంతర్జాతీయ ఆత్మహత్యా నివారణ సంస్థ'ను ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10వ తేదీని 'ఆత్మహత్య నివారణ దినం'గా పాటించాలని ప్రకటిం చింది. 'ఆత్మహత్యలు నివారించదగినవే – చైతన్య పరచడమే కాకుండా కార్యా చరణలో చూపిద్దాం' అన్నది ఈ ఏడాది సంస్థ ఇచ్చిన నినాదం! సమస్యలకు ఆత్మహత్య మాత్రమే పరిష్కారం కాదనీ, మరిన్ని మార్గాలు కూడా ఉన్నాయనే ఆలోచననూ, విశ్వాసాన్నీ, ఎమోషనల్ ఇమ్యూనిటీని పెంచడమే ఈ స్లోగన్ ప్రధాన ఉద్దేశ్యం.




తమ సమస్యకు ఇక ఏ పరిష్కారమార్గం లేదనే భావనతో, భవిష్యత్తుపై నమ్మకం పూర్తిగా కోల్పోయిన వారు; తమ ఆత్మీయుల నమ్మకాలను నిలబెట్టలేకపోయామనే అపరాధ భావన కలిగినవారు, తమ చర్యల వల్ల సమాజం ముందు నిలబడలేమనుకునే అపోహలో ఉన్నవారు... ఆలోచనా విచక్షణను కోల్పోయి క్షణికా వేశంలో ఆత్మహత్యలకు పాల్పడతారు. ఒక్క క్షణం ఆపగలిగినా... నిర్ణయం సానుకూల ధోరణికి మారుతుంది. ప్రధానంగా 15–29 ఏళ్ల మధ్య ఉన్నవారు ఆత్మహత్యా ప్రయత్నం ఎక్కువగా చేస్తున్నారు. మెదడులో సెరొటోనిన్ అనే ద్రవం తక్కువగా స్రవించడం వలన ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వస్తుంది. ఇటువంటి వారు బహిరంగంగానే తమకు ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తోందని చెబుతూ ఉంటారు. వారిని తప్పక మానసిక వైద్యుడి వద్దకు తీసుకెళ్లి, చికిత్స చేయించాలి. నిత్యం వీరిని గమనిస్తూ వుండాలి. అందుబాటులో ఆత్మహత్యకు ఉపకరించే వస్తువులు ఏవీ ఉంచరాదు. ఇది నివారించ దగ్గ సమస్య.

మానసిక ఒత్తిడికి గురయిన వారిని గుర్తించి వ్యక్తిగతంగా మాట్లాడి భవిష్యత్తుపై భరోసా కల్పించాలి. ఏ సమస్యా పరిష్కా రానికి అతీతం కాదనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. ఎంతో కొంత తోడున్నామన్న నమ్మకం మాటల్లోనే కాకుండా, చేతల్లో కూడా చూపించాలి. విజయమైనా, పరాజయం అయినా శాశ్వతం కాదనీ, ఎంతటి వారూ వీటికి అతీతం కాదనీ సోదాహరణంగా తెలియజేయాలి. నిద్ర మాత్రలు, ఇతర మానసిక సమస్యలకు వాడే మందులు బహిరంగంగా అందుబాటులో లేకుండా చూడాలి. దృఢమైన సంకల్పంతో వారికి తోడుగా వుంటూ మానసిక వైద్యులను సంప్రదిస్తే ప్రాణాలను నిలబెట్టి జీవితాలను ప్రసాదించిన వారమౌతాము.

వ్యాసకర్త ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఏపీ విభాగం అధ్యక్షుడు
(నేడు అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ దినం)


ఆంధ్రకు వరం ఈ కొత్త 'పార్క్'

సందర్భం



బి. లలితానంద ప్రసాద్

రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో అంతర్భాగం పారిశ్రామిక ప్రగతి. దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. సహజ వనరులు, మానవ వనరులు గరిష్ఠ స్థాయిలో సద్వినియోగం అవుతాయి. అదే సమయంలో సర్వజనుల అవసరాలు తీరుతాయి. ఇవి ప్రజల ప్రాణాలకు సంబంధించినవి అయినప్పుడు వారి జీవన ప్రమాణ స్థాయి కూడా పెంచుతాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా మన రాష్ట్రానికి కేటాయించిన 'బల్క్ డ్రగ్ పార్క్' (బీడీపీ) మనకు ఈ ప్రయో జనాలు అన్నింటినీ కలుగజేయనున్నది. శక్తిమంతమైన పొరుగు రాష్ట్రాలను కాదని కేంద్రం దీనిని మనకు ఇవ్వటం గమనార్హం. అందునా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీయే కర్ణాటకలోనూ ఉన్నా... దాన్ని పక్కన పెట్టి మన రాష్ట్రానికి ప్రాధాన్యత నివ్వటం హర్షణీయం.



'బల్క్ డ్రగ్ పార్క్' కేటాయించడానికి కేవలం కేంద్ర ఉదారత మాత్రమే కారణం కాదు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్డు, రైలు, నౌకా రవాణా, విద్యుత్తు, నీటి సదు పాయాలు లాంటి మానవ నిర్మిత, సహజ మౌలిక సదుపాయాలు అనేకం ఉన్నాయి. విదేశీ వాణిజ్యానికి కావాల్సిన ఓడరేవులున్న తీరప్రాంతం ఉంది. నైపుణ్య మానవ వనరులు అందించే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు అనేకం ఉన్నాయి. వీటితోపాటు గోదావరి జిల్లాల్లో విజయవంతంగా నడు స్తున్న పలు రకాల పరిశ్రమలు ఉన్నాయి. ముఖ్యంగా బల్క్ డ్రగ్స్‌కు కావాల్సిన అనేక రకాల రసాయనాలు, ఇతర ముడి పదార్థాలు సరఫరా చేయగల సామర్థ్యం ఉన్న సంస్థలు అనేకం ఉన్నాయి. ఇటీవల నూతనంగా సామర్లకోటలో ఆదిత్య బిర్లా గ్రూపు నెల కొల్పిన 'ఆల్కలీ' పరిశ్రమ కూడా రాబోవు పార్క్ అవసరాలను మరింతగా తీర్చగలదు.

ఫార్మా రాజధానిగా పేరుగాంచిన హైదరాబాదులో ఎన్నో ఫార్మా కంపెనీ లను సృష్టించి అంతరించిన ఐడీపీఎల్ ఉండేది. దానికి అవసరమైన సమస్త రసాయనాలు, ఆమ్లాలు, వాయువులు అనేకం తణుకు, కొవ్వూరు, సగ్గొండ ఫ్యాక్టరీల నుండి సప్లై అవుతుండేవి. వ్యవ సాయాధార చక్కెర కర్మాగారాలు రైతు శ్రేయస్సు కొరకు తణుకు, చాగల్లు, ఉయ్యూరు లాంటి చోట్ల నెలకొని ఉన్నాయి. ఆ కర్మాగారాలలో చక్కెరతో పాటు మొలాసిస్ వస్తుంది. దాని నుండి ఆల్కహాల్, ఇతర ఆర్గానిక్ రసాయనాలు తయారు చేస్తారు. అవి బల్క్ డ్రగ్స్ తయారీలో వాడతారు. వీటి కారణం గానే ఇప్పటికే తణుకులో ఆస్ప్రిన్, సాలిసిలిక్ యాసిడ్ తయారీ జరుగుతోంది. అంతరిక్ష నౌకల్లో వాడే రాకెట్ లిక్విడ్ ఇంధనం కూడా తణుకులోనే తయారవడానికి ఈ రసాయనాల లభ్యత ముఖ్య కారణం. తూర్పుగోదావరి జిల్లాలో రాబోయే ఈ బీడీపీలోని సంస్థలకు ఇవన్నీ అమర్చి పెట్టినట్లు అందుబాటులో ఉంటాయి. ఈ పార్క్ కేటాయింపులో వీటన్నిం టినీ పరిగణనలోకి తీసుకుని ఉంటారు.


ఈ పార్క్‌లో ఫార్ములేషన్, ప్యాకింగ్, టెస్టింగ్ లాబ్స్, రవాణా, ఫైనాన్స్ లాంటి అనుబంధ సంస్థలు వస్తాయి. అందువల్ల మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కాలుష్య నివారణ, నియంత్రణ, పారిశ్రామిక భద్రత, సామాజిక బాధ్యత వంటి విషయాల్లో ఎలాంటి రాజీ పడని సీఎం నేతృత్వంలో... రాష్ట్రం పారిశ్రామిక వృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశిద్దాం.

వ్యాసకర్త కార్పొరేట్ వ్యవహారాల నిపుణులు
మొబైల్: 92474 99715

దైవసాక్షాత్కారం జన్మహక్కు

శ్వేతాశ్వతర మహర్షి తన శిష్యులకు బోధించిన ఆధ్యాత్మ విద్య ఆయన పేరు మీదనే శ్వేతాశ్వర ఉపనిషత్తుగా ప్రచారంలోకి వచ్చింది. పరబ్రహ్మ తత్వానికి సంబంధించిన ముఖ్యమైన ఎన్నో విషయాలు ఇందులో ప్రస్తావించబడినవి.

ఒకటో అధ్యాయంలో మహర్షి చెబుతాడు, ప్రతి మనిషి లోనూ పరమాత్మ అంతర్భూతమై ఉన్నాడు అని. నువ్వులలో నూనె లాగా, పెరుగులో వెన్నలాగా, భూమి లోపలి నదుల్లో నీళ్ల లాగా, కట్టెలో నిప్పు లాగా ఉన్నాడుట. రెండో



జ్యోతిర్మయం

అధ్యాయంలో యోగాన్ని గురించి, ప్రాణాయామం, దాని సాధన గురించి చెప్పటం జరిగింది. 19–9–1893న వివేకానందుడు చికాగో నగరంలో ప్రసంగిస్తూ, బ్రహ్మ సాక్షాత్కారం ప్రతి ఒక్కరి జన్మ హక్కు అన్నాడు. 'శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రాః' అని ఎలు గెత్తి చాటాడు. ఆ మంత్రం ఈ అధ్యాయంలోదే.

మూడవ అధ్యాయంలో సగుణ బ్రహ్మ ఉపాసన, నిర్గుణ బ్రహ్మ ఉపాసన రెండింటిని వివరించటం జరిగింది.

నాల్గవ అధ్యాయంలో పరమపురుషుణ్ణి సాక్షాత్కరింపజేసుకొన్న విధం, బహురమ్యంగా వర్ణిస్తాడు ఋషి. త్వంస్త్రీ, త్వంపుమాన్ – నీవు స్త్రీవి, నీవు పురుషుడవు, కర్ర పుచ్చుకొని తడబడుతూ పోయే ముదుసలివి కూడా నీవే అంటాడు. ఐదవ అధ్యాయంలో జీవాత్మ లక్షణం వివరించటం జరిగింది. జీవాత్మ ములుగర్ర మొనలాగా, వెంట్రుక నూరవ భాగంలో నూరవ భాగమంత సూక్ష్మమట.

చివరిది ఆరవది అయిన అధ్యాయంలో ఒక్కడే అయిన భగవం తుడు అన్ని జీవుల్లోను ఉన్నాడు అని ఉపదేశిస్తాడు ఉపనిషత్‌కర్త. ఇట్లా శ్వేతాశ్వేతర ఉపనిషత్తు సర్వ ఉపనిషత్ సారంగా, వివిధ దృక్కోణాల సమన్వయ రూపంగా విలసిల్లుతోంది.

– దీవి సుబ్బారావు

క్లుప్తంగా

పీఆర్‌సీపై నెలలో చర్చలు

- రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ

సాక్షి, అమరావతి: విద్యుత్ ఉద్యోగుల జీత భత్యాలపై ఏర్పడిన ఏకసభ్య వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ) నివేదికను పరిశీలించిన అనంతరం నెలరోజుల్లో ఉద్యోగసంఘాలతో చర్చిస్తామని రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేతలు చెప్పారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ, జెన్‌కో ఎండీ బి.శ్రీధర్‌తో జేఏసీ ప్రతినిధుల సమావేశం శుక్రవారం విజయవాడలోని విద్యుత్ సౌధలో జరిగింది. సమావేశం వివరాలను జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ సాయికుమార్ మీడియాకు వెల్లడించారు. నూతన వైద్య విధానాన్ని రెండునెలల్లో ట్రాన్స్‌కోలో ప్రయోగాత్మకంగా అమలుచేస్తామని, తరువాత అవసరమైన మార్పులు చేర్పులతో అన్ని విద్యుత్ సంస్థల్లో అమలుపరుస్తామని విజయానంద్ చెప్పారని వివరించారు.

'మహర్షి' ఫేం నటుడు గురుస్వామి మృతి


గురుస్వామి

కర్నూలు కల్చరల్: 'మహర్షి' ఫేం నటుడు, కర్నూలుకు చెందిన మిటికిరి గురుస్వామి (80) శుక్రవారం మరణించారు. ఆయనకు 15 రోజుల కిందట బ్రెయిన్ స్ట్రోక్ రాగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, మూడు రోజుల కిందట కర్నూలు బాలాజీనగర్‌లోని స్వగృహానికి వచ్చారు. అప్పటి నుంచి ఇంట్లోనే చికిత్స అందించారు. గురుస్వామి బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. మహేష్‌బాబు హీరోగా నటించిన 'మహర్షి' చిత్రంలో రైతు పాత్రలో అద్భుతంగా నటించి అందరి హృదయాలను గెలుచుకున్నారు. ఆ తర్వాత వరుసగా భీష్మ, ఉప్పెన, వకీల్‌సాబ్, రిపబ్లిక్, చలో ప్రేమిద్దాం, రంగస్వామి... తదితర చిత్రాల్లో నటించి మెప్పించారు.

అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

712వ రోజు రిలే నిరాహార దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నాయకులు


రిలే దీక్షలలో బహుజన పరిరక్షణ సమితి నేతలు

తాడికొండ: అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 712వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో శుక్రవారం పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అమరావతి రైతులను మోసగించి మూడుపంటలు పండే 33 వేల ఎకరాలను పూలింగ్‌కు తీసుకున్న చంద్రబాబు వారికి ఏం న్యాయం చేశాడో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని 5 కోట్లమంది ప్రజల సంపదను ఒక ప్రాంతంలోనే కుమ్మరిస్తే మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మహా నగరాల సరసన అమరావతిని చేరుస్తానంటూ మోసపూరిత హామీలతో చంద్రబాబు 29 గ్రామాల రైతులతో పాటు రాష్ట్ర ప్రజలను నమ్మించి భారీ అవినీతికి పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి అమరావతి ప్రాంత అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాజధాని ప్రాంతంలో నిలిచిపోయిన నిర్మాణాలు వడివడిగా కొనసాగుతున్నాయని చెప్పారు. సమితి నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటున్న ఆర్‌ఐ అరెస్టు

రూ.35 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ


ఆర్‌ఐ మజ్జి అర్జున్‌తో ఏసీబీ అధికారులు

సాక్షి, పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ మజ్జి అర్జున్ రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అరకులోయ మండలంలోని పానిరంగిణి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కిల్లో రామచందర్‌కి జాతీయ రహదారి 516–ఇకి సంబంధించి భూమి పరిహారం చెల్లించేందుకు ఆర్‌ఐ అర్జున్ రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. గతంలో రామచందర్ రూ.10 వేలు ఇచ్చారు. మిగిలిన రూ.40 వేల కోసం ఆర్‌ఐ ఒత్తిడి చేస్తుండటంతో రామచందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రామచందర్ నుంచి లంచం తీసుకుంటున్న ఆర్‌ఐ అర్జున్‌ను ఏసీబీ అదనపు ఎస్పీ కె.శ్రావణి ఆధ్వర్యంలో డీఎస్పీ రమణమూర్తి, సీఐలు సతీష్‌కుమార్, కిశోర్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రమేష్, రామకృష్ణ తదితరులు పట్టుకున్నారు. నగదును సీజ్ చేశారు. ఆర్‌ఐని అరెస్టు చేసి విశాఖలోని ఏసీబీ కోర్టుకు తరలించారు.

షరతులతో సమ్మతి

అమరావతి రైతుల మహా పాదయాత్రపై డీజీపీకి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్రకు సహేతుక షరతులతో అనుమతినివ్వాలని హైకోర్టు డీజీపీని ఆదేశించింది. ఒకవేళ యాత్ర చేపట్టిన వారు షరతులు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పోలీసులకు స్పష్టం చేసింది. అయితే పాదయాత్రకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలనుకుంటే, ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో కారణాలను వివరిస్తూ హైకోర్టును ఆశ్రయించాలని పోలీసులకు సూచించింది. ఏకపక్షంగా అనుమతి రద్దు చేయడానికి వీల్లేదని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అనుచిత వ్యాఖ్యలొద్దు..

పాదయాత్రను ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని అమరావతి పరిరక్షణ సమితిని హైకోర్టు ఆదేశించింది. అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వెళ్లే మార్గంలో ఎక్కడా, ఎలాంటి బహిరంగ సభలు నిర్వహించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. శాంతియుతంగా పాదయాత్ర చేపట్టాలని, ఎలాంటి హింసాత్మక ఘటనలకు పాల్పడరాదని ఆదేశించింది. చట్ట విరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొనరాదని పేర్కొంది. అధికారులు, ప్రభుత్వ పెద్దలను దూషించడం గానీ, వారి గురించి వ్యాఖ్యలు చేయడం గానీ చేయరాదని నిర్వాహకులను ఆదేశించింది. అరసవల్లి వెళ్లే మార్గంలో ఇతరులెవరినీ పాదయాత్రలో పాల్గొనేందుకు అనుమతించరాదని స్పష్టం చేసింది. అయితే యాత్ర చేసే రైతులకు ఇతరులు శాంతియుతంగా సంఘీభావాన్ని తెలియచేయవచ్చని తెలిపింది.



సమర్థనీయంగా లేవు

పాదయాత్రలో కేవలం 600 మంది మాత్రమే పాల్గొనాలని హైకోర్టు నిర్దేశించింది. వారి పేర్లు, వివరాలను డీజీపీకి అందచేయాలని నిర్వాహకులను ఆదేశించింది. మహా పాదయాత్రకు అనుమతి నిరాకరిస్తూ డీజీపీ జారీ చేసిన ఉత్తర్వులు చట్ట విరుద్ధం, చెల్లనివిగా ప్రకటించింది. డీజీపీ ఉత్తర్వులు ఎంత మాత్రం సమర్థనీయంగా లేవంది. గతంలో పలు రాజకీయ పార్టీలు పాదయాత్రలు చేపట్టిన ఘటనలు ఎన్నో ఉన్నాయని, వాటన్నింటికీ పోలీసులు అనుమతినిచ్చారని న్యాయమూర్తి గుర్తు చేశారు. ప్రస్తుత కేసులో పిటిషనర్లు తమ గొంతును ప్రజలకు వినిపించాలని భావిస్తున్నారని, అందుకోసం పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారని, అలాంటి యాత్రకు అనుమతిని నిరాకరించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పౌరులు శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఏదైనా ఊరేగింపు చేపట్టినప్పుడు శాంతి భద్రతలను కారణంగా చూపుతూ పోలీసులు అనుమతి నిరాకరించడానికి వీల్లేదని తెలిపారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

శాంతియుతంగానే చేపట్టాం...

అంతకు ముందు పిటిషనర్ల తరఫు న్యాయవాది ఉన్నం మురళీధరరావు వాదనలు వినిపిస్తూ మహా పాదయాత్రకు అనుమతిని నిరాకరిస్తూ డీజీపీ జారీ చేసిన ఉత్తర్వులు సహేతుకంగా లేవన్నారు. గతంలో జరిగిన ఘటనలను తమకు ఆపాదించడం సరికాదన్నారు. గతంలో కూడా శాంతియుతంగానే యాత్ర చేపట్టామన్నారు. డీజీపీ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పిటిషనర్లు తలపెట్టిన మహా పాదయాత్రకు అనుమతినివ్వాలని డీజీపీని ఆదేశించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పలు షరతులు విధించారు. ఈ సమయంలో మహేశ్వరరెడ్డి జోక్యం చేసుకుంటూ.. షరతుల ఉల్లంఘనకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వెసులుబాటు పోలీసులకు ఇవ్వాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి అంగీకరిస్తూ ఆ మేరకు ఉత్తర్వులిచ్చారు.

రాజకీయ కార్యక్రమంగా మార్చేశారు..

తాము తలపెట్టిన మహా పాదయాత్రకు అనుమతినిచ్చేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ అమరావతి పరిరక్షణ సమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు, మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ సందర్భంగా హోంశాఖ తరఫు న్యాయవాది వేలూరి మహేశ్వరరెడ్డి స్పందిస్తూ గతంలో నిర్వహించిన మహా పాదయాత్ర సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత యాత్రకు డీజీపీ అనుమతిని నిరాకరించారని తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను కోర్టు ముందుంచారు. పాదయాత్రను రాజకీయ కార్యక్రమంగా మార్చేశారని, పార్టీలను యాత్రలో భాగస్వాములుగా చేశారని వివరించారు. దీని వల్ల పలు అవాంఛనీయ ఘటనలు జరిగాయని, దీంతో కేసులు కూడా నమోదయ్యాయన్నారు. గత అనుభవాల దృష్ట్యా యాత్రకు అనుమతి నిరాకరించినట్లు తెలిపారు. మహా పాదయాత్ర వల్ల శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.

పోర్టు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదు

పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన


పోర్టు పరిపాలనా విభాగం వద్ద నిరసన తెలుపుతున్న పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): పోర్టులు, స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించేది లేదని అఖిలపక్ష కార్మిక సంఘాలు హెచ్చరించాయి. పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ పరిపాలన విభాగం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నంలోని పరిశ్రమలకు పోర్టు కన్నతల్లి వంటిదన్నారు. పోర్టు వచ్చిన తర్వాత చౌకగా రవాణా సదుపాయం కలిగిందని, తద్వారా వివిధ పరిశ్రమలు ఏర్పడ్డాయని తెలిపారు. విశాఖపట్నం పోర్టులో ఐదు బెర్తులను నేషనల్ అసెట్స్ మానిటైజేషన్ పైపులైన్ పేరిట కేంద్ర ప్రభుత్వం అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయాలని చూస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు సీహెచ్ నరసింగరావు, ఆదినారాయణ, బీసీహెచ్ మసేన్, డీకే శర్మ, కనకారావు, చందు, బి.జగన్, సాంబమూర్తి, సత్యనారాయణ, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు. మరోవైపు స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్‌లోని విభాగాధిపతుల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు.

గన్నవరం ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

రూ.45లక్షల విలువైన 970 గ్రా. సొత్తు స్వాధీనం

సాక్షి, అమరావతి : షార్జా నుంచి అక్రమంగా బంగారం తీసుకొచ్చిన ఏలూరుకు చెందిన ఓ మహిళను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో అరెస్టుచేశారు. ఆమె నుంచి రూ.45 లక్షలు విలువైన 970 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరుకు చెందిన ఆమె రాష్ట్ర ప్రభుత్వంలో ఓ జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారి భార్య. తరచూ షార్జా వెళ్తూ అక్రమంగా బంగారం తీసుకువస్తున్నట్లు డీఆర్ఐ అధికారులకు సమాచారం అందింది. దాంతో గన్నవరం విమానాశ్రయంలోగురువారం సాయంత్రం విమానం దిగగానే లగేజ్ తనిఖీ చేసి బంగారాన్ని గుర్తించారు.

నేటితో ముగియనున్న స్వరూపానందేంద్ర చాతుర్మాస్య దీక్ష

రేపు రిషికేష్ నుంచి విశాఖకు రాక


హోమాన్ని నిర్వహిస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి

సింహాచలం: విశాఖ శ్రీ శారదాపీఠం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి రిషికేష్ వేదికగా చేపట్టిన చాతుర్మాస్య దీక్ష శనివారం ముగియనుంది. రుషికేష్‌లోని గంగాతీరంలో ఉన్న విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమంలో జూలై 13వ తేదీన పీఠాధిపతులు చాతుర్మాస దీక్షను ప్రారంభించారు. ఆధ్యాత్మిక ప్రవాహాన్ని తలపించేలా 60రోజులపాటు దీక్ష నిర్వహించారు. దీక్ష ముగింపు సందర్భంగా పీఠాధిపతులు శనివారం గంగానదికి పూజలు చేస్తారు. పవన సంస్కారం నిర్వహిస్తారు. భగవద్గీత పారాయణం అనంతరం సీమోల్లంఘన ప్రక్రియలో భాగంగా హరిద్వార్ వెళతారు. అనంతరం పీఠాధిపతులు ఆదివారం చినముషిడివాడలో ఉన్న విశాఖ శ్రీ శారదాపీఠానికి చేరుకుంటారని పీఠం ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. పీఠాధిపతులు 60రోజుల అనంతరం తిరిగి విశాఖ వస్తున్నందున అఖండ స్వాగతం పలికేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు.

అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటుకు 12 నుంచి గ్రామసభలు

- తుళ్ళూరు మండలంలో గ్రామసభల షెడ్యూల్ ప్రకటించిన ఎంపీడీవో శ్రీనివాసరావు
- నాన్ పూలింగ్ గ్రామాలైన పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురం గ్రామాలను మున్సిపాలిటీలో కలిపేందుకు ప్రతిపాదనలు

తాడికొండ: రాజధానిలో 22 గ్రామాలతో అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. గతంలో తుళ్ళూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలోని రాజధాని పూలింగ్‌కు భూములిచ్చిన 29 గ్రామాలతో అమరావతి మెట్రోపాలిటన్ సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించగా తుళ్ళూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటూ రాజధాని అభివృద్ధికి అడుగులు వేసింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలంలోని నాన్ పూలింగ్ గ్రామాల ప్రజలు తమను కూడా మున్సిపాలిటీలో చేర్చాలని కోరిన నేపథ్యంలో ఆయా గ్రామాలను కూడా మున్సిపాలిటీలో కలిపేందుకు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనల్లో భాగంగా తుళ్ళూరు మండలంలోని పూలింగ్‌కు భూములిచ్చిన 16 గ్రామాలతో పాటు నాన్ పూలింగ్ గ్రామాలైన పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురం గ్రామాలు, మంగళగిరి మండలంలోని మూడు గ్రామ పంచాయతీలను కలుపుతూ 22 గ్రామాలతో మున్సిపాలిటీ ఏర్పాటు దిశగా శుక్రవారం గ్రామసభల షెడ్యూల్ ప్రకటించారు. ఈ గ్రామసభల ద్వారా ఆయా గ్రామాల్లో ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, వివరణలు సేకరించి తీర్మానం చేసి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. తుళ్ళూరు ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం ఈవోఆర్డీ సత్యకుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 12వ తేదీ సోమవారం నుంచి గ్రామసభలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు.


పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై గ్రామ సభల నిర్వహణపై చర్చిస్తున్న ఎంపీడీవో, ఈవోఆర్డీ తదితరులు

గ్రామసభల షెడ్యూల్

12వ తేదీ లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, హరిశ్చంద్రపురం, 13వ తేదీ దొండపాడు, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, 14వ తేదీ వెంకటపాలెం, మందడం, ఐనవోలు, 15వ తేదీ నెక్కల్లు, అనంతవరం, వడ్డమాను, రాయపూడి, 16వ తేదీ మల్కాపురం, వెలగపూడి, పెదపరిమి, 17వ తేదీ శాఖమూరు, నేలపాడు, తుళ్ళూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా గ్రామాల ప్రజలు గ్రామసభలకు హాజరై వారి అభిప్రాయాలను తెలపాలని ఎంపీడీవో కోరారు.

అమరావతిలో బడుగులు ఉండకూడదా?

- చంద్రబాబుకు మంత్రి రజిని ప్రశ్న
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అమరావతిలోకి రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం

సాక్షి, అమరావతి/చిలకలూరిపేట: అమరావతిలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు ఉండడం టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇష్టం లేదని.. అందుకే ఎల్లో మీడియాతో కలిసి కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో బడుగు, బలహీనవర్గాలు ఉండకూడదా? అని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా పసుమర్రులో పేదల ఇళ్ల నిర్మాణాలకు ఆమె శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో అన్ని వర్గాల వారికి ఇళ్ల స్థలాలివ్వాలని సీఎం వైఎస్ జగన్ ప్రయత్నిస్తుంటే.. చంద్రబాబు, దుష్టచతుష్టయం కలిసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పేదలు, బడుగు, బలహీనవర్గాలకు మంచి చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌ది చేతల ప్రభుత్వమని.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలిపారు.

'టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో పాల్గొన్న మంత్రి రజిని

క్షయవ్యాధి నిర్మూలనకు కేంద్రం చేపట్టిన 'ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, అధికారులు నివాస్, డాక్టర్ రామిరెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. రాష్ట్రపతి ముర్ము టీబీ ముక్త్ భారత్ అభియాన్‌తో పాటు 'నిక్షయ్ మిత్ర'ను శుక్రవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. నిక్షయ్ మిత్ర కింద సాయం పొందడానికి రాష్ట్రంలో టీబీకి చికిత్స పొందుతున్న 37,043 మంది అంగీకారం తెలిపారని అధికారులు తెలిపారు. వీరి వివరాలను నిక్షయ్ మిత్ర వెబ్‌సైట్‌లో నమోదు చేయనున్నారు. కాగా, నిక్షయ్ మిత్ర దాతగా వ్యవహరిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఒక్కొక్క వ్యక్తికి రూ.700 చొప్పున శ్రీకాకుళం జిల్లాలో 20 మందికి రూ.14 వేలు అందించేందుకు ముందుకొచ్చింది.


మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

తిరుమలలో ఘనంగా అనంత పద్మనాభవ్రతం


చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

తిరుమల: తిరుమలలో శుక్రవారం అనంత పద్మనాభ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో ఉదయం పూజల అనంతరం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారులను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో చక్రస్నానాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీ.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు: తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. గురువారం అర్ధరాత్రి వరకు 65,470 మంది స్వామిని దర్శించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో రూ. 3.84 కోట్లు వేశారు. శ్రీవారిని శుక్రవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారాం, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, తమిళనాడు హైకోర్టు చీఫ్ జస్టిస్ దొరైస్వామి తదితరులు దర్శించుకున్నారు.

సింగీతం శ్రీనివాసరావుకు 'కొప్పరపు' పురస్కారం


సింగీతం శ్రీనివాసరావుకు జాతీయ పురస్కారం అందజేస్తున్న గరికిపాటి నరసింహారావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, మా శర్మ

మద్దిలపాలెం (విశాఖ తూర్పు): కొప్పరపు కవులు కళాపీఠం జాతీయ పురస్కారాన్ని ప్రముఖ దర్శకుడు డాక్టర్ సింగీతం శ్రీనివాసరావుకు అందజేశారు. కళాపీఠం ద్విదశాబ్ది మహోత్సవాలను అవధాన కవి బ్రహ్మోత్సవాలు పేరిట శుక్రవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో బ్రహ్మశ్రీ గరికిపాటి నరసింహారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సింగీతం శ్రీనివాసరావుకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కోవిడ్ కారణంగా 2020–21 సంవత్సరాలలో కళాపీఠం పురస్కారాలకు అంతరాయం కలిగింది. దీంతో ద్విదశాబ్ది ఉత్సవాలను అవధాన కవి బ్రహ్మోత్సవాలుగా నిర్వహించామని కళాపీఠం వ్యవస్థాపకుడు మా శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు కవుల సాహిత్య సర్వస్వం గ్రంథాన్ని ముఖ్యఅతిథి, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం.. 2020కి డాక్టర్ పాలకుర్తి శ్యామలానంద ప్రసాద్‌కు, 2021కి డాక్టర్ జీఎం రామశర్మ, 2022కు డాక్టర్ వద్దిపర్తి పద్మాకర్‌లకు పురస్కారాలను ఇచ్చారు. అలాగే, అవధాన విద్య వికాస విశేష కృషి పురస్కారాన్ని డాక్టర్ ధూళిపాళ మహాదేవమణికి అందజేశారు. ఇక గౌరవ అతిథిగా మండలి బుద్ధప్రసాద్, మహాకవి కాళ్లకూరి నారాయణరావు మునిమనవడు జస్టిస్ కేజీ శంకర్, పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, లక్ష్మీప్రసాద్, పసుమర్తి నాగేంద్రకుమార్, బీజేపీ అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాంభట్ల నృసింహ శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

తెలుగుకు ప్రాచీన హోదా సాధించిన ఘనత వైఎస్సార్‌దే

అధికార భాషాసంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



సింహాచలం (విశాఖపట్నం): తెలుగు భాషకు ప్రాచీన హోదా తెచ్చిపెట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిదేనని రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. విశాఖ జిల్లా సింహాచలంలో శుక్రవారం జాతీయ సాహిత్య సంబరాలను ఆయన ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పలువురు తెలుగు కవులు, రచయితలు, వర్ధమాన రచయితలు హాజరైన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పలు భాషలకు ప్రాచీన హోదా ఇవ్వాలని అప్పటి ప్రధాని వాజ్‌పేయి నిర్ణయం తీసుకుంటే రెండువేల సంవత్సరాలు చరిత్ర కలిగిన తెలుగు భాషకు కూడా ప్రాచీన హోదా ఇవ్వాలన్న పోరాటం జరిగిందని చెప్పారు. చివరికి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తెలుగు భాషకు ప్రాచీన హోదా సాధించిపెట్టారన్నారు. ఇది అందరూ గుర్తుంచుకోవాల్సిన చరిత్ర అని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా తెలుగు భాష అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని కొనియాడారు. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తెలుగును విస్మరిస్తుంటే దాన్ని అరికట్టేందుకు నాలుగు నెలల కిందట ప్రత్యేక జీవో జారీచేశారన్నారు. ప్రతి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా తెలుగు సబ్జెక్టు బోధించాలని నిర్దేశించారని చెప్పారు. ఏ పాఠశాలలోనైనా తెలుగు భాష అమలు చేయకపోతే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి ఆ పాఠశాల యాజమాన్యంపైన, ఉపాధ్యాయులపైన చర్యలు తీసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. తెలుగు అకాడమీని, అధికార భాషాసంఘాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఘనత కూడా సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం తెలుగు భాషను విధిగా అమలు చేయాలని ఇప్పటికే తాము 23 జిల్లాల్లో కలెక్టర్లతో సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఎంతో గొప్పదైన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత రచయితలు, కవులపై ఉందని ఆయన చెప్పారు.

ఎలక్ట్రిక్ స్కూటర్‌కు 'పొల్యూషన్' జరిమానా

మలప్పురం: పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయి. రాయితీలు కూడా అందిస్తున్నాయి. మరి ఎలక్ట్రిక్ స్కూటర్‌కు పొల్యూషన్ అండర్ కంట్రోల్(పీయూసీ) సర్టిఫికెట్ లేదని జరిమానా విధిస్తే?! కేరళ పోలీసులు ఇదే పనిచేసి నవ్వులపాలయ్యారు. మలప్పురం జిల్లాలో కరువరాకుండు పోలీసు స్టేషన్ పరిధిలోని నీలాంచెరీలో గతవారం ఓ వ్యక్తి ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వస్తుండగా తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆపేశారు. పీయూసీ సర్టిఫికెట్ లేదంటూ ప్రింటౌట్ చేతిలో పెట్టి, రూ.250 వసూలు చేశారు. ఈ ఉదంతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసుల నిర్వాకంపై జోకులు పేలాయి. టైపింగ్ మిస్టేక్ వల్లే ఇదంతా జరిగిందని పోలీసులు వివరణ ఇచ్చారు. స్కూటర్ యజమాని డ్రైవింగ్ లైసెన్స్ చూపించలేకపోయాడని చెప్పారు. మెషిన్‌లో తప్పుగా టైప్ చేయడంతో పీయూసీ సర్టిఫికెట్ లేదంటూ ప్రింటౌట్ వచ్చిందని అన్నారు.

క్లుప్తంగా...

ఇంటర్నెట్ నిలిపివేతకు ప్రొటోకాల్ ఉందా: సుప్రీం

న్యూఢిల్లీ: దేశంలో ఇష్టారాజ్యంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడానికి ఏదైనా ప్రొటోకాల్ ఉందా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్తాన్, పశ్చిమ బెంగాల్‌లో తరచుగా ఇంటర్నెట్ సేవలు బంద్ చేస్తున్నారని ఆరోపిస్తూ సాఫ్ట్‌వేర్ లా సెంటర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకు నోటీసు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ లా సెంటర్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని ఆదేశించింది. ప్రొటోకాల్ ఏదైనా ఉంటే తమకు తెలియజేయాలని పేర్కొంది. నాలుగు రాష్ట్రాలకు నోటీసు ఇవ్వడం లేదని తెలిపింది.

జర్నలిస్టు సిద్దిఖీకి బెయిల్



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ జైల్లో రెండేళ్లుగా మగ్గిపోతున్న కేరళ జర్నలిస్టు సిద్దిఖీ కప్పన్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రతీ వ్యక్తికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందన్న అత్యున్నత న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో 2020 సెప్టెంబర్‌లో 19 ఏళ్ల దళిత యువతి సామూహిక అత్యాచారానికి గురై మరణించిన దుర్ఘటనని కవర్ చేయడానికి వెళుతున్న సిద్దిఖీని యూపీ పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఉగ్రవాద సంస్థలకు ఆయన నిధులు అందిస్తారన్న ఆరోపణలపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిషేధ చట్టం (యూఏపీఏ) కింద అదుపులోనికి తీసుకున్నారు. మూడు రోజుల్లోగా కప్పన్‌ను ట్రయల్ కోర్టులో హాజరుపరిచి ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్ ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆరువారాలు కప్పన్ ఢిల్లీలోనే ఉండాలని, ప్రతీ సోమవారం పోలీసు స్టేషన్ కావాలని షరతులు విధించింది. ఆ తర్వాత కేరళలో తన సొంత గ్రామానికి వెళ్లవచ్చునని సుప్రీం బెంచ్ స్పష్టం చేసింది. 2020 సెప్టెంబర్ 14న హత్రాస్‌లో ఒక దళిత యువతిపై అదే గ్రామానికి చెందిన నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె ఢిల్లీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. బాధితురాలి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చిన పోలీసులు అర్ధరాత్రి హడావుడిగా అంతిమ సంస్కారాలు నిర్వహించడంతో అనుమానాలు రేకెత్తి నిరసనలు భగ్గుమన్నాయి. సంచలనం సృష్టించిన ఈ ఉదంతాన్ని కవర్ చేయడానికి యూపీ వెళుతుండగా మార్గమధ్యలోనే కప్పన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు ఉగ్రవాదాన్ని రెచ్చగొట్టే పాపులర్ ఫ్రంట్ ఇండియాతో సంబంధాలున్నాయని వాదిస్తూ వచ్చారు.

కుటుంబ రాజకీయాలపై పోరాడుతాం: నడ్డా

రాయ్‌పూర్: దేశంలోని వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ సిద్ధాంతపరంగా పోరాడుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కశ్మీర్ నుంచి తమిళనాడు దాకా అనువంశిక రాజకీయాలపై పోరాడుతామన్నారు. ప్రజలకు సేవ చేయడమే సిద్ధాంతంగా ఉన్న ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలంటూ నడ్డా అభివర్ణించారు. సొంతిల్లు చక్కదిద్దుకోలేని వారే ఇటువంటి యాత్రలు చేపడతారంటూ కాంగ్రెస్ జోడో యాత్రను ఆయన ఎద్దేవా చేశారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భగేల్ రాష్ట్ర ప్రజలను లూటీ చేస్తున్నారని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మార్చారని మండిపడ్డారు.

సంప్రదాయ విద్యతో, దూరవిద్య డిగ్రీలు సమానం: యూజీసీ

న్యూఢిల్లీ: గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుంచి ఆన్‌లైన్, దూరవిద్యా విధానంలో పొందిన డిగ్రీలకు సంప్రదాయ డిగ్రీలతో సమానంగా పరిగణిస్తారని యూజీసీ స్పష్టం చేసింది. ఉన్నత విద్యా సంస్థలు ఓపెన్, దూరవిద్య‌న్‌లైన్ విధానంలో అందజేసే అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలకు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాలకు సంప్రదాయ విధానంలో చేసే డిగ్రీలు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమాలతో సమానం' అని యూజీసీ సెక్రటరీ రజినీష్ జైన్ శుక్రవారం తెలిపారు.

ఎలిజబెత్ అస్తమయంతో మారిన వారసుల జాబితా

చార్లెస్‌కు తొలి వారసుడు ప్రిన్స్ విలియం
- తర్వాత ఆయన సంతానం
- వారి తర్వాతే విలియం సోదరుడు హ్యారీకి స్థానం

బ్రిటన్ రాణి ఎలిజబెత్–2 మృతితో ఆమె పెద్ద కుమారుడు ప్రిన్స్ చార్లెస్ సింహాసనమెక్కారు. కింగ్ చార్లెస్–3గా ఆయనకు త్వరలో లాంఛనంగా పట్టాభిషేకం జరగనుంది. రాణి మృతితో బ్రిటన్ సింహాసనానికి వారసుల జాబితాలో కూడా మార్పుచేర్పులు చోటుచేసుకున్నాయి. చార్లెస్ పెద్ద కుమారుడు ప్రిన్స్ విలియం, ఆయన సంతానానికే వారసత్వంలో ఇక అగ్ర తాంబూలం దక్కనుంది. ఆ లెక్కన విలియం, తర్వాత ఆయన పిల్లలు జార్జ్, చార్లెట్, లూయిస్ జాబితాలో వరుసగా ఒకటి, రెండు, మూడు, నాలుగో స్థానాల్లో ఉంటారు. తర్వాత ఐదో స్థానంలో మాత్రమే విలియం సోదరుడు హ్యారీ ఉంటారు! ఆ తర్వాత ఆయన పిల్లలిద్దరూ వస్తారు. రాణి బతికుండగా చార్లెస్, విలియం తర్వాత హ్యారీ మూడో స్థానంలో ఉండేవారు.

- బ్రిటన్లో రాజు/రాణి పెద్ద కుమారుడు మాత్రమే రాజయ్యే సంప్రదాయం ఇటీవలిదాకా కొనసాగింది. తొలి సంతానమైనా సరే అమ్మాయికి అవకాశం ఉండేది కాదు. గురువారం మరణించిన రాణి ఎలిజబెత్–2 కింగ్ జార్జి–6కు తొలి సంతానంగా జన్మించింది. ఆమెకు తమ్ములెవరూ లేకపోవడం వల్ల మాత్రమే రాణి కాగలిగింది. ఈ పురాతన సంప్రదాయాన్ని 2013లో సింహాసన వారసత్వ చట్టం ద్వారా మార్చారు. దాని ప్రకారం తొలిచూరు అమ్మాయైనా బ్రిటన్ సింహాసనం ఆమెకే దక్కుతుంది. దీని ప్రకారం ప్రిన్స్ విలియం కూతురు చార్లెట్ వారసత్వ జాబితాలో తన తమ్ముడు లూయిస్ కంటే ముందుంది.
- రోమన్ క్యాథలిక్కును పెళ్లాడే రాజ కుటుంబీకులు సింహాసనానికి అనర్హులన్న నిబంధనను కూడా 2013 చట్టం ద్వారా తొలగించారు. అయితే రాజు/రాణి కావాలనుకునేవారు మాత్రం రోమన్ క్యాథలిక్కులు అయి ఉండరాదు.
- సింహాసనానికి వారసులను చట్టాల ద్వారా నియంత్రించడానికి, మార్చడానికి కూడా బ్రిటన్ పార్లమెంటుకు అధికారముంది. పాలన సరిగా లేకుంటే రాజు/రాణిని కూడా పార్లమెంటు మార్చగలదు. సింహాసనమెక్కే వారు ఇంగ్లండ్ చర్చికి, ప్రొటస్టెంట్ సంప్రదాయాలకు విధేయులై ఉండాలి.

– సాక్షి, నేషనల్ డెస్క్

జాతీయ గీతమూ మారుతుంది

చార్లెస్ రాజు కావడంతో బ్రిటన్ జాతీయ గీతమూ మారనుంది. ఎలిజబెత్–2 హయాంలో 70 ఏళ్లుగా బ్రిటన్లో 'గాడ్ సేవ్ ద క్వీన్' అంటూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇకపై అది 'గాడ్ సేవ్ అవర్ గ్రేషియస్ కింగ్' అంటూ మొదలవుతుంది. బ్రిటన్ రాచరికాన్ని లాంఛనంగా అంగీకరించే న్యూజిలాండ్‌కూ ఇదే జాతీయ గీతం కాగా ఆస్ట్రేలియా, కెనడాలకు రాయల్ ఆంథెమ్‌గా కొనసాగుతోంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం కరెన్సీపై కూడా ఎలిజబెత్ బదులు ఇక చార్లెస్ ఫొటో వస్తుంది. అయితే ఇందుకు కొన్నేళ్లు పట్టవచ్చు. బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ పాస్‌పోర్టుల్లోనూ రాణి స్థానంలో రాజు పేరు వస్తుంది. బకింగ్‌హం ప్యాలెస్ బయట విధులు నిర్వహించే క్వీన్స్ గార్డ్ ఇకపై కింగ్ గార్డ్‌గా మారుతుంది.




2009లో లండన్లో నాటి భారత రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌తో...


1983లో భారత్ పర్యటన సందర్భంగా ఇందిరాగాంధీతో...

భారత్ అంటే అభిమానం

లండన్: భారత్ అంటే రాణి ఎలిజబెత్–2కు ప్రత్యేకాభిమానం. బ్రిటిష్ పాలన నుంచి మనకు స్వాతంత్య్రం వచ్చాక బ్రిటన్ రాణిగా పట్టాభిషిక్తురాలైన తొలి పాలకురాలు ఆమే. 1952లో రాణిగా బాధ్యతలు స్వీకరించారు. భారత సంస్కృతీ సంప్రదాయాల గురించి తెలుసుకొనేందుకు అమితాసక్తి చూపేవారు. 1961, 1983, 1997ల్లో మూడుసార్లు భారత్‌ను సందర్శించారు.

'జలియన్‌వాలాబాగ్'పై విచారం..

1961లో క్వీన్ ఎలిజబెత్, ప్రిన్స్ ఫిలిప్ దంపతులు తొలిసారిగా ఇండియా వచ్చారు. నాటి బాంబే, మద్రాస్, కలకత్తాలను సందర్శించారు. తాజ్‌మహల్‌నూ తిలకించారు. ఢిల్లీలో రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాదరక్షలు విప్పి గౌరవం చాటుకున్నారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఢిల్లీలో రాంలీలా మైదానంలో నాటి ప్రధాని నెహ్రూ అధ్యక్షతన జరిగిన సభలో వేలాది మందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ భవనాన్ని ప్రారంభించారు. కామన్‌వెల్త్ దేశాధినేతల భేటీలో పాల్గొనేందుకు 1983లో ఎలిజబెత్ రెండోసారి భారత్ వచ్చారు. మదర్ థెరిసాకు 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' ప్రదానం చేశారు. ఇక భారత 50వ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా 1997లో భర్తతో కలిసి మూడోసారి భారత్ వచ్చారు. వలస పాలన నాటి చేదు అనుభవాలను ప్రస్తావిస్తూ జలియన్‌వాలా బాగ్ ఉదంతం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అమృత్‌సర్‌లో జలియన్‌వాలా బాగ్ స్మారకాన్ని సందర్శించారు. కాల్పుల్లో అమరులైన వారికి నివాళులర్పించారు. ముగ్గురు భారత రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకట్రామన్, ప్రతిభా పాటిల్‌కు ఇంగ్లండ్‌లో రాణి ఆతిథ్యమిచ్చారు.

రాకుమారునిగా వెళ్లి... రాజుగా లండన్‌కు చార్లెస్



లండన్: రాణి ఎలిజబెత్–2 ఆరోగ్యం విషమించిన విషయం తెలియగానే గురువారం ఉదయం రాకుమారుని హోదాలో లండన్ వీడిన చార్లెస్, ఆమె మరణానంతరం శుక్రవారం బ్రిటన్ రాజు హోదాలో తిరిగి రాజధానిలో అడుగు పెట్టారు. ఆయన తల్లి రాణి ఎలిజబెత్–2 వృద్ధాప్యంతో గురువారం స్కాట్లాండ్‌లో మరణించడం తెలిసిందే. దాంతో నిబంధనల ప్రకారం ఆ మరుక్షణం నుంచే చార్లెస్ బ్రిటన్ రాజయ్యారు. శుక్రవారం స్కాట్లండ్ నుంచి లండన్ చేరుకున్న ఆయనకు ప్రజలు 'గాడ్ సేవ్ ద కింగ్' అంటూ జాతీయ గీతం పాడుతూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రాజు హోదాలో చార్లెస్ తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. దివంగత రాణికి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని లిజ్ ట్రస్‌తో భేటీ అయ్యారు.

అంత్యక్రియలపై అస్పష్టత

ఎలిజబెత్ అంత్యక్రియలు ఎప్పుడు జరిగేదీ ఇంకా తేలలేదు. రెండు వారాల్లోపు చారిత్రక వెస్ట్‌మినిస్టర్ అబేలో అంత్యక్రియలు జరుగుతాయని బీబీసీ వెల్లడించింది. పార్లమెంటు శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమై రాణికి నివాళులర్పించింది. 96 ఏళ్ల పాటు జీవించిన రాణి గౌరవార్థం సెంట్రల్ లండన్లో 96 రౌండ్ల గన్ సెల్యూట్ జరిగింది. శనివారం హౌజ్ ఆఫ్ కామన్స్ ప్రత్యేక భేటీలో ఎంపీలంతా కింగ్ చార్లెస్–3కి విధేయత ప్రకటిస్తూ ప్రతిజ్ఞ చేస్తారు. అనంతరం యాక్సెషన్ కౌన్సిల్ సమావేశమై చార్లెస్‌ను రాజుగా లాంఛనంగా ప్రకటించనుంది

సంతాపాల వెల్లువ

ఎలిజబెత్ అస్తమయం పట్ల ప్రపంచ దేశాధినేతలు దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. అంతర్జాతీయ సమాజం నుంచి సంతాపాలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జిల్ దంపతులు వాషింగ్టన్‌లోని బ్రిటన్ రాయబార కార్యాలయానికి వెళ్లి మరీ నివాళులర్పించారు. ''రాణిది అరుదైన, గొప్ప వ్యక్తిత్వం. అమెరికన్లందరి తరఫున మా ప్రగాఢ సానుభూతి'' అంటూ సంతాపాల పుస్తకంలో రాశారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తదితరులు కూడా సంతాప ప్రకటన విడుదల చేశారు. భారత్‌లో 11న ఆదివారం ఒక్కరోజు సంతాప దినంగా పాటించనున్నారు.

'ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్'గా కేట్ మిడిల్టన్

'ప్రిన్స్ ఆఫ్ వేల్స్'గా విలియమ్స్ • ప్రకటించిన బ్రిటన్ రాజు చార్లెస్–3
రెండో కొడుకు హ్యారీకి శుభాకాంక్షలు • అమెరికాలో ఉంటున్న హ్యారీ



లండన్: బ్రిటన్ నూతన రాజు చార్లెస్–3 తన పెద్ద కుమారుడు ప్రిన్స్ విలియమ్స్‌ను 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్'గా, ఆయన భార్య కేట్ మిడిల్టన్‌ను 'ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్'గా ప్రకటించారు. అంతే కాకుండా డ్యూక్ ఆఫ్ కార్న్‌వాల్‌గానూ విలియమ్స్ కొనసాగుతారు. ప్రిన్సెస్ డయానా తర్వాత 'ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్' హోదా పొందిన తొలివ్యక్తి కేట్ మిడిల్టన్ కావడం గమనార్హం. డయానా మరణం తర్వాత ఈ హోదా ఇన్నాళ్లు ఖాళీగానే ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)తోపాటు కామన్‌వెల్త్ దేశాలకు విధేయుడిగా ఉంటానని, అంకితభావంతో సేవలందిస్తానని కింగ్ చార్లెస్ అన్నారు. బ్రిటన్ రాజు హోదాలో ఆయన శుక్రవారం సాయంత్రం తొలిసారిగా టీవీలో జాతినుద్దేశించి ప్రసంగించారు. తన ప్రియమైన తల్లి ఎలిజబెత్–2 తనపై అమితమైన ప్రేమ చూపించారని, ఆప్యాయత అందించారని, మార్గదర్శిగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. జీవితాంతంప్రజా సేవలో గడిపారని అన్నారు. ఆమె జీవితం తనకొక ఉదాహరణగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఆమె లోటును తనతోపాటు ఎంతోమంది అనుభవిస్తున్నారన్నారు. రెండో కుమారుడు హ్యారీ, అతడి భార్య మేఘన్‌కు కింగ్ చార్లెస్–3 శుభాకాంక్షలు తెలిపారు. జీవితాలను చక్కగా తీర్చిదిద్దుకుంటున్న వారిద్దరి పట్ల తన ప్రేమను వ్యక్తీకరించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. హ్యారీ రాచరిక హోదా వదులుకుని భార్యతో పాటు అమెరికాలో ఉంటున్నారు.

ఎన్నికలప్పుడే చెబుతా

కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై రాహుల్
- నా మైండ్‌లో గందరగోళమేమీ లేదు
- నిర్ణయం తీసేసుకున్నానని వెల్లడి

కన్యాకుమారి: కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు రాహుల్ గాంధీ చేపడతారా లేదా అన్న సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. పార్టీ అధ్యక్ష ఎన్నికల సమయంలోనే తాను అధ్యక్షుడిగా ఉంటానా లేదా అన్న విషయం తెలుస్తుందని రాహుల్ గాంధీ చెప్పారు. ఇప్పటికే దీనిపై తాను స్పష్టమైన నిర్ణయం తీసుకున్నానని, ఒకవేళ పోటీలో లేకపోతే దానికి గల కారణాలు కూడా వివరిస్తానని చెప్పారు. కాంగ్రెస్ భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్న రాహుల్ గాంధీ శుక్రవారం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపడతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ''నేను నా నిర్ణయం తీసుకున్నాను. ఈ విషయంలో నాకు ఎలాంటి గందరగోళం లేదు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరిగినప్పుడే నేను అధ్యక్షుడిని అవుతానా లేదా మీకు తెలుస్తుంది. అంతవరకు ఓపిక పట్టండి. ఒకవేళ నేను పోటీలో లేకపోతే అప్పుడు మీ ప్రశ్నలన్నింటికీ జవాబు చెబుతాను''అని రాహుల్ బదులిచ్చారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రాహుల్ గాంధీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అప్పట్నుంచి సోనియా గాంధీయే తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

రాజకీయ పోరాటం కాదు

ప్రజా సమస్యల్ని తెలుసుకోవడం, వారితో మమేకమవడానికే పాదయాత్ర చేస్తున్నానని రాహుల్ స్పష్టం చేశారు. ''యాత్రయ్యే పూర్తయ్యే సరికి నాపై తనకి అవగాహన పెరుగుతుంది. తెలివితేటలూ కాస్త పెరుగుతాయి'' అని చమత్కరించారు. కాంగ్రెస్‌కూ ఎంతో కొంత లబ్ధి చేకూరితే మంచిదేనన్నారు. దేశంలో వ్యవస్థలన్నింటినీ బీజేపీ నాశనం చేస్తోందన్నారు.



రూ.41 వేల టీ షర్టు
రాహుల్ పాదయాత్రపై బీజేపీ విసుర్లు

న్యూఢిల్లీ: భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ఖరీదైన టీ షర్ట్ వేసుకున్నారంటూ బీజేపీ విమర్శలు గుప్పించింది. దాని ఖరీదు రూ.41,257 అంటూ శుక్రవారం ట్వీట్ చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ధరించే ఖరీదైన దుస్తుల మాటేమిటంటూ కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. ''మోదీ వేసుకునే రూ.10 లక్షల సూట్, రూ.1.5 లక్షల కళ్లద్దాలు గురించి కూడా బీజేపీ మాట్లాడాలి'' అంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సుప్రియ ట్వీట్ చేశారు. యాత్రకు లభిస్తున్న స్పందన చూసి బీజేపీ భయపడుతోందని ఆమె ఎద్దేవా చేశారు.

ప్రతిపక్షాల ఐక్యతకు దోహదం

కన్యాకుమారి: దేశంలో ప్రతిపక్షాల ఐక్యతకు పాదయాత్ర ఉపకరిస్తుందని రాహుల్ గాంధీ మీడియాతో చెప్పారు. ఒకే తాటిపైకి రావడం విపక్షాల బాధ్యతన్నారు. ''కాంగ్రెస్‌తో పాటు ఇందులో ప్రతి పార్టీకి ఇందులో పాత్ర ఉంది. విపక్షాల ఐక్యతపై చర్చలు సాగుతున్నాయి. కొందరు నాయకులు బీజేపీ ఒత్తిళ్లకు లొంగిపోయి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ప్రభుత్వం ప్రయోగిస్తున్న దర్యాప్తు సంస్థలకు భయపడి బీజేపీకి దాసోహమంటున్నారు. పాత్రికేయులు సైతం ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు'' అని ఆయనన్నారు.

గోగ్రా నుంచి మూడు రోజుల్లో సైన్యం వెనక్కి



న్యూఢిల్లీ: తూర్పులద్దాఖ్‌లోని గోగ్రా హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో సైన్యాన్ని వెనక్కి ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేయాలని భారత్, చైనా నిర్ణయించాయి. సైన్యాన్ని వెనక్కి తీసుకోవడానికి ఈ నెల 12 సోమవారం వరకు గడువు ఉందని భారత విదేశాంగ శాఖ శుక్రవారం వెల్లడించింది. వాస్తవాధీన రేఖ వెంబడి గత రెండేళ్లుగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న గోగ్రా–హాట్‌స్ప్రింగ్స్ పెట్రోలింగ్ పాయింట్ 15 దగ్గర్నుంచి సైన్యాన్ని వెనక్కి తీసుకునే ప్రక్రియను మొదలు పెట్టామని భారత్, చైనా ప్రకటించిన ఒక్క రోజు తర్వాతే భారత్ విదేశాంగ శాఖ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. వచ్చేవారం ఉజ్బెకిస్తాన్‌లో షాంఘై సహకార సంస్థ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశాలున్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఇతర అంశాలను కూడా పరిష్కరించుకొని సరిహద్దుల్లో శాంతి నెలకొల్పడానికి ఇరుపక్షాలు అంగీకరించినట్టుగా విదేశాంగ శాఖ అధికారప్రతినిధి అరిందమ్ బగాచి చెప్పారు. గురువారం ఉదయం 8.30 గంటలకు మొదలైన సైన్యం ఉపసంహరణ సోమవారంతో ముగియాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో తాత్కాలిక నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాలనూ ధ్వంసం చేస్తున్నటు చెప్పారు. 2020 జూన్ గల్వాన్‌లోయలో ఘర్షణలు జరగడానికి ముందు ఎలా ఉండేదో అలా ఉండేలా ఇరు పక్షాలు చర్యలు తీసుకుంటాయన్నారు.

కాంగ్రెస్ క్షిపణులు ప్రయోగిస్తే రైఫిల్‌తో అడ్డుకున్నా: ఆజాద్



శ్రీనగర్: కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ ఆ పార్టీపై విమర్శల పరంపర కొనసాగిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ క్షిపణులతో దాడి చేస్తే తాను రైఫిల్స్‌తో అడ్డుకున్నానని చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లోని భదెర్వాలో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో పాల్గొన్న ఆజాద్ ''కాంగ్రెస్ నాపై క్షిపణులు ప్రయోగించింది. నేను వారిపై ప్రతీకారం తీర్చుకోవడానికి 303 రైఫిల్‌తో క్షిపణుల్ని ధ్వంసం చేశాను. ఒకవేళ నేను ఖండాంతర క్షిపణిని ప్రయోగిస్తే కాంగ్రెస్‌కు చెందినవారంతా అదృశ్యమైపోయేవారు''అని వ్యాఖ్యానించారు. దివంతగ నాయకులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ పట్ల మాత్రం తాను ఎప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటానని చెప్పారు.

కోహినూర్‌ను వెనక్కిచ్చేయండి



న్యూఢిల్లీ: క్వీన్ ఎలిజబెత్–2 మరణంతో కోహినూర్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. 105 క్యారెట్ల అత్యంత విలువైన ఈ వజ్రాన్ని వెనక్కి ఇచ్చేయాలంటూ భారత్‌లో పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. కోహినూర్‌ను ఇకనైనా స్వదేశానికి అప్పగించాలంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కోహినూర్ అంటే వెలుగుల కొండ అని అర్థం. 14 శతాబ్దం ఆరంభంలో దక్షిణ భారతదేశంలో తవ్వకాల్లో లభించినట్లు చరిత్రలో నమోదయ్యింది. తర్వాత పలువురు రాజులు, చక్రవర్తుల చేతులు మారుతూ వచ్చింది. చివరకు బ్రిటిష్ రాణి కిరీటంలోకి చేరింది. కోహినూర్ తమదేనంటూ భారత్, పాకిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్తాన్ దేశాలు వాదిస్తున్నాయి. వజ్రానికి అసలు హక్కుదారులు ఎవరన్నదానిపై శతాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. ఇప్పుడు బ్రిటన్ రాణి మృతిచెందారంటూ కాబట్టి కోహినూర్‌ను భారత్‌కు అప్పగించాలని ట్విట్టర్‌లో జనం డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్ నూతన రాజుగా చార్లెస్ సింహాసనాన్ని అధిష్ఠించబోతున్నారు. కోహినూర్ వజ్రం పొదిగిన కిరీటాన్ని రాణి హోదాలో ఆయన భార్య కెమిల్లా పార్కర్ ధరిస్తారు. కోహినూర్ వెనక్కి రప్పించడానికి ప్రయత్నిస్తామని కేంద్రం గతంలో ప్రకటించింది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శనివారం । 10 । సెప్టెంబర్ । 2022



స్పోర్ట్స్ క్లబ్ యాప్ ప్రారంభం

గాంధీనగర్: జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో యాప్‌ను ప్రారంభించారు.



వర్షం జోరు.. అథ్లెట్ల హుషారు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ శుక్రవారం ప్రారంభమైంది. జోరున వర్షం కురుస్తున్నా తొలిరోజు అథ్లెట్లు విశేష ప్రతిభ కనబరిచారు.



ఎత్తిపోతలకు జలకళ

విజయపురి సౌత్: పల్నాడు జిల్లా, మాచర్ల మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలకళను సంతరించుకొని పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

న్యూస్‌రీల్

ఇంటర్ ప్రవేశాలకు చివరి అవకాశం

మచిలీపట్నం: ఇంటర్మీడియెట్ ప్రవేశాలకు ఈ నెల 12 వరకు గడువు పెంచినట్లు ఆర్‌ఐవో పెదపూడి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ మేరకు శనివారంతోనే గడువు ముగిస్తున్నప్పటికీ, సెలవు రోజులను దృష్టిలో ఉంచుకొని బోర్డు ఉన్నతాధికారులు ఈ మేరకు మార్పు చేశారన్నారు. ఇదే ఆఖరి అవకాశమని, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలన్నారు. కాలేజీల ప్రిన్సిపాల్స్ కూడా ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

నేడు ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు..

సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్, ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శనివారం ఉదయం 11గంటలకు ప్రకటించనున్నట్లు కృష్ణా జిల్లా డీఈవో తాహెరా సుల్తానా, ఓపెన్స్ స్కూల్స్ జిల్లా కో–ఆర్డినేటర్ నక్కా బాబూరావు తెలిపారు.

సబ్‌జైలులో ప్రత్యేక లోక్ అదాలత్



సబ్‌జైలులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎ. పద్మ

చిలకలపూడి(మచిలీపట్నం): బందరులోని సబ్‌జైలును శుక్రవారం న్యాయమూర్తులు సందర్శించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎ. పద్మ, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే జియావుద్దీన్, స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి ఎం. వెంకటవాహిని, శిక్షణ న్యాయమూర్తులు ఎల్ గోపీనాథ్, వి. వెంకటేశ్వరరావు, కె. శ్రావణిలు సందర్శించారు. జైలులో శిక్ష అనుభవిస్తున్న నేరస్తులకు ప్రత్యేక లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి ఎ. పద్మ మాట్లాడుతూ శిక్ష అనుభవించిన వారు సమాజంలో మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ పి. రమేష్, న్యాయవాది వైఎస్‌వీ రమణ, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్థానిక జిల్లా జైలు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మూడవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎన్. రాజశేఖర్, లోక్ అదాలత్ మెంబర్ కె. వెంకటేశ్వరరావు హాజరై అవగాహన కల్పించారు. కారాగారంలో ఉంటూ లాయర్లను నియమించుకునే ఆర్థిక స్థోమత లేనివాళ్ళకు ఉచితంగా న్యాయం సహాయం అందిస్తామని చెప్పారు. లాయర్లను పెట్టుకునే అవకాశం కల్పిస్తామన్నారు. పర్యవేక్షణాధికారి హంస పాల్, జైలర్స్ బి.రత్న రాజు, ఎన్. గణేష్, డెప్యూటీ జైలర్ బి. గోపయ్య నాయక్, డెప్యూటీ జైలర్ సీహెచ్. వేణు పాల్గొన్నారు.



- ప్రకాశం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- మొత్తం 70 గేట్లు ఎత్తివేత
- 4.28. 528 క్యూసెక్కులు దిగువకు విడుదల
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- రెండు జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాట్లు
- హై అలర్ట్ ప్రకటించిన రెండు జిల్లాల యంత్రాంగం
- ఎడతెరిపి లేని వర్షాలతో స్తంభించిన జన జీవనం

పులిగడ్డ అక్విడెక్టుకు ఆనుకుని ప్రవహిస్తున్న కృష్ణవేణి



ఉగ్రరూపిణి

మరోసారి పోటెత్తిన కృష్ణమ్మ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో మూడు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద వస్తుండడంతో కృష్ణవేణి పోటెత్తింది. ఎగువన ఉన్న నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులలో పూర్తి స్థాయి నీటి మట్టం ఉండడంతో వరద నీటిని దిగువకు విడుదల చేశారు. దీనికి తోడు ఉపనదుల నుంచి భారీగా వరద ప్రవాహం వస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజ్ వద్ద శుక్రవారం ఉదయం ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజ్ వద్ద 12.4 అడుగుల మేర 70 గేట్లు ఎత్తివేశారు. 4,28,528 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. ఇందులో డెల్టాలోని పంట కాలువలకు 11,258 క్యూసెక్కులు, మిగతా 4,17,270 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేశారు.

- పెనమలూరు మండల పరిధిలోని యనమలకుదురు, పెదపులిపాక, చోడవరం ఘాట్‌ల వద్దకు నదిలో నీరు ప్రమాదస్థాయికి చేరుకుంది. దీంతో అధికారులు ఘాట్‌ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ఘాట్‌లు మూసివేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.
- పెదపులిపాక వద్ద పలు గ్రామాలకు తాగునీరు అందిస్తున్న వాటర్ ప్లాంట్ వరద నీటిలో చిక్కుకుంది. బ్యారేజ్‌కు దిగువన పులిగడ్డ వద్ద వరదనీరు అక్విడెక్టును తాకింది. దీంతో ఈ ప్రాంతానికి సందర్శకుల తాకిడి పెరిగింది. పాత ఎడ్లంకకు వెళ్లే రహదారి మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

యంత్రాంగం.. అప్రమత్తం..

నదికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఉమ్మడి కృష్ణా జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు రంజిత్‌బాషా, ఎస్. ఢిల్లీరావు అధికారులను అప్రమత్తం చేశారు. వరద మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలోని ఉద్యోగులకు శని, ఆదివారాలు సెలవులు రద్దు చేసి.. డివిజన్, మండల, గ్రామస్థాయి ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు నదీతీర ప్రాంతానికి వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. అక్విడెట్లు, కాలువలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు. గండ్లు పడే అవకాశం ఉన్న చోట ఇసుక బస్తాలు సిద్ధం చేసి ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులు వేసిన ఖరీఫ్ పంటలపై జాగ్రత్తలు చెప్పాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు సహాయ శిబిరాల కోసం భవనాలను గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో వరద పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి జోగి

పెడన : అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ వాతావరణ, విపత్తు నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల మేరకు పశ్చిమ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు, తీర ప్రాంతంలోని వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే కృష్ణానది ఉగ్రరూపం దాల్చడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

కంట్రోల్ రూంలు ఏర్పాటు

నదికి వరద ఉధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగే అవకాశం ఉన్నందున కృష్ణా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. అలాగే అధిక వర్షాల కారణంగా విద్యుత్ లైన్లు బ్రేక్ డౌన్ అయితే సిబ్బంది సత్వరమే స్పందించాలని ఎస్ ఈ ఎం. శివప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. విద్యుత్ లైన్లు తెగిపడడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మంటలు, పెద్ద శబ్దాలు రావడం వంటి ఘటనలు సంభవిస్తే తక్షణమే సమాచారం అందించాలని కోరారు.



మోపిదేవిలో సిద్ధం చేస్తున్న ఇసుక బస్తాలు

కంట్రోల్ రూం నంబర్లు:

కలెక్టరేట్: 08672-252572

మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయం: 9849903962

ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయం: 9849231336

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో..

మచిలీపట్నం: 7382623230

ఉయ్యూరు: 9491054708

విజయవాడ: 9440817561



జెండా ఊపి సర్వీసును ప్రారంభిస్తున్న ఆర్టీసీ రీజనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి

రెండు పల్లె వెలుగు బస్సులు ప్రారంభం

మచిలీపట్నం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీఎస్ ఆర్టీసీని బలోపేతం చేస్తూ మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని ఆ సంస్థ రీజనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. మచిలీపట్నం బస్టాండ్‌లో శుక్రవారం విజయవాడ, ఏలూరు రూట్లలో తిరిగేందుకు రెండు అల్ట్రా పల్లె వెలుగు నూతన సర్వీసులను వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 990 అద్దె బస్సులకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందని వీటిలో మొదటి దశలో 358 బస్సులు రాష్ట్రంలోని పలు డిపోలకు సమకూరాయన్నారు. కృష్ణాజిల్లాకు 43 బస్సులు మంజూరు కాగా.. తొలిదశలో 15 బస్సులు కేటాయించారన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రత్యేక కృషితో ప్రభుత్వం బందరు బస్టాండ్ అభివృద్ధికి రూ. 3 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో మచిలీపట్నం బస్టాండ్ రూపురేఖలు మారనున్నాయన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, జిల్లా రవాణాశాఖ అధికారి నాగేశ్వరరావు, డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జ్‌లు, ఆర్టీసీ వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా నవరత్నాలు

నవరత్నాల కమిటీ వైస్ చైర్మన్ నారాయణమూర్తి

భవానీపురం(విజయవాడ పశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చిందని నవరత్నాల కమిటీ వైస్ చైర్మన్ అంకమరెడ్డి నారాయణమూర్తి తెలిపారు. ప్రజల సంక్షేమమే అజెండాగా రూపొందించిన నవరత్నాలు వారికి ఎంతో మేలు చేశాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలకమండలి సమావేశం శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి పరిధిలోని బీసీ సంక్షేమ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్‌పర్సన్ కంటిమహంతి అనూష పట్నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 59 కార్పొరేషన్లను ప్రకటించి వాటికి చైర్మన్లు, డైరెక్టర్లను ప్రకటించడమే కాకుండా వారికి విజయవాడలో సువిశాలమైన భవనంలో కార్యాలయాలను ఏర్పాటు చేశారన్నారు. శిష్టకరణాలను బీసీ–డిగా ప్రకటించిన మహానేత వైఎస్సార్ వారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శిష్టకరణాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు.



మాట్లాడుతున్న నారాయణమూర్తి

సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం

శిష్టకరణాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూషా పట్నాయక్ మాట్లాడుతూ జనరంజక పాలన కొనసాగిస్తున్న సీఎం జగనన్నకు తమ సామాజికవర్గం రుణపడి ఉంటుందన్నారు. తమ కార్పొరేషన్ ద్వారా బస్సు యాత్ర చేస్తూ రాష్ట్రంలోని తమ వర్గీయులను కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో విశ్వబ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ల చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, సిద్ధవటం యానాదయ్య, శిష్టకరణాల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎస్ఎన్‌కే మహంతి, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇంటి వద్దే నిమజ్జనం.. అభినందనీయం



వాహనంలో నింపిన నీటిలో వినాయక ప్రతిమ నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఇంటి వద్దనే వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేసేలా చందన గ్రాండ్ ఆధ్వర్యంలో వాహనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని షోరూమ్ వద్ద శుక్రవారం ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాతో కలిసి వాహనాలను వెలంపల్లి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్‌లో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను వాహనాల్లో ఏర్పాటు చేసిన నీటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, చందన గ్రాండ్ మేనేజింగ్ డైరెక్టర్లు చందన కేదారేశ్, బీవీ శ్రీనివాస్, మేనేజర్లు హరి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం ఎద్దుల జయకేతనం

కృష్ణగిరి: కర్నూలు జిల్లాలో జరుగుతున్న పుట్లూరు మారెమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన అంతర్ రాష్ట్ర సీనియర్స్ విభాగం ఎద్దుల బండలాగుడు పోటీల్లో కృష్ణా జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన కాసరనేని రాజుచౌదరి వృషభాలు ప్రథమ బహుమతి గెలుచుకున్నాయి. నిర్ణీత సమయానికి భారీ బండను 3,600 అడుగుల దూరం లాగి రూ.70 వేల బహుమతి గెలుచుకున్నాయి. హోరాహోరీగా సాగిన పోటీలలో రెండో స్థానంలో వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు చౌటుపల్లిమార్తల చందా ఓబులరెడ్డి వృషభాలు నిలిచి రూ.60 వేలు, మూడో స్థానంలో వైఎస్సార్ జిల్లా చందా ఓబులరెడ్డి వృషభానికి తోడు అనంతపురం జిల్లా ఉరవకొండ నిసార్ వృషభం సంయుక్తంగా రూ.50 వేలు గెలుచుకున్నాయి. నాలుగైదు స్థానాలలో వైఎస్సార్ జిల్లా కాశినాయన ఆనావారిపల్లెకు చెందిన శీలం జగన్ మోహన్‌రెడ్డి వృషభాలు, అనంతపురం జిల్లా గార్లదిన్నె నరేష్ వృషభాలు వరుసగా రూ.40వేలు, రూ.30వేలు గెలుచుకున్నాయి. విజేతలైన వృషభాల యజమానులకు దాతలు, నిర్వాహకులు నగదు బహుమతి అందించారు.



వృషభాల యజమానికి నగదు బహుమతి అందిస్తున్న దాతలు, నిర్వాహకులు

తల్లీబిడ్డ.. ఆరోగ్య రక్ష

- ఎన్టీఆర్ జిల్లాలో పోషణ్ మహా కార్యక్రమం ప్రారంభం
- ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ ఢిల్లీరావు
- జిల్లాను పౌష్టికాహారలోప రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఉద్ఘాటన

నందిగామ: మహిళలు గర్భం దాల్చిన రోజు మొదలుకొని బిడ్డ పుట్టే వరకు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నెల రోజులపాటు నిర్వహించనున్న పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందిగామ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మహిళలకు వైద్య పరీక్షలు, గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు.

అందుకే పోషణ్ మహా..

ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగా పోషణ్ మహా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భం ధరించిన రోజు నుంచి బిడ్డ పుట్టే వరకు 36 వారాలపాటు మహిళలు నిత్యం వైద్య పరీక్షలు చేయించుకుంటూ.. అవసరమైన పోషకాహారాన్ని తీసుకుంటేనే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణులు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందన్నారు.

మూడు కేటగిరీలుగా..

శిశువు జన్మించిన నాటి నుంచి 6 నెలలపాటు ఒక కేటగిరి, 7 నెలల నుంచి మూడేళ్ల వరకు రెండో కేటగిరి, 3 సంవత్సరాల నుంచి ఆరేళ్ల వరకు మూడో కేటగిరీగా విభజించి వారికి అవసరమైన స్థాయిలో పోషకాహారం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గర్భిణులు, బాలింతలు రక్త హీనత వల్ల అనేక రుగ్మతల బారిన పడుతున్నారని, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా వాటికి చెక్ పెట్టవచ్చన్నారు. వైఎస్సార్ పోషణ కిట్ల ద్వారా 6 రకాల పోషక పదార్థాలతో కూడిన బాలామృతాన్ని పంపిణీ చేస్తున్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్న సమయంలో యోగా, ధ్యానం వంటి వాటిపై శ్రద్ధ చూపడం వల్ల బిడ్డ ఆరోగ్యంతోపాటు మానసిక ఎదుగుదల కూడా సక్రమంగా ఉంటుందన్నారు.



చిన్నారిని ఊయలలో పడుకోబెడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

లక్ష్యం దిశగా..

పోషణ్ మహా కార్యక్రమం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు రక్త హీనత, పరిశుభ్రత, సంపూర్ణ పోషణపై అవగాహన కల్పించి పౌష్టికాహార లోప రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోషణ్ మహా కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఢిల్లీరావు సంతకం చేసి ప్రారంభించి, వైద్య పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ రవీంద్రరావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.ఉమాదేవి, సీడీపీఓలు వి.భాగ్యరేణుక, జె.లక్ష్మీభార్గవి, కె.గ్లోరి, డాక్టర్ టి.రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. వితండవాదం

- ఎన్‌హెచ్ అధికారుల తీరుపై మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల ఆగ్రహం
- పనులు చేయకపోయినా చేశామనడంపై అసంతృప్తి
- నిధులున్నా పనులు సక్రమంగా నిర్వహించకపోవడంపై నిలదీత
- క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలపై చర్యలేవని ప్రశ్న
- కృష్ణా జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధిపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి, చిత్రంలో మంత్రి జోగి రమేష్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యేలు పార్థసారథి, పేర్ని నాని, సింహాద్రి, కైలే అనిల్ తదితరులు

సాక్షి, మచిలీపట్నం: నేషనల్ హైవేస్‌కు సంబంధించిన అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే స్థాయిలో నిర్వహించిన సమీక్షకు సరైన సమాచారంతో రాకుండా.. ప్రతి ప్రశ్నకు దాటవేత ధోరణిలో సమాధానం ఇచ్చారు. 'ఏమో తెలియదు? ఢిల్లీ వారిని అడగాలి? వివరాలు కనుక్కొని చెబుతాం' అంటూ నిర్లక్ష్యంగా బదులిచ్చారు. మచిలీపట్నం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు, భూ సేకరణ సమస్యలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి జోగిరమేష్, ఎంపీ బాలశౌరి, కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కొలుసు పార్థసారథి, సింహాద్రి రమేష్, కైలే అనిల్‌కుమార్, జాయింట్ కలెక్టర్ రావిలాల మహేష్‌కుమార్ నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీ, ఆర్డీఓలు, తహసీల్దార్లు హాజరయ్యారు.

- ఆర్తమూరు, బంటుమిల్లి ప్రాంతంలో పాత జాతీయ రహదారిని అభివృద్ధి చేయకపోవటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి జోగి రమేష్ సంబంధిత అధికారులకు వివరించగా.. ఆ రహదారి ఎప్పుడో వేశామని ఎన్‌హెచ్ అధికారులు బదులిచ్చారు. వెంటనే కలుగజేసుకున్న జిల్లా అధికారులు రోడ్డు నిర్మించలేదని రుజువు చూపడంతో వారు నీళ్లు నమిలారు.
- యండపల్లి వద్ద డ్రెయిన్‌పై బ్రిడ్జి కట్టాల్సి ఉండంటే.. ప్రస్తుత రహదారి పూర్తయ్యాక మరోసారి ఎస్టిమేట్ వేసి పనులు చేపడతామని సమాధానం ఇచ్చారు. ఖర్చుచేసిన వేసిన రహదారిని పగులగొట్టి మరలా నిర్మిస్తే వృథా ఖర్చు అవుతుంది కదా అని చెప్పినా పట్టించుకోలేదు.
- ఒంగోలు–కత్తిపూడి జాతీయ రహదారి 216 అసంపూర్తి పనుల గురించి ప్రస్తావించినా అధికారుల నుంచి సరైన సమాధానం రాలేదు.

పోర్టు కనెక్టివిటీ రహదారులు ప్రారంభించండి..

త్వరలో బందరు పోర్టు పనులు ప్రారంభమవుతున్న దృష్ట్యా కనెక్టివిటీ రహదారుల పనులు వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) కోరారు. పెడన పట్టణంలో ఉన్న 2.6 కి.మీ. కలుపుతూ మచిలీపట్నం వరకు రోడ్డు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. సాగరమాల కింద బందరుపోర్టు కనెక్టివిటీకి సంబంధించి నాలుగు రోడ్ల అభివృద్ధితో పాటు అప్రోచ్‌లు రోడ్ల పనులు చేపట్టాలని ఎంపీ బాలశౌరి కోరారు. మచిలీపట్నం నుంచి రేపల్లె కనెక్టివిటీ ట్రెయిన్‌ను అవనిగడ్డ మీదుగా ఏర్పాటు చేసేందుకు కేంద్ర నిధులు వినియోగించుకునేలా అవసరమైన ప్రణాళికలు, ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయాలని సూచించారు. పెడన – నూజివీడు వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కోసం డీపీఆర్ తయారు చేస్తున్నామని అధికారులు మంత్రికి నివేదించారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరేం?

విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై ఉన్న క్రాసింగ్‌ల వద్ద తరచూ ప్రమాదాలు సంభవించి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఎంపీ, ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై పెట్రోలింగ్ ఎందుకు ఏర్పాటు చేయలేదని, ఐరన్ బారికేడ్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని నేషనల్ హైవే అధికారులను ప్రశ్నించారు. అయితే పెట్రోలింగ్ వాహనాలు ఏర్పాటు చేశామని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన పీడీని కలెక్టర్ రంజిత్ బాషా నిలదీశారు. కలెక్టర్ వేసిన ప్రశ్నలకు పీడీ నుంచి మౌనమే సమాధానమైంది.

టోల్ ఎలా వసూలు చేస్తారు?

జాతీయ రహదారి పరిధిలో డ్రెయిన్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎవరిదని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి నేషనల్ హైవే అధికారులను ప్రశ్నించారు. నేషనల్ హైవే పనులు పూర్తికాకపోయినా టోల్‌గేట్‌లో డబ్బులు ఎలా వసూలు చేస్తారని ఎమ్మెల్యే అధికారులను నిలదీశారు. ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.127 కోట్లు మంజూరు చేసి ఆరు నెలలు పూర్తయినా ఎందుకు పనులు ప్రారంభించలేదని ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ అధికారులను ప్రశ్నించారు. కంకిపాడు – గుడివాడ, పామర్రు – చల్లపల్లి, ముదినేపల్లి – కొత్తవరం రహదారులు గ్రీన్‌ఫీల్డ్ హైవేలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.

క్లుప్తంగా

జాబ్ మేళా వాయిదా

పెడన: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డిస్ట్రిక్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంటు, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10న పెడనలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా వాయిదా పడినట్లు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వర్షాల కారణంగా జాబ్‌మేళా వాయిదా వేశామని, తిరిగి ఎప్పుడనేది త్వరలోనే తెలియజేస్తామన్నారు.

పంటకాలువలో మృతదేహం

కృత్తివెన్ను(పెడన): బంటుమిల్లి- లక్ష్మీపురం ప్రధాన పంట కాలువలో గరిశపూడి వద్ద గుర్తు తెలియని మృతదేహం కొట్టుకువచ్చినట్లు ఎస్‌ఐ గణేష్‌కుమార్ తెలిపారు. గరిశపూడి సమీపంలో శుక్రవారం మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశామన్నారు. సుమారు 30 సంవత్సరాల వయస్సు, 5.5 అడుగుల ఎత్తు ఉన్న పురుషుని మృతదేహమని చెప్పారు. వివరాల కోసం 9440796420, 08672-37333 నంబర్లను సంప్రదించాలన్నారు.

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు షాక్

రూ.17 లక్షలు చెల్లించాలని వినియోగదారుల కమిషన్ తీర్పు

చిలకలపూడి(మచిలీపట్నం): స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.17 లక్షలు 9 శాతం వడ్డీతో పాలసీదారునికి చెల్లించాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్, సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, లక్ష్మీ రాయల శుక్రవారం తీర్పు చెప్పారు. మంటాడ గ్రామానికి చెందిన మేరుగ సుబ్బారావు 2016 జనవరి 20వ తేదీన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ తీసుకున్నారు. 2016 నుంచి 2021 వరకు పాలసీ అమలులో ఉంది. పాలసీదారుడు షుగర్ పేషంట్ కావటంతో 2020 సంవత్సరంలో కుడికాలు వాపునకు ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు. చికిత్సలో భాగంగా పాలసీదారుని కుడికాలు తీసివేశారు. ఆసుపత్రిలో రూ 22,10,000 ఖర్చు చేశారు. దీనిపై ఇన్సూరెన్స్ కంపెనీ వారికి పరిహారం చెల్లించాలని కోరాడు. దీనికి కంపెనీ నిరాకరించటంతో వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేశాడు. పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం పాలసీదారునికి రూ.17 లక్షలు 9 శాతం వడ్డీతో కేసు దాఖలు చేసినప్పటి నుంచి చెల్లించాలని తీర్పు చెప్పారు. ఇవి కాక అదనంగా మరో లక్ష రూపాయలు మానసిక వ్యధకు, రూ.5 వేలు ఖర్చుల నిమిత్తం 30 రోజుల్లోగా చెల్లించాలని తీర్పు చెప్పారు.

సహారా ఇండియా కంపెనీకి సైతం...

సహారా ఇండియా పరివార్ కంపెనీపై ఖాతాదారుడు వేసిన కేసుకు సంబంధించి వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిషోర్, సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మీ రాయల శుక్రవారం తీర్పు చెప్పారు. మచిలీపట్నంకు చెందిన తుమ్మలపల్లి పద్మారెడ్డి సహారా పరివార్ కంపెనీలో గోల్డ్ మార్ట్ పథకంలో చేరారు. ఈ పథకానికి సంబంధించి రూ.14,136 చెల్లించారు. దీనికి రూ.5,300 కంపెనీ డిస్కౌంట్ ఇచ్చే హామీతో ఐదు సంవత్సరాల తరువాత 21 క్యారెట్ల బంగారం 5 గ్రాములు వినియోగదారుడికి ఇవ్వాల్సి ఉంది. రెండో డిపాజిట్‌గా 16 గ్రాముల బంగారం రూ.45,680 విలువ గల దానిపై రూ.17,130 డిస్కౌంట్‌తో ఇచ్చేలా కంపెనీలో గోల్డ్ మార్ట్ స్కీంలో చేరారు. దీనిపై సహారా కంపెనీ గడువు పూర్తయినప్పటికీ ఇవ్వకపోవటంతో వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేశారు. వినియోగదారుడు చెప్పిన వివరాలు, కేసు పూర్వాపరాలు విచారించిన అనంతరం కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు ఖాతాదారునికి 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 5 గ్రాములు, 16 గ్రాములు బంగారాన్ని లేదా తీర్పు వెలువడిన తేదీన మార్కెట్‌వాల్యూ సొమ్మును 9 శాతం వడ్డీతో చెల్లించాలని తీర్పు చెప్పారు. దీంతో పాటుగా రూ.5 వేలు మానసిక వ్యధకు గురిచేసినందుకు, రూ.2 వేలు కమిషన్ చార్జీలు 30 రోజుల్లోగా చెల్లించాలని తీర్పు చెప్పారు.

చెరకు రైతు వెన్నులో వణుకు

- ఉధృతంగా పసుపు ఆకు తెగులు
- క్షేత్రస్థాయిలో గుర్తించిన ఉయ్యూరు చెరకు పరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు



రైతులకు సూచనలు ఇస్తున్న సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి



పసుపు ఆకు తెగులు సోకిన చెరకు పంట

కంకిపాడు: చెరకు రైతును పసుపు ఆకు తెగులు వణికిస్తోంది. జిల్లాలోని చాలా చోట్ల తెగులు ఉధృతి కనిపిస్తోంది. ఉయ్యూరు చెరకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి తెగులు వ్యాప్తిని నిర్ధారించారు. వివరాల్లోకి వెళితే... ఉమ్మడి కృష్ణాజిల్లాలో సాగు చేసే ప్రధాన పంటల్లో చెరకు కూడా ఒకటి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొక్క తోటలు 7500 ఎకరాల్లోనూ, పిలక తోటలు 5 వేల ఎకరాల్లోనూ సాగులో ఉన్నాయి. ప్రస్తుతం ఏడు నుంచి ఎనిమిది నెలల వయస్సు పంట ఉంది. ఈ దశలో చెరకు పంటను పసుపు ఆకు తెగులు ఆశించి తీవ్రంగా నష్టం చేస్తోంది. దీంతో చెరకు రైతులు దిగాలు చెందుతున్నారు.

శాస్త్రవేత్తల పరిశీలన...

ఉయ్యూరు చెరకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల బృందం ఇటీవల ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించింది. కంకిపాడు, ఉయ్యూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, హనుమాన్‌జంక్షన్ ప్రాంతాల్లోని చెరకు క్షేత్రాలను శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. చెరకు పంటను పసుపు ఆకు తెగులు ఆశించినట్లు గుర్తించింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తెగులు ఉధృతి ఎక్కువగా ఉండటంతో సాధారణంగా ఎకరాకు 50 టన్నులు అందించే దిగుబడి కనీసం 30 శాతం పైగా తగ్గే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తల బృందం హెచ్చరిస్తోంది.

యాజమాన్య చర్యలు కీలకం

ప్రస్తుతం పసుపు ఆకు తెగులు చెరకు పంటలో తీవ్రంగా ఉంది. పేను బంక వల్ల ఉధృతి అధికంగా ఉంటుంది. చెరకు మొక్క మొవ్వు మధ్య ఈనెలు పసుపు రంగులోకి మారి క్రమంలో ఎండిపోతాయి. చెరకు గడలు లావు తగ్గి గిడసబారిపోతాయి. దీన్ని తెగులు లక్షణంగా గుర్తించాలి. పేను బంక నివారణకు ఎసిపేట్ 1.0 గ్రాములు లేక ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. మొక్కల్లో సూక్ష్మపోషకాల నివారణకు మల్టీకే 5.0 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవటం ద్వారా దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి.

డాక్టర్ డి.సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త, చెరకు పరిశోధనాస్థానం, ఉయ్యూరు

పేస్టులో పటాస్ కలిపి చంపే యత్నం

నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

కోనేరుసెంటర్(మచిలీపట్నం): ఇద్దరు యువకుల మధ్య ప్రేమ వివాదం కొన్ని ప్రాణాలను బలి తీసుకునే యత్నానికి దారి తీసింది. అయితే అందుకు ప్రయత్నించిన యువకుడు ఆ విషయాన్ని తన సోదరుడికి చెప్పటంతో అతడు ఆ ప్రయత్నాన్ని భగ్నం చేసి ఎవరికీ ఎటువంటి హాని జరగకుండా చూశాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మచిలీపట్నంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన పాసపు నాగేంద్రకుమార్, వంకా నాగేశ్వరరావు స్నేహితులు, ఇద్దరూ రోల్డుగోల్డు పనులు చేస్తుంటారు. ఒకే కాలనీకి చెందిన వారిరువురూ అదే ప్రాంతానికి చెందిన ఓ యువతిపై మనసు పడ్డారు. సదరు యువతి మొదట నాగేశ్వరరావుతో చనువుగా మెలిగింది. అయితే ఇటీవల నాగేంద్రకుమార్‌తో మాట్లాడటం మొదలు పెట్టింది. దీంతో ఆగ్రహానికి గురైన నాగేశ్వరరావు ఎలాగైనా నాగేంద్రకుమార్‌ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం సుమారు 15 రోజుల క్రితం తెలిసిన రోల్డుగోల్డు దుకాణంలో పటాస్ ముక్కను కొనుగోలు చేశాడు. మరుసటి రోజు తెల్లవారుజామున నాగేంద్రకుమార్ బాత్‌రూంలో ఉన్న టూత్‌బ్రెష్‌లపై నిందితుడు నాగేశ్వరరావు పటాస్ కలిపిన పేస్టును పెట్టి అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు. అలా నాగేంద్రకుమార్‌ను అంతమొందించేందుకు పూనుకున్న నాగేశ్వరరావు తాను చేసిన ప్రయత్నాన్ని తన సోదరుడి చెవిన వేశాడు. నాగేశ్వరరావు సోదరుడు ఆ బ్రెష్‌లను అక్కడి నుంచి తీసి దూరంగా పడేశాడు. కొన్ని రోజుల తరువాత ఆ నోటా ఈ నోటా విషయం కాస్తా బయటికి పొక్కటంతో విషయం తెలుసుకున్న నాగేంద్రకుమార్ చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నాగేంద్రకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చిలకలపూడి పోలీసులు నాగేశ్వరరావును అరెస్ట్ చేసి, కోర్టుకు హాజరుపరచగా సొంత పూచీకత్తుపై నిందితుడిని విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.



అన్నంటే...ఓ రక్షణ కవచం

అన్నంటే అమ్మలో అ...నాన్నలో న్న కలిపితే అన్న... అందుకే అమ్మా.. నాన్నల ఇద్దరి ప్రేమను కలగలిపి తన చెల్లెళ్లకు గొడుగు పడుతున్నాడు. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లో శుక్రవారం వర్షపు జల్లులు కురుస్తూ ఉండగా...ముందు నాన్న సైకిలు నడిపించుకుంటూ వెళ్తుంటే వెనుక అన్న ఛత్రంతో చెల్లెళ్లకు ఈ విధంగా రక్షణ కల్పిస్తున్న దృశ్యాన్ని 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

జగనన్న లేఅవుట్లలో పనులు చేపట్టాలి

కలెక్టర్ రంజిత్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా, చిత్రంలో జేసీ మహేష్‌కుమార్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో జగనన్న లేఅవుట్లకు సంబంధించి టెండర్లు పూర్తయిన వాటిలో త్వరితగతిన పనులు చేపట్టాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో శుక్రవారం ఆయన హౌసింగ్ లేఅవుట్ల పురోగతిపై ప్రత్యేకాధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెండర్లు పూర్తయిన లేఅవుట్లలో పనులు అక్టోబరు 1వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. లేఅవుట్లలో మెరక పనులు, అప్రోచ్‌రోడ్లు, అంతర్గత రహదారులు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి వారం అధికారులు వారి పరిధిలోని లేఅవుట్లను సందర్శించి పురోగతిని తెలియజేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో వెనుకబడి ఉన్న అవనిగడ్డ, బంటుమిల్లి, బాపులపాడు లేఅవుట్లకు సంబంధించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసరపల్లి లేఅవుట్‌కు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉందని, అందుకు అంచనాలు రూపొందించి మంజూరుకు సిద్ధం చేయాలన్నారు. గుడివాడలోని మల్లయ్యపాలెం లేఅవుట్‌లో వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. మచిలీపట్నం అర్బన్ లేఅవుట్‌లో టెండర్లు పూర్తయిన వాటికి పనులు ప్రారంభించాలన్నారు. బందరు ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేయాలి

- ఇళ్ల స్థలాలు త్వరలో మంజూరు చేస్తాం
- ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్
- జర్నలిస్టుల కార్యాలయ మౌలిక వసతులకు రూ.5 లక్షల విరాళం



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి సభ్యుడు డాక్టర్ అరుణ్‌కుమార్

కంచికచర్ల: విలేకరి వృత్తి సమాజంలో ఎంతో గౌరవప్రదమైందని, జర్నలిస్టులు నిష్పక్షపాతంగా, అంకితభావంతో పని చేయాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక జర్నలిస్టులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక పాత్రికేయులకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తామని, కార్యాలయం భవనంలో మౌలిక వసతుల కల్పనకు రూ.5లక్షల సొంత నిధులు ఇస్తామని వాగ్దానం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లించేందుకు అవసరమైన నిధులు కూడా స్వయంగా తానే భరిస్తానని చెప్పారు. పాత్రికేయులందరికీ త్వరలో నివేశన స్థలాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణానికి కూడా తాను, తనతో పాటు ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు కలిసి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.లక్ష ఉచితంగా ఇస్తామని తెలిపారు. కంచికచర్లలో పాత్రికేయులందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు తాను గత మూడేళ్ల నుంచి కృషి చేస్తున్నానని చెప్పారు. అనంతరం అడ్‌హాక్ కమిటీని నియమించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయకుమారి

గుణదల (విజయవాడ తూర్పు): అధునాతన పద్ధతులను అనుసరించి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు మంచి లాభాలు పొందుతున్నారని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ విజయకుమారి అన్నారు. విజయవాడ గుణదల వెంకటేశ్వరనగర్ లోని రైతు సాధికార సంస్థ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం, మార్కెటింగ్ అంశాలపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే దిశగా ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. బియ్యం, గోధుమలు, కందులు, పెసలు, ఆవాలు, పసుపు వంటి పంటలు ప్రకృతి వ్యవసాయం పరిధిలోకి వస్తాయన్నారు. నిత్యావసర వస్తువులుగా ఇవి ప్రజలందరికీ అవసరమే అని, ఈ కారణంగా వీటికి మార్కెట్ లో ఎప్పుడూ డిమాండ్ ఉంటుందని తెలిపారు.కృష్ణా, గోదావరి జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయం ఆశించిన మేర ఫలితాలు ఇస్తోందని, రైతులు సైతం లాభాల బాటలో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే పంటలను ఎక్కువ శాతం తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ కొనుగోలు చేస్తోందని చెప్పారు.పండిన పంటలను రైతు కేంద్రాల ద్వారా విక్రయించే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైతులకు అండగా ఉండే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో రైతులకు, వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. మార్కెటింగ్ హెడ్ బి.ప్రభాకర్, ఆర్.అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడి బయటకు తీసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బచ్చు నాగేశ్వరరావు(38) విద్యాధరపురంలో నివాసముంటాడు. మద్యం మత్తులో శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో కృష్ణానదిలోకి దూకాడు. దాంతో అతనిని గమనించిన స్థానికులు దుర్గాఘాట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సమాచారమందించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడకు చేరుకొని నాగేశ్వరరావును బయటకు తీసుకొచ్చారు. అనంతరం నాగేశ్వరరావును వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. వారు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సెలింగ్ చేసి అప్పగించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ బృందాన్ని స్థానికులు అభినందించారు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అనంత పద్మనాభస్వామి వ్రతం



వ్రతాన్ని ఆచరిస్తున్న ఉభయదాతలు, భక్తులు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేంచేసిన అనంత పద్మనాభస్వామి వారి ఆలయంలో శుక్రవారం పలువురు భక్తులు, ఉభయదాతలు స్వామి వారి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ రామరత్నమాచార్యులు భక్తులచే వ్రతాన్ని ఆచరింప చేశారు. సకల కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని పేర్కొంటూ వ్రత మహత్యాన్ని భక్తులకు వివరించారు. మొత్తం 32 మంది ఉభయదాతలు వ్రతాన్ని ఆచరించారు. స్వామి వారికి 14 రకాల పుష్పాలతో విశేష అర్చన, 14 రకాల నైవేద్యాలను నివేదించారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

సేఫ్టీ ఆఫీసర్‌గా శ్రీనాథ్ బాధ్యతలు స్వీకరణ



సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ):దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్‌గా జె.శ్రీనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన ఇదే డివిజన్‌లో డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తు పదోన్నతి సాధించారు. 2014 ఐఆర్‌టీసీ బ్యాచ్‌కు చెందిన ఆయన 1992లో హైదరాబాద్ డివిజన్‌లో స్టేషన్ మాస్టర్‌గా ఉద్యోగంలో చేరారు. అనంతరం 2007లో ట్రాఫిక్ అప్రెంటీస్‌లో శిక్షణ పూర్తిచేసుకున్నాడు. 2010లో గ్రూప్–బి ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం రేణిగుంట, కృష్ణపట్నంలో ఏరియా ఆఫీసర్‌గా, విజయవాడ డివిజన్‌లో అసిస్టెంట్ ఆపరేషన్ మేనేజర్‌గా, 2015లో డివిజనల్ ఆపరేషన్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభకు గాను డీఆర్ఎం, పీసీఓఎమ్, జీఎమ్ వంటి అనేక అవార్డులు అందుకున్నారు.

విజయగణపతిగా బాలగణపతి దర్శనం



వన్‌టౌన్ (విజయవాడపశ్చిమ): బాల గణపతి స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి వారి చవితి వేడుకల్లో భాగంగా శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది రోజులు నుంచి జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాంతి హోమం నిర్వహించారు. ఉత్సవాలకు ముగింపు సూచికంగా పూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మందికి అన్నదానం చేశారు. బాలగణపతి స్వామి వారు విజయగణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు గ్రంధి శ్రీనివాసు, కార్యదర్శి ఎంఎల్‌వీ కృష్ణారావు తదితరులు పర్యవేక్షించారు.

కోచింగ్ డిపో తనిఖీ



చీఫ్ ఆర్ఎస్ఈ విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న సంఘ్ కార్యదర్శి సుకుమార్, ఇతర నేతలు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ):దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని కోచింగ్ డిపోను చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్ మేరుగ విజయ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఐఓహెచ్ షేడ్, ఫిట్‌లైన్‌లు తనిఖీ చేసి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ కార్యదర్శి కె.సుకుమార్, ఇతర నేతలు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ రవికిరణ్, కోచింగ్ డిపో అధికారి ఉదయ భాస్కర్, ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు ఫణిరాజ్ కుమార్, మణికుమార్, అప్పారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం కల త్వరలోనే సాకారం

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెలంపల్లి



దివ్యాంగ బాలుడికి సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

భవానీపురం(విజయవాడ పశ్చిమ): నియోజకవర్గంలో క్రీడా స్టేడియం కోసం పశ్చిమ ప్రజలు కన్న కల త్వరలో సాకారం కాబోతుందని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. నిధుల కేటాయింపులు లేకుండానే స్టేడియం నిర్మాణం పేరుతో ఎన్నికలకు ముందు శిలాఫలకం ఏర్పాటు చేసి హడావుడి చేసిన చంద్రబాబులా తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని చెప్పారు. ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్ ఆడుకునేందుకు అద్భుతమైన స్టేడియం నిర్మించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా 87వ రోజు శుక్రవారం 44వ డివిజన్ 139వ వార్డ్ సచివాలయం పరిధిలోని విద్యాధరపురం లేబర్‌కాలనీలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారితో కలిసి ఆయన పర్యటించారు.

గడప గడపకూ వెళ్లి మూడేళ్ల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ వాటికి సంబంధించిన వివరాలను తెలియచేసే బ్రోచర్‌ను వారికి అందచేశారు. స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో లేబర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇళ్లలో నివసించేవారికి కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని, త్వరలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే కాలనీ పరిసరాలలో ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్థలాల్లో మురుగునీరు చేరుతున్న కారణంగా దోమల బెడద ఎక్కువగా ఉందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోమని ఆర్టీసీ అధికారులకు చెబుతామన్నారు. కాలనీలోని రెండు పార్క్‌ల్లో ఒకటి అభివృద్ధి చేశామని, రెండవది కూడా త్వరలో బాగు చేస్తామని చెప్పారు.

బినామీల బాగు కోసమే అమరావతి ఉద్యమం....

నిధులు లేకుండా రూ.లక్షల కోట్లతో అమరావతిని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అమరావతిని ఏమేరకు అభివృద్ధి చేయగలిగారని ప్రశ్నించారు. గతంలో కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న సమయంలో నిధులు తీసుకువచ్చి అమరావతిని ఎందుకు అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు. నిధులు లేకుండానే అమరావతిని సింగపూర్ చేస్తానంటూ కేవలం గ్రాఫిక్స్ చూపించి పనికిమాలిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టిన చంద్రబాబు మతిస్థిమితం కోల్పోయి ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చివరికి అమరావతి 29 గ్రామాలకే పరిమితమయిన చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించకుండా ప్రజలను గాలికి వదిలేశారని విమర్శించారు. కేవలం చంద్రబాబు, ఆయన బినామీల బాగు కోసమే అమరావతి ఉద్యమం చేయిస్తున్నాడు తప్ప ప్రజలపై ప్రేమ ఉండి కాదన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ షేక్ ఖాజా, గల్లా భగవాన్‌దాస్, వల్లం రవికుమార్, ఎమ్ సర్వోత్తమరావు, అక్కిపెద్ది శ్రీనివాస్, చెన్నాప్రగడ ప్రసాద్, షఫీఉల్లా, అంకాన నాగరాజు, లేళ్లపూడి లాజర్, చిమటా రమణయ్య, మధు, వీరంకి సత్యనారాయణ, కుంభా జోజి, జిలానీ, ఐనపకొట్టు రాము, దాసి జయప్రకాష్ కెనడి, మైలవరపు కృష్ణ, వడ్లాని మాధవరావు, మాగం ఆత్మారాము, ముత్తా వాసు, బోర మల్లేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్ అనుసంధానంపై అవగాహన



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): ఓటుకు ఆధార్‌కార్డు అనుసంధానించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఫారం 6బీ లో తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం, కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు–చేర్పులకు ఉద్దేశించిన వివిధ ఫారాలపై బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో భాగంగా 17 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటర్‌గా నమోదు చేసుకోవడంతోపాటు ఇప్పటికే నమోదయిన ఓటర్లు తమ ఆధార్ నెంబర్‌ను తెలపాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఇది పూర్తిగా స్వచ్ఛందమని, ఆధార్ నెంబర్ ఇవ్వని వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించడం జరగదనే విషయాన్ని ఓటర్లకు తెలియచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఆధార్ సంఖ్యను అనుసంధానించేందుకు ఎన్నికల సంఘం ఫారం 6బి ని ప్రత్యేకంగా రూపొందించిందని పేర్కొన్నారు. గరుడ యాప్, ఎన్‌వీఎస్‌పీ, ఓటర్ పోర్టల్, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ వంటి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బూత్ స్థాయి అధికారి రోజుకు 20 చొప్పున ఓటర్ జాబితాలో ఉన్నవారి ఆధార్ నెంబర్‌ను సేకరించాలని, సేకరించిన ఫారాలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలన్నారు. ఫారం 6బి పై ఓటర్ సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆధార్‌ను ఇవ్వకుంటే దానికి బదులుగా ఫారం 6బి దరఖాస్తులో పేర్కొన్న 11 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒకటి (ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ లేదా బ్యాంక్–పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటోగ్రాఫ్‌తో కూడిన పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఫొటోగ్రాఫ్‌తోకూడిన పెన్షన్ పత్రం) సమర్పించవచ్చని వివరించారు. నవంబర్ 9వ తేదీన స్పెషల్ సమరీ రివిజన్, జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా ఫైనల్ పబ్లికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈలోగా ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం పూర్తి కావాలన్నారు. త్వరలో రేషనలైజేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని, దీని ద్వారా కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓట్లు వేసే విధానం రానుందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్, డీఆర్ఓ కె మోహన్‌కుమార్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్లు శ్యామల, సత్యవతి, జిల్లాలోని బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

కలుషిత తాగునీటి సమస్య పరిష్కారం



అగ్నిమండల కోటయ్యవీధిలో కలుషిత తాగునీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్

వించిపేట (విజయవాడ పశ్చిమ): సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్నిమండల కోటయ్య వీధిలో గత రెండు వారాలుగా తాగునీరు కలుషితమై స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. దీనిపై స్థానికులు సచివాలయం, నగర పాలక సంస్థ వాటర్ సెక్షన్ అధికారుల ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో శుక్రవారం కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన స్పందించి సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. గత రెండు వారాలుగా తమ ఇళ్లలోని కుళాయిల నుంచి వస్తున్న రంగు మారి, కలుషితమైన నీటిని బక్కెట్లలో తీసుకువచ్చి ఆయనకు చూపించారు. వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ చేసి ప్రజారోగ్యానికి హాని కలిగించే ఇటువంటి విషయంలో అలసత్వం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కానిదే అక్కడ నుంచి వెళ్లేది లేదని తెల్చిచెప్పడంతో అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సమస్య పరిష్కరించారు.

జగనన్న తోడు పథకంలో చేర్చాలని వినతి



ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మితో చర్చిస్తున్న శ్రీకాంత్

భవానీపురం(విజయవాడ పశ్చిమ): పంచవృత్తిదారులను జగనన్న తోడు పథకంలో చేర్చాలని ఏపీ విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. జయలక్ష్మిని ఆయన శుక్రవారం ఏపీ సచివాలయంలోని ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై ఆమెతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణుల కుల వృత్తులు, అభివృద్ధి, సంక్షేమం కోసం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ బోర్డ్ మీటింగ్‌లో తీర్మానం చేసిన అంశాలను త్వరితగతిన సంబంధిత శాఖలకు ప్రతిపాదనలను పంపి వాటి అమలుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే స్వర్ణకారుల 272 జీఓను అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణలేని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాలను ప్రభుత్వ అమలు చేస్తున్న ధూపదీప నైవేద్యాల పథకంలో చేర్పించే విషయమై చర్చించారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): భార్య అదృశ్యమైన ఘటనపై భర్త కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ రూరల్ మండలం షాబాద్ గ్రామానికి చెందిన గంజి గోపయ్య, స్వప్న భార్యాభర్తలు. వీరికి ఇద్దరు సంతానం. గోపయ్య తాపీ పని చేస్తుండగా, స్వప్న ఇంట్లోనే ఉంటుంది. గురువారం ఉదయం పనికి వెళ్లిన గోపయ్య మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చాడు. ఇంట్లో భార్య లేకపోవడంతో చుట్టు పక్కల వారిని అడిగినా ప్రయోజనం లేకపోయింది. స్వప్న గత కొద్ది రోజులుగా ఫోన్‌లో గుర్తు తెలియని వారితో మాట్లాడటం గమనించాడు. ఈ విషయమై గొడవలు కూడా జరిగాయి. అవి మనస్సులో పెట్టుకుని స్వప్న ఇంటి నుంచి వెళ్లిపోయి ఉంటుందని భావించిన భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు



మాట్లాడుతున్న డాక్టర్ అయోధ్య

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్‌కే అయోధ్య అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణా వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అయోధ్య మాట్లాడుతూ యువత ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆత్మహత్యలకు పాల్పడే వ్యక్తులు తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉంటారన్నారు. ఎంతో కోల్పోయామనే భావనను చుట్టుపక్కల వ్యక్తుల వద్ద వ్యక్తం చేస్తారని తెలిపారు. అటువంటి వ్యక్తులు తారసపడినప్పుడు వారికి ఆత్మస్థైర్యాన్ని కలిగించే విధంగా వ్యవహరించాలన్నారు. ఇగ్నో విజయవాడ రీజనల్ సెంటర్ సహాయ సంచాలకులు డాక్టర్ బి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ దేశాభివృద్ధికి అండగా ఉండాల్సిన యువశక్తి ఆత్మహత్యలతో నిర్వీర్యమవుతుందని చెప్పారు. తల్లిదండ్రులకు ఎంతో క్షోభను కలిగించే ఆత్మహత్యలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడారు. సైకాలజిస్ట్ డి.కల్యాణి తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు వీఎస్‌రావు, ఎన్ సాంబశివరావు, డి.పవన్‌కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

17న సీజ్ చేసిన వాహనాల వేలం

భవానీపురం(విజయవాడ పశ్చిమ): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన 27 వాహనాలను (టూ వీలర్స్, ఆటోలు, కార్లు) ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు భవానీపురం సీఐ ఎండీ ఉమర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాడుకున్న నగదుకు అదనంగా 18 శాతం జీఎస్‌టీ రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రిఫండబుల్) కింద ద్విచక్రవాహనానికి రూ.5వేలు, త్రీ/ఫోర్ వీలర్స్‌కు రూ.10 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంకు సంబంధించి పూర్తి వివరాల కోసం భవానీపురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్. బాలయ్య 9490964949, స్టేషన్ రైటర్ పి.శ్రీనివాసరావు 9951343344 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైభవంగా గణేష్ నిమజ్జనాలు



వేలంలో లడ్డూ దక్కించుకున్న వ్యాపారులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ (వస్త్రలత) ప్రాంగణంలో స్వామి వారికి సమర్పించిన లడ్డూకు భారీ ధర పలికింది. వస్త్రలత ప్రాంగణంలో లడ్డూకు శుక్రవారం నిర్వహించిన వేలంలో వస్త్ర వ్యాపారి తెలనాకుల రాకేష్ అండ్ ఫ్రెండ్స్ రూ.1,58,001 ధర పెట్టి పాడుకున్నారు. వస్త్రలత ప్రాంగణంలో జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకొని పందిరిలోనూ, ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి సమర్పించిన 70 కిలోల లడ్డూకు వేలం నిర్వహించారు. సాయంత్రం వస్త్రలతలో ఏర్పాటు చేసిన వస్త్ర గణపతి నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో వివిధ కళారూపాలకు చెందిన కళాకారులు తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. బాబూరాజేంద్రప్రసాద్ రోడ్డు, గణపతిరావురోడ్డు, కేటీరోడ్డు కెనాల్ రోడ్డు, రథం సెంటర్ తదితర ప్రాంతాల మీదుగా కృష్ణానదికి చేరుకుంది.

నగరంలో ఎస్టీపీల ఆధునికీకరణ



యునెడో ప్రతినిధులతో మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడ తూర్పు): యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూనెడో), భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో స్థిర నగరాలపై జీఈఎఫ్–6 నిధులతో అమలు చేస్తున్న సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ప్రాజెక్ట్ ఇన్ ఇండియాలో భాగంగా యునెడో ప్రతినిధులతో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశమయ్యారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్‌కంట్రోల్ రూంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (జీఈఎఫ్)కు విజయవాడతోపాటు మరికొన్ని నగరాలు ఎంపికయ్యాయని తెలిపారు. ఇందులో ఎస్టీపీలు (సీవెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు) అప్‌గ్రేడ్ చేయటం, బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం వీఎంసీకి యూనెడో రూ.10 కోట్లు నిధులు అందిస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా నగరంలో గ్రీన్‌హౌస్ ఏర్పాటు, వాయు ఉద్గారాలు తగ్గించటం, క్లైమైట్ స్మార్ట్, తక్కువ కార్బన్ విడుదల చేయటం వంటివి ఉంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు మొదటి భాగంగా పట్టణ ప్రణాళిక నిర్వహణలో స్థిరమైన వ్యూహాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నగరానికి మంజూరైన నిధులతో ఎన్‌జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) నిబంధనల మేరకు రామలింగేశ్వరనగర్‌లోని 20 ఎంఎల్‌డీ ఎస్టీపీ పునరుద్ధరణ, అజిత్‌సింగ్‌నగర్–2లోని నాలుగో నంబరు ప్లాంట్ వద్ద బయోగ్యాస్ ఎనర్జీ ప్లాట్ మరమ్మతులు, జక్కంపూడి, రామలింగేశ్వరనగర్‌లోని ఎస్టీపీల్లో కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు, విద్యుత్ ఉత్పత్తి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 14.93 కోట్లు ఉందన్నారు. అందులో యూనెడో నిధులు రూ. 10 కోట్లు సహాయం చేయగా మిగిలినవి వీఎంసీ జనరల్ బడ్జెట్ నుంచి కేటాయిస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

గంగానమ్మ వారి దేవస్థానంలో 26 నుంచి దసరా మహోత్సవాలు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): భీమనవారిపేటలోని గంగానమ్మ వారి దేవస్థానంలో దసరా మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ దుర్గా గాయత్రి అర్చక, యాజ్ఞిక పురోహిత సేవా సంఘ అధ్యక్షుడు విన్నకోట శ్రీనివాసరావుశర్మ తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 5 వరకు గంగానమ్మ అమ్మ వారు పది విశేష అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. ఉత్సవాల ఏర్పాట్లను ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ బసవ కాశీ విశ్వనాథ్, గౌరవ అధ్యక్షుడు సుంకర వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో చేపడుతున్నారు. 26వ తేదీ గంగానమ్మదేవిగా, 27వ తేదీ బాలా త్రిపుర సుందరీదేవిగా, 28వ తేదీ శ్రీ గాయత్రిదేవిగా, 29వ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవిగా, 30వ తేదీ శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా, అక్టోబర్ 1వ తేదీన శ్రీమహాలక్ష్మీదేవిగా, 2వ తేదీ శ్రీ సరస్వతిదేవిగా, 3వ తేదీ శ్రీ దుర్గాదేవి, 4వ తేదీ మహిషాసురమర్దినిదేవి, 5వతేదీ శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు.

చవితి పందిళ్లలో ప్రత్యేక పూజలు



ఉత్సవాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వెలంపల్లి, రుహుల్లా, ఖాజా తదితరులు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): జోజినగర్ కరెంట్ ఆఫీస్ రోడ్‌లో శ్రీలంబోధర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. కమిటీ సభ్యులు తాడి శివ, కేదారేశ్వర ప్రసాద్, రాజరాజేశ్వరరావుల నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ షేక్ ఖాజా, కార్పొరేటర్లు మైలవరపు మాధురీ లావణ్య, పి చైతన్యరెడ్డి, మైలవరపు రత్నకుమారి, గుడివాడ నరేంద్ర రాఘవ, బాలి గోవింద్, మాజీ కార్పొరేటర్, సంగీత–నృత్య అకాడమి డైరెక్టర్ బట్టిపాటి సంధ్యారాణి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, బట్టిపాటి శివ, ముత్యాల రాంబాబు, ముత్తావాసు తదితరులు పాల్గొన్నారు. పాట్నూరి సాయినాథ్ శర్మ చండీ హోమం జరిపించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు స్వామివారి లడ్డూ వేలంనిర్వహిస్తామని, అనంతరం వినాయకుని ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

సంస్కృతి, భాష దేశ ప్రగతికి సోపానాలు



కళాకారులను సత్కరిస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వేదికమీద మల్లీశ్వరి, ఆనంద్ తదితరులు

విజయవాడ కల్చరల్: సాంస్కృతిక సంస్థలు ప్రజా సంక్షేమ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో శుక్రవారం వినాయక కల్చరల్ ఆర్ట్స్ ప్రారంభ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విష్ణు మాట్లాడుతూ సంస్కృతి, భాష, దేశ ప్రగతికి సోపానాలని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుడు వినాయక కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు మట్టాశేషు నారాయణ మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో సంస్థను ప్రారంభించామని చెప్పారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు నిడుమోలు రమా సత్యనారాయణ, కార్యదర్శి పైడిపాటి వెంకన్న, కార్పొరేటర్ కొండాయిగుంట మల్లీశ్వరి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు...

డాక్టర్ పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ కు అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం, డాక్టర్ ప్రభుదాసు (సినీ నటుడు శోభన్‌బాబు), గాయకుడు శివశర్మ(ఎస్‌పీ.బాలసుబ్రహ్మణ్యం), కొమ్మినేని రత్నకుమారి (పీ.సుశీల) పురస్కారంతోపాటు మల్లాది విష్ణును సత్కరించారు. తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి బృందం సినీ గీతాలు ఆలపించింది. సినీ నటుడు కొప్పుల ఆనంద్ నిర్వహించారు.

ఇన్‌స్పైర్ నామినేషన్లు పూర్తి చేయండి



డీఈవో సీవీ రేణుకను సత్కరిస్తున్న మండల నోడల్ అధికారులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నోడల్ అధికారులందరూ ఆయా మండలాల పరిధిలోని అన్ని హైస్కూల్స్‌లో ఇన్‌స్పైర్ నామినేషన్స్ పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు, మండల స్థాయి నోడల అధికారుల నియామకం చేసినందుకు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుకను శుక్రవారం మండల నోడల్ ఆఫీసర్స్ సత్కరించారు. పున్నమ్మతోటలోని డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీవీ రేణుక మాట్లాడారు. హైస్కూలుకు 5, యూపీ స్కూల్ 3 నామినేషన్స్‌ను ఈ నెల 30 లోపు పూర్తి చేయాలని సూచించారు. ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రోగ్రామ్‌లో అన్ని పాఠశాలల నామినేషన్లు పూర్తిచేసి జిల్లాను మంచి స్థానంలో ఉంచాలని కోరారు. అన్ని సైన్స్ కార్యక్రమాలను మండల స్థాయిలో దిగ్విజయంగా పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్‌తో పాటు, అనిన మండలాల నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఏయూ దూరవిద్య.. మరింత చేరువ

- ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు
- సెమిస్టర్ విధానం అమలు



ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): దూరవిద్య విధానం ద్వారా అందరికీ నాణ్యమైన విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం (ఏయూ) పనిచేస్తోంది. విద్యార్థులు దేశంలో ఎక్కడ నుంచైనా సేవలు పొందే దిశగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో బీకామ్, ఎంఏ సోషియాలజీ కోర్సులను అందిస్తున్న ఏయూ దూరవిద్య కేంద్రం మరిన్ని సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం అందిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలు, పరీక్షలకు దరఖాస్తు, ఫీజుల చెల్లించడం వంటి వాటిని ఆన్‌లైన్‌లోనే చేసేలా చర్యలు తీసుకుంది. ఇప్పటికే సెప్టెంబర్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా ఆన్‌లైన్‌లో 250 మంది దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 25 వరకు దరఖాస్తుకు అవకాశముంది. ఈ దూర విద్యా కోర్సులకు రెగ్యులర్ కోర్సుల తరహాలోనే సెమిస్టర్ విధానం ఉంటుంది. అదేవిధంగా గ్రేడింగ్ విధానం కూడా ప్రవేశపెట్టారు.

విద్యార్థుల ముంగిటకే సేవలు

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం సులువుగా తమకు నచ్చిన కోర్సులను అభ్యసించేలా ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందే అవకాశం ఏయూ కల్పిస్తోంది. దీనిలో భాగంగా విద్యార్థులు www.andhrauniversity.edu.in లో నిర్దేశిత లింక్‌ను క్లిక్ చేయాలి. అనంతరం లెర్నర్ ఎన్‌రోల్‌మెంట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ విద్యార్థులు తమ వ్యక్తిగత, సామాజిక, విద్యా సంబంధ వివరాలు సమర్పించాలి. అలాగే పదో తరగతి, కులధ్రువీకరణ, విద్యార్హత తెలిపే సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి. దీంతో దరఖాస్తు చేయడం పూర్తవుతుంది. ఆ తర్వాత కోర్సుల వారీగా నిర్దేశిత ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత వర్సిటీ అధికారులు.. విద్యార్థుల దరఖాస్తు, తదితర వివరాలను పరిశీలించి.. అర్హత ఉన్నట్లయితే ప్రవేశాన్ని ధ్రువీకరిస్తారు. ఫోన్‌లో ఇంటర్నెట్ ద్వారా కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థి దూరవిద్యా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు.

విద్యార్థులకు సత్వర సేవలు..

కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. వీటి వల్ల నాణ్యమైన విద్యను అందించడానికి వీలవుతుంది. దూరవిద్యలో డిజిటలైజేషన్ అమలు చేయడం వల్ల ఎక్కువ మందికి సులువుగా ఉన్నత విద్య చేరువవుతుంది. విద్యార్థులకు సత్వర సేవలు అందుబాటులోకొస్తాయి.

– ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి, ఉపకులపతి, ఏయూ

అది పాదయాత్ర కాదు.. ఉత్తరాంధ్రపై దండయాత్రే

మంత్రులు బొత్స, ధర్మాన, బూడి, పీడిక, గుడివాడ, సీదిరి స్పష్టీకరణ

- పేదవాడిని చంపి.. ధనికులకు దోచి పెట్టాలన్నదే చంద్రబాబు దురాలోచన
- ఇతర రాజకీయ పార్టీలు ఉత్తరాంధ్ర అభివృద్ధిని వ్యతిరేకిస్తున్నాయా?
- హైదరాబాద్ శిల్పి బాబే అయితే.. ఒక్క సీటు కూడా రాలేదేం?
- బాబు హయాంలో అంతా దోపిడీ.. నేడు నేరుగా ప్రజల ఖాతాల్లోకి రూ.1.65 లక్షల కోట్లు
- అందరికీ ఆమోదయోగ్యమైన 3 రాజధానుల బిల్లుతో మళ్లీ వస్తాం
- ఓట్లు, సీట్లు లేని పవన్ కల్యాణ్ మాటలకు విలువ లేదు



మీడియాతో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, బూడి ముత్యాలనాయుడు, పి.రాజన్న దొర, గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు

సాక్షి, అమరావతి :అమరావతి రాజధాని రైతుల పేరుతో అమరావతి నుంచి అరసవల్లి వరకు ఈనెల 12న ప్రారంభిస్తామని చెబుతోన్న మహా పాదయాత్ర.. వారి ప్రాంతానికి రాజధాని కావాలని చేస్తున్న యాత్ర కాదని ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు స్పష్టం చేశారు. అది ఉత్తరాంధ్రకు రాజధాని వద్దు అని చేస్తున్న యాత్ర అని తేల్చి చెప్పారు. ఇది ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి టీడీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబు చేయిస్తున్న దండయాత్ర అని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో గొప్ప వీరులకు, పోరాటాలకు జన్మనిచ్చిన గడ్డ ఉత్తరాంధ్ర అని గుర్తు చేశారు. ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా చేసే ఇలాంటి యాత్రను ప్రజలు అడ్డుకుని తీరుతారని, ప్రజలు తిరగబడితే.. ఆ పరిణామాలకు చంద్రబాబుదే బాధ్యత అని తేల్చి చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్న దొర, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజులు ఆయా జిల్లాల్లో శుక్రవారం వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. ఈ పాదయాత్రకు అమరావతిలో 29 గ్రామాలకు తప్ప, రాజధానికి, రాష్ట్రానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అమరావతి రాజధానికి తాము వ్యతిరేకం కానే కాదని.. అమరావతితోపాటు రాయలసీమలోని కర్నూలు న్యాయ రాజధానిగా, ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం కార్యనిర్వాహక (ఎగ్జిక్యూటివ్) రాజధానిగా ఉండాలని తాము కోరుకుంటున్నామని పునరుద్ఘాటించారు. ఇది తమ పార్టీ.. తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇంకా ఏమన్నారంటే..

రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యం

▲ అమరావతి రాజధానిగా వద్దని మేము చెప్పలేదు. మూడు రాజధానుల్లో అది కూడా ఉంటుంది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు మంచి జరగాలి. మూడు ప్రాంతాలూ అభివృద్ధి చెందాలి. మూడు ప్రాంతాలకూ గుర్తింపును తీసుకురావాలన్నదే సీఎం వైఎస్ జగన్ ఆలోచన. దీనికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.

▲ అమరావతి రాజధానికి సంబంధించి చంద్రబాబు అండ్ కో.. కు ఎందుకంత తాపత్రయం, ఆరాటం అంటే.. ఆ ప్రాంతంలో రాజధాని నిర్మాణం పేరుతో ఆయన చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారమే అని రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు. గురువారం ఓ పుస్తకం ఆవిష్కరణ అంటూ చేసిన హడావుడి, మీడియాలో కవరేజి చూస్తే.. అదంతా సీఎం వైఎస్ జగన్‌ను నోటికి వచ్చిన పదజాలంతో దూషించేందుకే.

▲ ఆ వేదికపై ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన నాయకులు విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా చేయాలనడాన్ని వ్యతిరేకిస్తున్నారా? ఆ వేదికపై నుంచి మీరు మాట్లాడిన మాటలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి వ్యతిరేకం కాదా? సూటిగా సమాధానం చెప్పండి.

▲ ఆ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. చంద్రబాబు స్క్రిప్టు చదివే కన్నాతో పాటు.. చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా కార్యదర్శి రామకృష్ణ, చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆ 29 గ్రామాలు తప్పితే.. రాష్ట్రంలో ఉన్న మిగతా జిల్లాలు, ఆ జిల్లాల్లో ఉన్న వెనుకబడిన, మారుమూల గ్రామాల అభివృద్ధి పట్టదా? పేదవాడిని చంపి ఉన్నవాడిని పైకి తీసుకురావాలన్నదే చంద్రబాబు ఆలోచన. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలే కాకుండా, అమరావతి పక్కన ఉన్న విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు కూడా చంద్రబాబు అన్యాయం చేశాడు.

▲ తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌ను ప్రజలకు దూరం చేసి.. దానికి దగ్గరైంది మాత్రం చంద్రబాబే. మీ కుటుంబంతో పాటు అక్కడే వ్యాపారాలు చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్‌లో సొంత ఇల్లు కూడా లేనటువంటి 420 నాయకుడు. ఓట్లు, సీట్లు లేని డస్ట్‌బిన్ లీడర్లను పదిమందిని పక్కన పెట్టుకుని చేసిన ప్రసంగాలు అభ్యంతరకరం.

చంద్రబాబుకు వచ్చే నష్టం ఏంటి?

▲ విశాఖపట్నం కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వస్తే చంద్రబాబుకు, టీడీపీకి నష్టం ఏంటి..? ఈ ప్రాంతానికి రాజధాని వద్దు అని చెప్పిన తర్వాత, మొట్ట మొదటిసారిగా విశాఖ వచ్చిన చంద్రబాబును విమానాశ్రయం నుంచే ప్రజలు వెనక్కి పంపించిన ఘటనలు మర్చిపోయారా?

▲ శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మీరు పాదయాత్రగా వచ్చి ఇక్కడి ప్రజలను రెచ్చగొడితే సిగ్గు, లజ్జ వదులుకుని చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నాం.

▲ అమరావతి రాజధాని నిర్మాణం కోసం 50 వేల ఎకరాల్లో రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టాలని గతంలో చంద్రబాబు డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక) రూపొందించారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో ఆ 29 గ్రామాల అభివృద్ధి తప్ప, మిగతా ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదా? అన్నది చంద్రబాబే చెప్పాలి.

▲ నాడు–నేడు కార్యక్రమం ద్వారా రూ.15 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు పెడుతున్నాం. నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మారుతోంది. మరోవైపు ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నాం. నూతన వ్యవస్థలకు శ్రీకారం చుట్టాం. తద్వారా దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలబడుతోంది. ఇదంతా చంద్రబాబుకు పట్టదు.

చంద్రబాబు పూర్తి చేసిన ఏకైక ప్రాజెక్టు హెరిటేజ్

▲ చంద్రబాబు తన జీవితంలో పూర్తి చేసిన ఏకైక ప్రాజెక్టు హెరిటేజ్ ఒక్కటే.హైదరాబాద్‌లో ఔటర్ రింగ్‌రోడ్డు, విమానాశ్రయం నాదేనంటాడు. చార్మినార్ కూడా తానే కట్టానని చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఎక్కడ ఏం జరిగినా అది తన ఘనతేనని గొప్పలు చెప్పుకోవడం ఆయనకు అలవాటు.

▲ నిజంగా చంద్రబాబు హైదరాబాద్ శిల్పే అయితే అక్కడ మీ పార్టీ పరిస్థితి ఏమిటి? అక్కడ ఎన్టీఆర్ భవన్, దానికి వాచ్‌మెన్ తప్ప ఏముంది మీ గొప్ప? 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన మీరు, మహానేత వైఎస్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయావు? అక్కడ ఖైరతాబాద్‌లో, ఇక్కడ తాడికొండలో తనను ఓడించారని నిన్న గర్వంగా చెప్పాడు. నిజంగా అభివృద్ధి చేసివుంటే ప్రజలు ఎందుకు ఓడించారు?

▲ ఇవాళ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా, రైతు భరోసా తదితర ఎన్నో పథకాలు, కార్యక్రమాల ద్వారా ప్రజారంజక పాలన సాగుతోంది. మూడేళ్లలోనే రూ.1.65 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు నేరుగా అందాయి. చంద్రబాబు హయాంలో రూ.3 లక్షల కోట్లు.. డీపీటీ అంటే దోచుకో.. పంచుకో.. తినుకో.. స్కీము ద్వారా తాను, తన దుష్టచతుష్టయం దోచుకు తిన్నారు.

ఆ దుస్థితి ఎందుకొచ్చింది బాబూ?

▲ తాను కుల రాజధాని కట్టలేదు అని చెప్పుకోవాల్సిన దుస్థితి చంద్రబాబుకు ఎందుకు వచ్చింది? హైవే పక్కన ప్రాంతాన్ని వదిలేసి 10 నుంచి 30 మీటర్లు తవ్వితే తప్ప పిల్లర్లు పడని ప్రకాశం బ్యారేజ్ ప్రాంతంలో ఎందుకు రాజధాని ప్రకటించాడు? అనే దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి.

▲ దేశంలోని టాప్ టెన్ నగరాల్లో విశాఖపట్నం ఒకటి. ఇక్కడ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఉండాలని ఈ ప్రాంత ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన మూడు రాజధానులపై కొత్త బిల్లును తీసుకువస్తాం. దీన్ని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు.

▲ ఓట్లు, సీట్లు లేని, పూటకో మాట మాట్లాడే పవన్ కల్యాణ్ లాంటి నాయకుల మాటలకు విలువ లేదు. పవన్ కల్యాణ్ కర్నూలు వెళ్లి ఏమన్నారు? కర్నూలే రాజధానిగా ఉండాలన్నాడు. బీజేపీ వాళ్లు కూడా రాయలసీమలో హైకోర్టు పెట్టాలని, పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని మేనిఫెస్టోలో పెట్టారు. ఈ రోజు యూ టర్న్ తీసుకుని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారు.

గ్రాఫిక్స్‌తో వంచించారు

- హైదరాబాద్ కట్టానంటూ రైతుల పొలాలు లాక్కున్నారు
- చంద్రబాబుపై వి.విజయసాయిరెడ్డి ధ్వజం



సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు గ్రాఫిక్స్‌తో అమరావతి రైతులను వంచించారని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వేణుంబాక విజయసాయిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైదరాబాద్‌ను తానే నిర్మించానంటూ రైతుల పొలాలు తీసుకుని మభ్య పెట్టారని ధ్వజమెత్తారు.

మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటి?

అమరావతిలో పెద్ద పెద్ద రోడ్లు, లే అవుట్లు పూర్తి చేస్తే ఒక ఎకరంలో కనీసం సగం పోతుంది. అంటే మొత్తం 32 వేల ఎకరాల్లో నికరంగా మిగిలేది 16 వేల ఎకరాలు మాత్రమే. అందులోనే రైతులకు 1,250 గజాల చొప్పున ప్లాట్లు ఇవ్వాల్సి ఉంది. అవన్నీ పోతే మిగిలేది ఆరు వేల ఎకరాలు మాత్రమే. దాంట్లో సింగపూర్ కంపెనీలతో పాటు పలు సంస్థలకు వందల ఎకరాల భూములు కేటాయించగా ప్రభుత్వానికి మూడు, నాలుగు వేల ఎకరాలే మిగులుతుంది. దాన్ని ఎకరం నాలుగైదు కోట్లకు అమ్మితే వచ్చేది ఎంత? అమరావతి కోసం రూ.2 లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయి? ఒకే చోట అంత డబ్బు పెడితే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటి?

అప్పుడు హైదరాబాద్ లేదా?

అమరావతిపై ఓ మాజీ జర్నలిస్టు రాసిన పుస్తకావిష్కరణ సందర్భంగా కావాలనుకుంటే తాను తిరుపతిలో రాజధాని ఏర్పాటు చేసేవాడినని చంద్రబాబు గొప్పలు చెప్పుకున్నారు. ఆ పుస్తకాన్ని టీడీపీ, దాని తోక పార్టీలు ఆవిష్కరించాయి. హైదరాబాద్‌ను చంద్రబాబు కట్టారా? ఆయన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి సీఎం అయినప్పుడు హైదరాబాద్ నగరం లేదా? చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కిర్లంపూడి నుంచి అమరావతికి పాదయాత్ర తలపెడితే అనుమతి ఇవ్వలేదు. చివరకు వైఎస్ జగన్ కూడా ఆనాడు కోర్టు నుంచి అనుమతి తీసుకోవాల్సి వచ్చింది.

బతికి.. గెలుద్దాం

- ఆత్మహత్య.. సమస్యకు పరిష్కారం కాదు
- క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలతో చేటు
- ఆలోచనా ధోరణి మార్చుకోవాలంటున్న మానసిక నిపుణులు
- నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం చోరగుడికి చెందిన జగదీష్(21) ఆటో నడిపి జీవనం సాగిస్తుంటాడు. భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రావడం లేదని మనస్తాపం చెంది.. ఈ నెల 3న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

కంకిపాడు మండలం గొడవర్రుకు చెందిన స్వర్ణకుమారికి 15 ఏళ్ల కిందట వివాహం కాగా, ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు. ఇటీవల భర్తతో ఏర్పడిన చిన్న వివాదానికి తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ నెల 5న పిల్లల్ని స్కూలుకు పంపి ఇంట్లో ఉరి వేసుకుంది. దీంతో ముగ్గురు ఆడపిల్లలు తల్లిలేని వారిగా మిగిలారు.



విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో..

సంవత్సరం	ఆత్మహత్యలు	ఆత్మహత్యాయత్నాలు
2019	852	21
2020	773	17
2021	846	34
2022	604	11

లబ్బీపేట(విజయవాడతూర్పు): కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో ఏదొక ప్రాంతంలో చిన్న చిన్న కారణాలతో ఒకరిద్దరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని నిత్యం వార్తల్లో చూస్తున్నాం. పంట ఎండిపోయి అప్పులపాలయ్యామని రైతులు, వ్యాపారంలో నష్టపోయామని వ్యాపారులు, చదువులో రాణించలేక విద్యార్థులు, కుటుంబ కలహాలతో యువ భార్యభర్తలు, తల్లిదండ్రులు తిట్టారని పిల్లలు, పైఅధికారులు తిట్టారని, కొలీగ్స్ ఎగతాళి చేశారని ఉద్యోగులు, ప్రేమ విఫలం వంటి కారణాలతో యువకులు జీవితాన్ని మధ్యలోనే ముగించేస్తున్నారు. ఇటీవల బెట్టింగ్స్ కారణంగా యువత సూసైడ్‌లకు పాల్పడుతుండగా, దీర్ఘకాలిక వ్యాధులతో మందులు వాడే వారు సైతం బలవన్మరణం చెందుతున్నారు. ప్రపంచంలో ప్రతి 40 సెకన్‌లకు ఒకరు ఆత్మహత్యకు పాల్పడుతుండగా, ప్రతి మూడు సెకన్‌లు ఒకరు ఆత్మహత్యాయత్నం చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆత్మహత్యలు లేని సమాజ నిర్మాణం కోసం ఏటా సెప్టెంబరు 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ముందుగా గుర్తించవచ్చు..

ఆత్మహత్య ఆలోచన చేసే వారిని ముందుగా గుర్తించవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారు ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండటం, ఉత్సాహం లేకుండా నిరాసక్తత కనబరచడం, వారి ప్రతిమాటలో కూడా చివరి సారిగా చెబుతున్నాను, రేపటి నుంచి మీతో మాట్లాడను.. 'నా సహాయం లేకుండా నీవు ఎలా జీవిస్తావు' అనే ధోరణిలో మాట్లాడతారు. ఏదో కోల్పోయినట్లుగా ఉండటం, సమాజానికి 'నేను భారమై పోయాను, ఇలా జీవించడం నాకు అవసరమా' అన్నట్లు ఆలోచన చేస్తుంటారు. సరిగ్గా తినకపోవడం, ఇష్టమైన వంటకాలు తినడం చేస్తుంటారని వైద్యుడు వివరిస్తున్నారు.

ఏం చేయాలంటే..

ఆత్మహత్య ఆలోచన చేస్తున్న వారిని గుర్తించి వారిలో ఆశను ప్రేరేపించాలి. జీవితంలో ఏదైనా సాధించగలమని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని, చావు పరిష్కారం కాదనే విషయాన్ని వారికి తెలియజేయాలి. ప్రతి విషయాన్ని పాజిటివ్‌గా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని కౌన్సెలింగ్ ఇవ్వాలి. అలాంటి వారిని ఒంటరిగా ఉండనివ్వకుండా, కుటుంబ సభ్యులు తోడుగా ఉంటూ, వారిలో మార్పునకు ప్రయత్నించాలి. వారు మానసికంగా కుంగిపోకుండా సమస్య నుంచి వారి ఆలోచనలను మళ్లించాలి. పాజిటివ్ ఆలోచనలు వచ్చేలా కృషి చేయాలి.

చిన్నతనం నుంచే..

చిన్నప్పటి నుంచే జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులను సమర్థంగా ఎదుర్కొనేలా అవగాహన కలిగించాలి. కష్టాలు ఎదురైనప్పుడు, వాటిని ఎలా పరిష్కరించుకోవాలో కూడా పిల్లలకు తెలియజేయాలి. ఒత్తిడిని అధిగమించడం, కుటుంబ సమస్యల పరిష్కారం, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని ఎలా అధిగమించాలో కూడా తెలియజేయాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందనే విషయంపై చిన్నప్పటి నుంచే అవగాహన కలిగించడం ద్వారా ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించవచ్చని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.

నేడు అవగాహన ర్యాలీ



మాట్లాడుతున్న మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై ప్రభాకర్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను సమర్థంగా ఎదుర్కోవడంలో అవగాహన పెంచుకోవడం ద్వారానే ఆత్మహత్యలను నివారించవచ్చని మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై. ప్రభాకర్ అన్నారు. మహాత్మాగాంధీరోడ్డులోని ఓ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విజయవాడలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానసిక వైద్యుల సంఘం, ఏపీ పోలీస్‌శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ర్యాలీ బెంజిసర్కిల్ నుంచి ఎంజీ రోడ్డులోని పోలీస పరేడ్ గ్రౌండ్స్ వరకూ కొనసాగుతుందన్నారు. ఈ ర్యాలీని రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభిస్తారని, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, అడిషనల్ డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్, నగర పోలీస్ కమిషనర్ టి.కె. రాణాలు పాల్గొననున్నట్లు తెలిపారు. సమావేశంలో మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జీవీఎస్ మూర్తి, ఉపాధ్యక్షుడు డాక్టర్ జేఎల్ నరసింహారావు, పూర్వ జాతీయ అధ్యక్షులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు ఆర్‌కే అయోధ్యలు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణపై ప్రణాళిక

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమగ్ర నైపుణ్య శిక్షణ ప్రణాళికను రూపొందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిస్ట్రిక్ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సంస్థలలో రంగాల వారీగా అవసరమైన ఉద్యోగాల వివరాలను విశ్లేషించాలన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి అవసరం ఉన్నవారిని గుర్తించి వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వివిధ పరిశ్రమలలో అవసరమైన ఉద్యోగ ఖాళీలు నిరుద్యోగ యువతతో భర్తీచేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో కమిటీ కన్వీనర్ డాక్టర్ పివి రమేష్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ పి. నరేష్ కుమార్, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లలోని ఇళ్లకు పోలవరం మట్టి..

జిల్లాలో జగనన్న లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్లలో నింపేందుకు పోలవరం ప్రాజెక్టు ప్రాంతం నుంచి మట్టిని తరలించే ఆలోచన చేస్తున్నామని, లేఅవుట్ల దగ్గర ప్రాంతాలలోని కొండ ప్రాంతాల నుంచి కూడా మట్టిని తరలించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మైనింగ్, హౌసింగ్, పోలవరం ప్రాజెక్టు ఇంజినీర్లతో మట్టిని తరలించే ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో పూడికకు సంబంధించి పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం మట్టిని తరలించేందుకు యోచిస్తున్నామని, ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో అనుమతులు కోరతామన్నారు. దీనిపై సంబంధిత శాసనసభ్యులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. తూర్పు గోదావరి జిల్లా పురుషోత్తమపట్నం ప్రాంతం నుంచి మట్టిని తరలించే విధంగా అధికారులు ఆలోచన చేయాలన్నారు. విజయవాడ మునిసిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు సూచనలు మేరకు లేఅవుట్ల దగ్గర ప్రాంతాల నుంచి కూడా మట్టిని తరలించే అంశాన్ని పరిశీలించాలన్నారు. సూరంపల్లి కొండ ప్రాంతం నుంచి సున్న జగనన్న లే అవుట్‌కు, జక్కంపూడి లేఅవుట్‌కు వెలగలేరు ప్రాంతం నుంచి తరలించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పోలవరం డివిజన్ ఈఈ కె. శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ శ్రీదేవి, హౌసింగ్ ఈఈ రవికాంత్, డీడీ మైన్స్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

హైవేల విస్తరణకు భూసేకరణ వేగవంతం చేయాలి

జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్



మాట్లాడుతున్న డీఆర్‌ఓ మోహన్‌కుమార్, చిత్రంలో జేసీ శ్రీవాస్ నుపూర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టుల పనులకు భూ సేకరణను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణపై శుక్రవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, తహశీల్దార్లు, భూ సేకరణ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో విస్తరించనున్న జాతీయ రహదార్లలోని గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రాజెక్టులను, విజయవాడ, గుడివాడ, భీమవరం, నరసాపురం రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి స్థల సేకరణ అంశంపై ప్రిలిమినరీ నోటిఫికేషన్, గొల్లపూడి, జక్కంపూడి రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణకు చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. విజయవాడ– భద్రాచలం రోడ్డు విస్తరణకు సంబంధించి, నేషనల్ హైవే 30కి విజయవాడ రూరల్ మండలంలో మూడు గ్రామాలు, రెడ్డిగూడెంలో ఒక గ్రామం. జి. కొండూరు మండలంలో 11 గ్రామాలలో చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా మండలాల తహశీల్దార్లు, భూ సేకరణ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు



కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కృష్ణా కలెక్టర్ రంజిత్‌బాషా

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. ఆయన చాంబర్‌లో లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ మాడిఫికేషన్‌కు సంబంధించిన అంశాలను అప్లై చేసిన వారి స్కానింగ్ సెంటర్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలన్నారు. ప్రతి నెల డేకాయ్ ఆపరేషన్లను, అనుమానిత స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో తొమ్మిది ప్రభుత్వ, 49 ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఈ స్కానింగ్ కేంద్రాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి చిన్నబాబు, ఎస్పీ పి.జాషువా, డీఎం అండ్‌హెచ్‌వో జి.గీతాబాయి, కార్పొరేటర్, ఎన్జీవో కాగిత జవహర్‌లాల్‌నెహ్రూ పాల్గొన్నారు.

'ఓపెన్' సేవలు సద్వినియోగం చేసుకోవాలి

అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎల్. విజయకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎల్‌వీకే

మధురానగర్(విజయవాడ సెంట్రల్): డాక్టర్ బీఆర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ సేవా విభాగ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎల్. విజయకృష్ణారెడ్డి సూచించారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో వర్సిటీ పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో 76 సెంటర్‌ల ద్వారా విద్యార్థులకు సేవలు అందిస్తున్నామన్నారు. డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారు డిగ్రీలో చేరేందుకు, మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసిన వారు పీజీ కోర్సులలో చేరవచ్చన్నారు.

పాత విద్యార్థులకు రీ అడ్మిషన్..

వివిధ కారణాల వల్ల సకాలంలో కోర్సు పూర్తిచేయలేకపోయిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తున్నామన్నారు. 1999 తర్వాత అడ్మిషన్ పొందిన డిగ్రీ విద్యార్థులు, 2005 సంవత్సరం తర్వాత పీజీ అడ్మిషన్ పొందిన పీజీ విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకునేందుకు రీ అడ్మిషన్ అవకాశం కల్పించామని తెలిపారు.

నేడు శిక్షణ శిబిరం..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ సేవా విభాగం సిబ్బందికి శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని విజయకృష్ణారెడ్డి తెలిపారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన అభ్యాసకుల సహాయ సేవావిభాగం సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రఘుపతి రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అజంతకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడినదాని కోసం కష్టపడాలి

- వారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పిలుపు



విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

చేబ్రోలు/గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు ఇష్టపడిన దానికోసం కష్టపడాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో, గుంటూరులో శుక్రవారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. విజ్ఞాన్ వర్సిటీలో.. 'నాయకత్వ లక్షణాల అభివృద్ధి' అనే అంశంపై వెంకయ్య నాయుడు ప్రసంగించారు. మంచి నాయకులుగా ఎదగాలనుకునే విద్యార్థులు క్రమశిక్షణ, గుణం, సామర్థ్యం, మంచి ప్రవర్తన వంటి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులందరూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులంతా నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. విజ్ఞాన్ వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన ఘనత ఒక్క వెంకయ్య నాయుడుకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా అమెజాన్‌లో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికై న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వెంకయ్య నాయుడు సన్మానించారు. అలాగే గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. గతంలో పత్రికలు, విద్య, వైద్యం తదితర విభాగాలు ఒక మిషన్ కోసం నడిచేవని.. ఇప్పుడు కమీషన్ కోసం నడుస్తున్నట్టుగా ఉన్నాయని విమర్శించారు. న్యాయవ్యవస్థలో తీర్పులు, వాదనలు మాతృభాషలో ఉండాలన్నారు. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల చేయాలని.. పరిపాలన తెలుగులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, బీజేపీ నేతలు కామినేని శ్రీనివాస్, కన్నా లక్ష్మీనారాయణ, పొగాకు బోర్డు చైర్మన్ యడ్లపాటి రఘునాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు సీహెచ్‌వోల కృతజ్ఞతలు

సాక్షి, అమరావతి: ఉన్నత విద్య అభ్యసించి మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్(ఎంఎల్‌హెచ్‌పీ)లుగా సేవలు అందిస్తున్న తమకు సరైన గుర్తింపునిస్తూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) హోదాను కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఏపీ ఎంఎల్‌హెచ్‌పీ/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎంసీఏ) శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సీఎం నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 8,300 మందికి పైగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లలో సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో సీహెచ్‌వోల పాత్ర కీలకంగా ఉంటోందన్నారు.

నేడు, రేపు పలు రైళ్లు రద్దు



రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ) : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో ట్రాక్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈ నెల 10, 11 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. కాకినాడ పోర్టు–విశాఖపట్నం (17267), విశాఖపట్నం–కాకినాడ పోర్టు(17268), కాకినాడ పోర్టు–విజయవాడ (17258), విజయవాడ–కాకినాడ పోర్టు(17257), విజయవాడ–గుంటూరు (07628), గుంటూరు–రేపల్లె (07786), రేపల్లె–తెనాలి (07873), తెనాలి–గుంటూరు(07282), గుంటూరు–విజయవాడ (07864), విజయవాడ–గుంటూరు (07464), గుంటూరు–విజయవాడ(07465), విజయవాడ–గూడూరు (07500), గూడూరు–విజయవాడ (07458) రైళ్లను ఈ నెల 10, 11 తేదీల్లో రద్దు చేశారు. సికింద్రాబాద్–మధిర (17202), మధిర–సికింద్రాబాద్(17201) రైళ్లను ఈ నెల 11న రద్దు చేశారు.

ఎంఎస్‌ఎంఈలను ప్రభుత్వం ఏటా ఆదుకుంటోంది

ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను(ఎంఎస్ఎంఈ) ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఏపీ చాంబర్స్ ప్రశంసించింది. వైఎస్ జగన్ ప్రభుత్వం పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఏటా సకాలంలో విడుదల చేయడం వల్ల.. కరోనాను తట్టుకొని పరిశ్రమలు నిలబడ్డాయని చెప్పింది. ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్ శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే రెండు సార్లు రాయితీలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. వచ్చే నెలలో మరో దఫా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి మాత్రమే రాయితీలివ్వగా.. ప్రస్తుత ప్రభుత్వం ఏటా రాయితీలిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. అలాగే విద్యుత్ చార్జీలను కూడా తగ్గించాలని కోరుతూ సీఎం జగన్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. త్వరలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై నంద్యాలలో సదస్సు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు(ఎలెక్ట్) పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు కోసం ఏజెంట్ల మాటలు నమ్మొద్దు



సాక్షి, అమరావతి: పాస్‌పోర్టు, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌లను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి డీఎస్ఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. పాస్‌పోర్టు గురించి ఏ విషయం అయినా నేరుగా సేవా కేంద్రం లేదా పాస్‌పోర్టు సేవా యాప్ ద్వారా తెలుసుకోవచ్చని, ఏజెంట్‌ల మాటలు నమ్మవద్దని సూచించారు. పాస్‌పోర్టు, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందడంలో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీఎస్) ఆధ్వర్యాన శుక్రవారం శ్రీనివాసరాజుతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్‌పోర్టు పొందడానికి జనన ధ్రువీకరణపత్రం, ప్రస్తుతం నివాసం ఉంటున్న చిరునామా ధ్రువీకరణపత్రం తప్పనిసరని తెలిపారు. పాస్‌పోర్టు పోగొట్టుకున్న వారు సంబంధిత పత్రాలతోపాటు ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ వెంకట్ ఎస్.మేడపాటి మాట్లాడుతూ మధ్యవర్తుల మాయమాటలు నమ్మి విజిటింగ్ వీసాల మీద పని కోసం విదేశాలకు వెళితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ఏపీఎన్ఆర్టీఎస్ సీఈవో దినేష్ కుమార్, డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్, హైదరాబాద్ నుంచి ప్రొటెక్టర్ ఆఫ్ ఇమ్మిగ్రంట్ అనిల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

అంతర్‌రాష్ట్ర బదిలీలకు సీఎం ఆమోదం

ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ వెంకటరామిరెడ్డి వెల్లడి

సాక్షి, అమరావతి: తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు, ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఉద్యోగుల బదిలీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కె.వెంకటరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ కోరుతున్న ఉద్యోగుల వివరాలు సేకరించాయని తెలిపారు. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయాలని 1,338 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు బదిలీ చేయాలని 1,804 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఈ వివరాలతో జీఏడీ రాష్ట్ర పునర్విభజన విభాగం పంపిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదించారని తెలిపారు. ఈ ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం కూడా అంగీకరిస్తే విధివిధానాలు రూపొందించి బదిలీల ప్రక్రియ చేపడతారని పేర్కొన్నారు. తెలంగాణకు బదిలీ కోరుకునే వారందరికీ ఏపీ ప్రభుత్వం ఎన్‌వోసీ ఇస్తుందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రికి ఆయన తమ ఫెడరేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు.

ఆర్సి.జి4.3068/2019 తేది : 08.09.2022

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం,పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ దాఖలా భూములను విస్తీర్ణము ఎ.5.5957 సెంట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, కసుమూరు బిట్-2 గ్రామ పరిధిలో వెంకటాచలం రోడ్డు జంక్షన్ నుండి ఓబులవారిపల్లి మధ్య నిర్మించ తలపెట్టబడిన 1/17 నుండి 93/45 బ్రాడ్ గేజ్ రైల్వే లైను నిర్మాణము కొరకు భూములు కావలెనని శ్రీ జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలో 15వ విభాగంను అనుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరముల విచారణ జరిపిన పిమ్మట శ్రీ జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింద రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను ప్రజాప్రయోజనములకై అనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, కసుమూరు బిట్-2 గ్రామ పరిధిలో వెంకటాచలం రోడ్డు జంక్షన్ నుండి ఓబులవారిపల్లి మధ్య నిర్మించ తలపెట్టబడిన 1/17 నుండి 93/45 బ్రాడ్ గేజ్ రైల్వే లైను నిర్మాణము కొరకు భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | మండలము: వెంకటాచలం | గ్రామము: కసుమూరు బిట్-2

వరుస నెం.	సర్వే నెం.	మొత్తము విస్తీర్ణము ఎ/సెంట్లు	భూసేకరణ కొరకు విస్తీర్ణము ఎ.	భూ స్వభావము	ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడములు వివరములు ఉన్నచో
1	618	1.85	0.02	పట్టా మాగాణి	ఎస్ మంజుల భర్త యం పద్మనాభం	ప్లాట్ నెం 124	ప్లాట్ నెం 137	ప్లాట్ నెం 126	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
2	618	1.85	0.029	పట్టా మాగాణి	మన్నసముద్రం సునీతా భర్త మహేంద్ర	ప్లాట్ నెం 125	ప్లాట్ నెం 136	ప్లాట్ నెం 127	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
3	618	1.85	0.037	పట్టా మాగాణి	మన్నసముద్రం సునీతా భర్త మహేంద్ర	ప్లాట్ నెం 126	ప్లాట్ నెం 135	ప్లాట్ నెం 128	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
4	618	1.85	0.0413	పట్టా మాగాణి	అవోపిశం వెంకటేషన్ ఆచారి తండ్రి భూపతి ఆచారి	ప్లాట్ నెం 134	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 132	ప్లాట్ నెం 129	ఖాళీ
5	618	1.85	0.0512	పట్టా మాగాణి	పినుగు రమేష్ తండ్రి రామ స్వామినాయుడు	ప్లాట్ నెం 217	రోడ్డు	ప్లాట్ నెం 219	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
6	618	1.85	0.0609	పట్టా మాగాణి	ఎస్ నారాయణ రాజు తండ్రి వెంకట రాజు	ప్లాట్ నెం 216	రోడ్డు	ప్లాట్ నెం 218	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
7	618	1.85	0.0388	పట్టా మాగాణి	Dr. భవనం బ్రహ్మారెడ్డి తండ్రి వీరారెడ్డి	ప్లాట్ నెం 214	ప్లాట్ నెం 216	ప్లాట్ నెం 190	ప్లాట్ నెం 120	ఖాళీ
8	618	1.85	0.0141	పట్టా మాగాణి	కీపూడి గిరిజ భర్త సమగిమ	ప్లాట్ నెం123	ప్లాట్ నెం 138	ప్లాట్ నెం125	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
9	618	1.85	0.0078	పట్టా మాగాణి	అరడి ప్రవీణ్ తండ్రి లేట్ ఎ. మిత్ర	ప్లాట్ నెం122	ప్లాట్ నెం 139	ప్లాట్ నెం124	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
10	618	1.85	0.0117	పట్టా మాగాణి	చింతల రమణయ్య తండ్రి రామయ్య	ప్లాట్ నెం 220	రోడ్డు	ప్లాట్ నెం 222	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
11	618	1.85	0.0413	పట్టా మాగాణి	అవోపిశం బాలాజి తండ్రి భూపతి ఆచారి	ప్లాట్ నెం 135	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 133	ప్లాట్ నెం 128	ఖాళీ
12	618	1.85	0.0289	పట్టా మాగాణి	అత్మ కూరు వెంకటేశ్వర్లు తండ్రి వెంకట సుబ్బయ్య	ప్లాట్ నెం 215	రోడ్డు	ప్లాట్ నెం 217	ప్లాట్ నెం 189	ఖాళీ
13	619	0.55	0.0413	పట్టా మాగాణి	కొండూరు రాజా తండ్రి గోవిందయ్య	ప్లాట్ నెం 46	ప్లాట్ నెం 57	ప్లాట్ నెం 48	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
14	619	0.55	0.0413	పట్టా మాగాణి	ఎస్ ఉమా డాటర్ ఆఫ్ సుధాకర్ ఎం	ప్లాట్ నెం 58	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 56	ప్లాట్ నెం 47	ఖాళీ
15	619	0.55	0.0413	పట్టా మాగాణి	సోము అనిత భర్త సోము రామచంద్రారెడ్డి	ప్లాట్ నెం 83	ప్లాట్ నెం 97	ప్లాట్ నెం 85	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
16	619	0.55	0.0331	పట్టా మాగాణి	బుజ్జి గారి రమేష్ తండ్రి మస్తానయ్య	ప్లాట్ నెం 84	ప్లాట్ నెం 96	ప్లాట్ నెం 86	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
17	619	0.55	0.0413	పట్టా మాగాణి	పిల్లి నవీన్ గౌతం తండ్రి లేట్ పీటర్ పాల్	ప్లాట్ నెం 97	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 95	ప్లాట్ నెం 85	ఖాళీ
18	619	0.55	0.0089	పట్టా మాగాణి	పునగాని కలువాయమ్మ తండ్రి కొండయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 97	ప్లాట్ నెం 83	ఖాళీ
19	619	0.55	0.0413	పట్టా మాగాణి	సోము అనిత భర్త సోము రామచంద్రారెడ్డి	ప్లాట్ నెం 98	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 96	ప్లాట్ నెం 84	ఖాళీ
20	619	0.55	0.01	పట్టా మాగాణి	ఖజానా వెంకటశేషయ్య తండ్రి బ్రహ్మయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 140	ప్లాట్ నెం 123	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
21	619	0.55	0.0146	పట్టా మాగాణి	అవుల గోవిందుస్వామి తండ్రి లేట్ గోవిందు	ప్లాట్ నెం 57	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 55	ప్లాట్ నెం 48	ఖాళీ
22	619	0.55	0.0207	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 57	ప్లాట్ నెం 46	ఖాళీ
23	619	0.55	0.03	పట్టా మాగాణి	అరడి ప్రవీణ్ తండ్రి మిత్ర	ప్లాట్ నెం 122	ప్లాట్ నెం 139	ప్లాట్ నెం 124	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
24	619	0.55	0.03	పట్టా మాగాణి	కీపూడి గిరిజ భర్త షణ్ముగమ్	ప్లాట్ నెం 123	ప్లాట్ నెం 138	ప్లాట్ నెం 125	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
25	619	0.55	0.01	పట్టా మాగాణి	యస్ మంజుల భర్త పద్మనాభన్	ప్లాట్ నెం 124	ప్లాట్ నెం 137	ప్లాట్ నెం 126	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
26	619	0.55	0.0252	పట్టా మాగాణి	శ్రీపాల్ రావల్ తండ్రి మంచాలజీ రావల్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 58	ప్లాట్ నెం 47	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
27	619	0.55	0.0135	పట్టా మాగాణి	పత్రి మస్తానయ్య తండ్రి పిచ్చయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 98	ప్లాట్ నెం 84	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
28	619	0.55	0.0036	పట్టా మాగాణి	ముళ్ళపూడి వెంకట నాగ బూషణం తండ్రి భాస్కర్ రావు	ప్లాట్ నెం 47	ప్లాట్ నెం 56	ప్లాట్ నెం 49	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
29	617 B	0.87	0.0309	పట్టా మాగాణి	ముళ్ళపూడి వెంకట నాగ బూషణం తండ్రి భాస్కర్ రావు	ప్లాట్ నెం47	ప్లాట్ నెం56	ప్లాట్ నెం49	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
30	609/1	0.17	0.0169	పట్టా మాగాణి	బి. యస్. హరికృష్ణ తండ్రి శ్రీనివాసులు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 20 రు స్థలం	ప్లాట్ నెం 15ఎ రు స్థలం	25 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
31	609/1	0.17	0.0135	పట్టా మాగాణి	తోండమనాడు తిరుమల ఆచారి తండ్రి పుల్లయ్య ఆచారి	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 19	ప్లాట్ నెం 15	ఖాళీ
32	616 D	3.17	0.041	పట్టా మాగాణి	పేరంబట్టు ప్రేమ లత భర్త మృత్యుంజయ	ప్లాట్ నెం169	ప్లాట్ నెం174	ప్లాట్ నెం171	లేఅవుట్ రోడ్డు	ఖాళీ
33	616 D	3.17	0.029	పట్టా మాగాణి	పిన్నింటి సీత భర్త సూర్యనారాయణ	ప్లాట్ నెం133	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం131	ప్లాట్ నెం130	ఖాళీ
34	616 D	3.17	0.043	పట్టా మాగాణి	వివరం వేణుగోపాల్ తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం92	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణ పట్నం రైల్వే లైన్	ప్లాట్ నెం90	ఖాళీ
35	616 D	3.17	0.026	పట్టా మాగాణి	వేమూరు వెంకట శేషయ్య తండ్రి రాఘవులు	ప్లాట్ నెం 89	ప్లాట్ నెం91	కృష్ణ పట్నం రైల్వే లైన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
36	616 D	3.17	0.005	పట్టా మాగాణి	షేక్ ఇలియాజ్ తండ్రి బాషా	ప్లాట్ నెం 222	రోడ్డు	ప్లాట్ నెం 224	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
37	616 D	3.17	0.013	పట్టా మాగాణి	గొలగమూడి నారాయణ రావు తండ్రి పొందయ్య	ప్లాట్ నెం221	Existing road	ప్లాట్ నెం223	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
38	616 D	3.17	0.011	పట్టా మాగాణి	చింతల రమణయ్య తండ్రి రామయ్య	ప్లాట్ నెం220	రోడ్డు	ప్లాట్ నెం222	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
39	616 D	3.17	0.041	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	ప్లాట్ నెం175	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం173	ప్లాట్ నెం170	ఖాళీ
40	616 D	3.17	0.041	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	ప్లాట్ నెం174	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం172	ప్లాట్ నెం171	ఖాళీ
41	616 D	3.17	0.047	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	ప్లాట్ నెం173	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణపట్నం రైల్వే లైన్	ప్లాట్ నెం171	ఖాళీ
42	616/D	3.17	0.053	పట్టా మాగాణి	వివరం శ్రీకాంత్ బాబు తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం 132	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణ పట్నం రైల్వే లైన్	ప్లాట్ నెం 130	ఖాళీ
43	616/D	3.17	0.066	పట్టా మాగాణి	వివరం శ్రీకాంత్ బాబు తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం 129	ప్లాట్ నెం131, 132	కృష్ణ పట్నం రైల్వే లైన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
44	616/D	3.17	0.059	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	ప్లాట్ నెం175	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం17 3	ప్లాట్ నెం17 0	ఖాళీ
45	617 B	0.87	0.021	పట్టా మాగాణి	అవోపిశం సులోచనమ్మ భర్త భూపతి ఆచారి	ప్లాట్ నెం 48	ప్లాట్ నెం 55	ప్లాట్ నెం 50	లేబెల్ రోడ్డు	ఖాళీ
46	617 B	0.87	0.021	పట్టా మాగాణి	కోట శ్రీనివాసులు తండ్రి రామయ్య	ప్లాట్ నెం 49	ప్లాట్ నెం 54	ప్లాట్ నెం 51	లేబెల్ రోడ్డు	ఖాళీ
47	617 B	0.36	0.021	పట్టా మాగాణి	వివరం వేణుగోపాల్ తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం50	ప్లాట్ నెం53,52	కృష్ణ పట్నం రైల్వే లైన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
48	617 B	0.87	0.041	పట్టా మాగాణి	కోట శ్రీనివాసులు తండ్రి సుబ్బయ్య	ప్లాట్ నెం93	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 91	ప్లాట్ నెం 89	ఖాళీ
49	617 B	0.87	0.041	పట్టా మాగాణి	కె.తిరుపాలు	ప్లాట్ నెం94	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 92	ప్లాట్ నెం 88	ఖాళీ
50	617 B	0.87	0.041	పట్టా మాగాణి	ఎస్.రాము	ప్లాట్ నెం95	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 93	ప్లాట్ నెం 87	ఖాళీ
51	617A	0.36	0.01	పట్టా మాగాణి	కలిచేటి చెంచు రామయ్య తండ్రి చెంచయ్య	ప్లాట్ నెం19	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం17 లోని మిగిలిన స్థలం	ఇతరుల భూమి	ఖాళీ
52	617A	0.36	0.021	పట్టా మాగాణి	పంపత్తుల వరుఫెసే జోస్ తండ్రి వరుఫెసే	ఇతరులకు విక్రయించిన సెంటుముల స్థలం	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం16	మా తాలూకా భూమి	ఖాళీ
53	617A	0.36	0.043	పట్టా మాగాణి	అర్కాట్ శాంతి భర్త మని కుమార్	ప్లాట్ నెం17	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణ పట్నం రైల్వే లైన్	మా తాలూకా భూమి	ఖాళీ
54	617A	0.36	0.02	పట్టా మాగాణి	అవోపిశం సులోచనమ్మ భర్త భూపతి ఆచారి	ప్లాట్ నెం48	ప్లాట్ నెం55	ప్లాట్ నెం50	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
55	617A	0.36	0.02	పట్టా మాగాణి	కోట శ్రీనివాసులు తండ్రి రామయ్య	ప్లాట్ నెం49	ప్లాట్ నెం54	ప్లాట్ నెం51	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
56	617A	0.87	0.031	పట్టా మాగాణి	వివరం వేణుగోపాల్ తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం50	ప్లాట్ నెం 53,52	కృష్ణ పట్నం రైల్వే లైన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
57	617A,	0.36	0.007	పట్టా మాగాణి	ముళ్ళపూడి వెంకట నాగ బూషణం తండ్రి భాస్కర్ రావు	ప్లాట్ నెం47	ప్లాట్ నెం56	ప్లాట్ నెం49	లేబెల్ రోడ్డు	ఖాళీ
58	617B	0.87	0.041	పట్టా మాగాణి	రావినా పద్మ భర్త కొండల రావు	ప్లాట్ నెం54	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం52	ప్లాట్ నెం51	ఖాళీ
59	617B	0.87	0.041	పట్టా మాగాణి	సైనం పురం దేవి వెంకట మలకొండ ప్రసాద్ తండ్రి సాంబయ్య	ప్లాట్ నెం55	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం53	ప్లాట్ నెం50	ఖాళీ
60	617B	0.87	0.041	పట్టా మాగాణి	గుర్రం మనోజ్ కుమార్ తండ్రి కృష్ణ రావు	ప్లాట్ నెం56	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం54	ప్లాట్ నెం49	ఖాళీ
61	617B	0.87	0.041	పట్టా మాగాణి	పులివర్తి వెంకటేశ్వర్లు తండ్రి వెంకటయ్య	ప్లాట్ నెం85	ప్లాట్ నెం95	ప్లాట్ నెం87	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
62	617B	0.87	0.041	పట్టా మాగాణి	ఎ.ప్రదీప్	ప్లాట్ నెం 86	ప్లాట్ నెం 94	ప్లాట్ నెం 88	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
63	617B	0.87	0.041	పట్టా మాగాణి	చిత్రకవి విజయ్ కుమార్ తండ్రి శ్రీనివాస చార్యులు	ప్లాట్ నెం 96	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 94	ప్లాట్ నెం 86	ఖాళీ
64	617B	0.87	0.03	పట్టా మాగాణి	వేమూరు వేంకట శేషయ్య తండ్రి రాఘవులు	ప్లాట్ నెం 53	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణపట్నం రైల్వే లైన్	ప్లాట్ నెం 51	ఖాళీ
65	617B	0.87	0.026	పట్టా మాగాణి	అవుల గోవింద స్వామి తండ్రి గోవిందు	ప్లాట్ నెం 57	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 55	ప్లాట్ నెం 48	ఖాళీ
66	617B	0.87	0.011	పట్టా మాగాణి	ఎస్ మంజుల భర్త యం పద్మనాభం	ప్లాట్ నెం 124	ప్లాట్ నెం 137	ప్లాట్ నెం 126	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
67	617B	0.87	0.041	పట్టా మాగాణి	రల్లా రాఘవ రెడ్డి తండ్రి రమణా రెడ్డి	ప్లాట్ నెం 87	ప్లాట్ నెం 93	ప్లాట్ నెం 89	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
68	617B	0.87	0.041	పట్టా మాగాణి	వివరం వేణు గోపాల్ తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం 88	ప్లాట్ నెం 92	ప్లాట్ నెం 90	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
69	617B	0.87	0.038	పట్టా మాగాణి	ముళ్ళపూడి వెంకట నాగ బూషణం తండ్రి భాస్కర్ రావు	ప్లాట్ నెం 47	ప్లాట్ నెం 56	ప్లాట్ నెం 49	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
70	617B	0.87	0.022	పట్టా మాగాణి	వివరం వేణు గోపాల్ తండ్రి పెంచలయ్య	ప్లాట్ నెం 92	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	కృష్ణ పట్నం రైల్వే లైన్	ప్లాట్ నెం 90	ఖాళీ
71	617B	0.87	0.009	పట్టా మాగాణి	వేమూరు వేంకట శేషయ్య తండ్రి రాఘవులు	ప్లాట్ నెం 89	ప్లాట్ నెం 91	కృష్ణ పట్నం రైల్వే లైన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
72	617B	0.87	0.012	పట్టా మాగాణి	మన్నసముద్రం సునీతా భర్త మహేంద్ర	ప్లాట్ నెం 125	ప్లాట్ నెం 136	ప్లాట్ నెం 127	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
73	617B	0.87	0.004	పట్టా మాగాణి	మన్నసముద్రం సునీతా భర్త మహేంద్ర	ప్లాట్ నెం 126	ప్లాట్ నెం 135	ప్లాట్ నెం 128	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
74	618	1.85	0.0413	పట్టా మాగాణి	మన్నెపల్లి శైలజ భర్త శివ కుమార్	ప్లాట్ నెం 137	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 135	ప్లాట్ నెం 126	ఖాళీ
75	618	1.85	0.0413	పట్టా మాగాణి	సీతేపల్లి శ్రీ వెంకట దుర్గా పవన్ కుమార్ తండ్రి లక్ష్మణ్ రావు	ప్లాట్ నెం 138	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 136	ప్లాట్ నెం 125	ఖాళీ
76	618	1.85	0.0413	పట్టా మాగాణి	నందన వనం సుజని కనకన్ దుర్గా భర్త విశ్వనాథ్	ప్లాట్ నెం 139	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 137	ప్లాట్ నెం 124	ఖాళీ
77	618	1.85	0.0413	పట్టా మాగాణి	అవోపిశం లక్ష్మి నారాయణన్ తండ్రి భూపతి ఆచారి	ప్లాట్ నెం 127	ప్లాట్ నెం 134	ప్లాట్ నెం 129	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
78	618	1.85	0.0413	పట్టా మాగాణి	అవోపిశం సులోచనమ్మ భర్త భూపతి ఆచారి	ప్లాట్ నెం 128	ప్లాట్ నెం 133	ప్లాట్ నెం 130	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
79	618	1.85	0.0413	పట్టా మాగాణి	యినుగురి సుమన్ కుమార్ తండ్రి శేషగిరి రావు	ప్లాట్ నెం 162	ప్లాట్ నెం 181	ప్లాట్ నెం 164	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
80	618	1.85	0.0413	పట్టా మాగాణి	పేరంబట్టు వెంకట బాల్జీ తండ్రి హరికృష్ణ రామలింగం	ప్లాట్ నెం 163	ప్లాట్ నెం 180	ప్లాట్ నెం 165	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
81	618	1.85	0.0413	పట్టా మాగాణి	పేరంబట్టు వెంకట బాల్జీ తండ్రి హరి కృష్ణ రామలింగం	ప్లాట్ నెం 164	ప్లాట్ నెం 179	ప్లాట్ నెం 166	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
82	618	1.85	0.0413	పట్టా మాగాణి	ఈ రమేష్ తండ్రి కెటి రాజన్	ప్లాట్ నెం 165	ప్లాట్ నెం 178	ప్లాట్ నెం 167	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
83	618	1.85	0.0413	పట్టా మాగాణి	ఈ రమేష్ తండ్రి కెటి రాజన్	ప్లాట్ నెం 166	ప్లాట్ నెం 177	ప్లాట్ నెం 168	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
84	618	1.85	0.0413	పట్టా మాగాణి	ఆట చంద్ర శేకర్ తండ్రి రమణయ్య	ప్లాట్ నెం 167	ప్లాట్ నెం 176	ప్లాట్ నెం 169	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
85	618	1.85	0.0382	పట్టా మాగాణి	నందనవనం నాగేశ్వరి భర్త చలపతి	ప్లాట్ నెం 140	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 138	ప్లాట్ నెం 123	ఖాళీ
86	618	1.85	0.007	పట్టా మాగాణి	పైడిమర్రి శ్రీ రంగనాథ్ తండ్రి రమణయ్య	ప్లాట్ నెం 183	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 181	ప్లాట్ నెం 162	ఖాళీ
87	618	1.85	0.028	పట్టా మాగాణి	కాగోలను జగన్నాథం తండ్రి సుబ్బరామయ్య	ప్లాట్ నెం 192	ప్లాట్ నెం 214	ప్లాట్ నెం 190	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
88	618	1.85	0.0413	పట్టా మాగాణి	షేక్ అభీరబేగమ్ భర్త సంధాని బాషా	ప్లాట్ నెం 176	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 174	ప్లాట్ నెం 169	ఖాళీ
89	618	1.85	0.0413	పట్టా మాగాణి	చెక్కేట్ అంజూన్ సింగ్ తండ్రి కిషన్ సింగ్	ప్లాట్ నెం 177	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 175	ప్లాట్ నెం 168	ఖాళీ
90	618	1.85	0.0413	పట్టా మాగాణి	పి జయలక్ష్మి భర్త ఫలాని	ప్లాట్ నెం 178	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 176	ప్లాట్ నెం 167	ఖాళీ
91	618	1.85	0.0413	పట్టా మాగాణి	పి జయలక్ష్మి భర్త ఫలాని	ప్లాట్ నెం 179	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 177	ప్లాట్ నెం 166	ఖాళీ
92	618	1.85	0.0413	పట్టా మాగాణి	పేరంబట్టు వెంకట బాల్జీ తండ్రి హరికృష్ణ రామలింగం	ప్లాట్ నెం 180	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 178	ప్లాట్ నెం 165	ఖాళీ
93	618	1.85	0.0413	పట్టా మాగాణి	పేరంబట్టు వెంకట బాల్జీ తండ్రి హరికృష్ణ రామలింగం	ప్లాట్ నెం 181	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 179	ప్లాట్ నెం 164	ఖాళీ
94	618	1.85	0.0413	పట్టా మాగాణి	చిన్న రాధా కృష్ణ తండ్రి సుబ్బయ్య	ప్లాట్ నెం 182	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 180	ప్లాట్ నెం 163	ఖాళీ
95	618	1.85	0.0413	పట్టా మాగాణి	గుర్రం మనోజ్ కుమార్ తండ్రి కృష్ణ రావు	ప్లాట్ నెం 190	ప్లాట్ నెం 216	ప్లాట్ నెం 217	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
96	618	1.85	0.0413	పట్టా మాగాణి	DR. భవనం బ్రహ్మారెడ్డి తండ్రి వీరారెడ్డి	ప్లాట్ నెం 191	ప్లాట్ నెం 215	ప్లాట్ నెం 189	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
97	618	1.85	0.03	పట్టా మాగాణి	ఆటా నాగలక్ష్మి తండ్రి మణి	ప్లాట్ నెం 168	ప్లాట్ నెం 175	ప్లాట్ నెం 170	31 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
98	618	1.85	0.0416	పట్టా మాగాణి	కొండూరు మాధవ తండ్రి తిరుపతయ్య	ప్లాట్ నెం 218	రోడ్డు	ప్లాట్ నెం 220	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
99	618	1.85	0.032	పట్టా మాగాణి	కె.శారద	ప్లాట్ నెం 219	రోడ్డు	ప్లాట్ నెం 221	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
100	618	1.85	0.0413	పట్టా మాగాణి	కె. విజయ కుమార్ ఆచారి తండ్రి రాఘవ ఆచారి	ప్లాట్ నెం 136	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 134	ప్లాట్ నెం 127	ఖాళీ
101	618	1.85	0.0193	పట్టా మాగాణి	టి. సుమన్	ప్లాట్ నెం 161	ప్లాట్ నెం 182	ప్లాట్ నెం 163	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	

తరువాయి భాగం 12వ పేజీలో...

...11వ పేజీ తరువాయి

102	620/1	0.76	0.016	పట్టా మాగాణి	శ్రీపాల్ రావుల తండ్రి మంచలాల్లజ రావుల	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 58	ప్లాట్ నెం 47	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
103	620/1	0.76	0.0205	పట్టా మాగాణి	అర్యాట్ శాంతి భర్త మణికుమార్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 57	ప్లాట్ నెం 46	ఖాళీ
104	620/1	0.76	0.0112	పట్టా మాగాణి	బైసాని దాని యశోద రాణి భర్త జ్యోతి ప్రసాద్	ప్లాట్ నెం 60	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 45	ఖాళీ
105	620/1	0.76	0.0371	పట్టా మాగాణి	అయితా కావ్య గౌడ్ తండ్రి మల్లికార్జున గౌడ్	ప్లాట్ నెం 81	ప్లాట్ నెం 99	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
106	620/1	0.76	0.0277	పట్టా మాగాణి	పత్రి మస్తానయ్య తండ్రి పిచ్చయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 98	ప్లాట్ నెం 84	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
107	620/1	0.76	0.0413	పట్టా మాగాణి	సంక్రాంతి సుభాషిని భర్త కే వేరీ వరప్రసాద్	ప్లాట్ నెం 100	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 82	ఖాళీ
108	620/1	0.76	0.0413	పట్టా మాగాణి	అక్కచ్చికుప్పం ఆనంద్ తండ్రి గోపాలయ్య	ప్లాట్ నెం 120	ప్లాట్ నెం 141	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
109	620/1	0.76	0.0098	పట్టా మాగాణి	ఎ. సంపత్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 57	ప్లాట్ నెం 46	ఖాళీ
110	620/1	0.76	0.0285	పట్టా మాగాణి	కె.వెంకట శేషయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 140	ప్లాట్ నెం 123	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
111	620/1	0.76	0.0322	పట్టా మాగాణి	పి. కలువాయమ్మ	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 97	ప్లాట్ నెం 83	ఖాళీ
112	620/2	0.54	0.039	పట్టా మాగాణి	అర్యాట్ ఉషారాణి భర్త శ్రీనివాసులు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 139	ప్లాట్ నెం 122	ఖాళీ
113	620/2	0.54	0.0219	పట్టా మాగాణి	తులసి సుమన్ తండ్రి సుధాకర్ రావు	ప్లాట్ నెం 161	ప్లాట్ నెం 182	ప్లాట్ నెం 163	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
114	620/2	0.54	0.0413	పట్టా మాగాణి	జె.సెంథిల్ కుమార్ తండ్రి జగన్నాథన్	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 183	ప్లాట్ నెం 162	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
115	620/2	0.54	0.034	పట్టా మాగాణి	కోదూరు రాజేంద్ర కుమార్ చౌదరి తండ్రి కోదూరు చిన సుబ్రహ్మణ్యం	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 212	ప్లాట్ నెం 192	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
116	620/2	0.54	0.0413	పట్టా మాగాణి	కోదూరు కృష్ణ వేణమ్మ భర్త కోదూరు చినసుబ్రహ్మణ్యం	ప్లాట్ నెం 193	ప్లాట్ నెం 213	ప్లాట్ నెం 191	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
117	620/2	0.54	0.0413	పట్టా మాగాణి	అర్యాట్ ఉషారాణి భర్త శ్రీ నివాసులు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 182	ప్లాట్ నెం 161	ఖాళీ
118	620/2	0.54	0.0539	పట్టా మాగాణి	బొమ్మిశెట్టి సుధాకర్ తండ్రి బి. వెంకట సుబ్బారావు	ప్లాట్ నెం 214	రోడ్డు	ప్లాట్ నెం 212	ప్లాట్ నెం 192	ఖాళీ
119	620/2	0.54	0.034	పట్టా మాగాణి	పైడిమర్రి శ్రీ రంగనాథ్ తండ్రి రమణయ్య	ప్లాట్ నెం 183	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 181	ప్లాట్ నెం 162	ఖాళీ
120	620/2	0.54	0.003	పట్టా మాగాణి	నందనవనం నాగేశ్వరి భర్త చలపతి రావు	ప్లాట్ నెం 140	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 138	ప్లాట్ నెం 123	ఖాళీ
121	620/2	0.54	0.0286	పట్టా మాగాణి	కాగొలను జగన్నాధం తండ్రి సుబ్బారామయ్య	ప్లాట్ నెం 213	రోడ్డు	ప్లాట్ నెం 215	ప్లాట్ నెం 191	ఖాళీ
122	620/2	0.54	0.0123	పట్టా మాగాణి	కాగొలను జగన్నాధం తండ్రి సుబ్బారామయ్య	ప్లాట్ నెం 192	ప్లాట్ నెం 214	ప్లాట్ నెం 190	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
123	620/2	0.54	0.024	పట్టా మాగాణి	అంజనేయులు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 212	ప్లాట్ నెం192	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
124	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	తిరుమూరు పుష్పమ్మ భర్త ప్రభాకర్	ప్లాట్ నెం 197	ప్లాట్ నెం 209	ప్లాట్ నెం 195	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
125	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	అంతటి రఘురాం తండ్రి రాగయ్య	ప్లాట్ నెం 198	ప్లాట్ నెం 208	ప్లాట్ నెం 196	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
126	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	చుండి శ్రీనివాసులు రెడ్డి తండ్రి చెన్నకృష్ణారెడ్డి	ప్లాట్ నెం 145	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 143	ప్లాట్ నెం 118	ఖాళీ
127	620/3	2.65	0.0247	పట్టా మాగాణి	అర్యాట్ నటరాజన్ తండ్రి అంజనేయన్	ప్లాట్ నెం 144	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 142	ప్లాట్ నెం 119	ఖాళీ
128	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	కొండూరు పోలిరెడ్డి తండ్రి పోలయ్య	ప్లాట్ నెం 188-A	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 187	ప్లాట్ నెం 157-B	ఖాళీ
129	620/3	2.65	0.0239	పట్టా మాగాణి	ఏ నటరాజన్ తండ్రి కె అంజనేయం	ప్లాట్ నెం 118	ప్లాట్ నెం 143	ప్లాట్ నెం 120	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
130	620/3	2.65	0.0383	పట్టా మాగాణి	అర్యాట్ సంబంధం తండ్రి కే అంజనేయం	ప్లాట్ నెం 143	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 141	ప్లాట్ నెం 120	ఖాళీ
131	620/3	2.65	0.0183	పట్టా మాగాణి	అక్కచ్చికుప్పం ఆనంద్ తండ్రి గోపాల్	ప్లాట్ నెం 142	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 121	ఖాళీ
132	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	కుబేర్ దారి దొరస్వామి తండ్రి కుబేర్ దారి	ప్లాట్ నెం 159	ప్లాట్ నెం 184	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
133	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	వలంచర్ల శ్యామల భర్త వలంచర్ల ప్రసాదు	ప్లాట్ నెం 158	ప్లాట్ నెం 185	ప్లాట్ నెం 160	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
134	620/3	2.65	0.0387	పట్టా మాగాణి	కొండా వాసవి భర్త శ్రీ నివాసులు	ప్లాట్ నెం 157A	ప్లాట్ నెం 188	ప్లాట్ నెం 157C	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
135	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	పాలూరి హరిత కుమారి భర్త శ్రీ నివాసరావు	ప్లాట్ నెం 200	ప్లాట్ నెం 206	ప్లాట్ నెం 198	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
136	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	సోమ రామచంద్రారెడ్డి తండ్రి పిచ్చి రెడ్డి	ప్లాట్ నెం 199	ప్లాట్ నెం 207	ప్లాట్ నెం 197	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
137	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	డా॥ పత్రి మధుసూదనరావు తండ్రి లేట్ పత్రి వెంకటేశ్వర్లు	ప్లాట్ నెం 196	ప్లాట్ నెం 210	ప్లాట్ నెం 194	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
138	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	నాగరాజ్ లత భర్త పి. నాగరాజ్	ప్లాట్ నెం 195	ప్లాట్ నెం 211	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
139	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	కొండూరు పోలిరెడ్డి తండ్రి పోలయ్య	ప్లాట్ నెం 188-A	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 187	ప్లాట్ నెం 157-B	ఖాళీ
140	620/3	2.65	0.0353	పట్టా మాగాణి	కొండా వాసవి భర్త శ్రీ నివాసులు	ప్లాట్ నెం 188-B	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 188	ప్లాట్ నెం 157-A	ఖాళీ
141	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	Dr. వేలూరి వెంకట లక్ష్మీ శ్రీవిద్య Dr.వల్లూరి సైలేంద్ర	ప్లాట్ నెం 188	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 186	ప్లాట్ నెం 157-C	ఖాళీ
142	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	ఈదల రూపాదేవి తండ్రి రామమల్లారెడ్డి	ప్లాట్ నెం 187	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 185	ప్లాట్ నెం 158	ఖాళీ
143	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	వలంచర్ల శ్యామల భర్త వలంచర్ల ప్రసాదు	ప్లాట్ నెం 186	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 184	ప్లాట్ నెం 159	ఖాళీ
144	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	గండికోట కృష్ణసింగ్ తండ్రి లేట్ బహదూర్ సింగ్	ప్లాట్ నెం 185	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 160	ఖాళీ
145	620/3	2.65	0.0685	పట్టా మాగాణి	చిత్రకాని హేమనిర్మల భర్త విజయకుమార్	ప్లాట్ నెం 207	60 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 209	ప్లాట్ నెం 197	ఖాళీ
146	620/3	2.65	0.07	పట్టా మాగాణి	లక్ష్మీ పోగు విజయకుమార్ తండ్రి ఎలీషా	ప్లాట్ నెం 206	60 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 208	ప్లాట్ నెం 198	ఖాళీ
147	620/3	2.65	0.0728	పట్టా మాగాణి	అములూరు నిరంజన్ కుమార్ తండ్రి ప్రభాకరరావు	ప్లాట్ నెం 205	రోడ్డు	ప్లాట్ నెం 207	ప్లాట్ నెం 199	ఖాళీ
148	620/3	2.65	0.0748	పట్టా మాగాణి	పన్నీరు సెల్వం తండ్రి మురగేశన్	ప్లాట్ నెం 204	రోడ్డు	ప్లాట్ నెం 206	ప్లాట్ నెం 200	ఖాళీ
149	620/3	2.65	0.0767	పట్టా మాగాణి	వి రఘు రామన్ మరియు కల్పనా రఘురామన్	ప్లాట్ నెం 203	రోడ్డు	ప్లాట్ నెం 205-200	ప్లాట్ నెం 201	ఖాళీ
150	620/3	2.65	0.0586	పట్టా మాగాణి	తోట లక్ష్మీ భర్త రాజయ్య	ఇతరుల భూమి	రోడ్డు	ప్లాట్ నెం 201-204	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
151	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	తోట లక్ష్మీ భర్త రాజయ్య	ఇతరుల భూమి	రోడ్డు	ప్లాట్ నెం 201-204	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
152	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	కొండూరు కామయ్య & రాంబాబు తండ్రి వెంకటేశ్వర్లు	ప్లాట్ నెం 202	ప్లాట్ నెం 204	ప్లాట్ నెం 200	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
153	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	వి రవికాంత్ మరియు వర్షిని	ప్లాట్ నెం 201,204	ప్లాట్ నెం 205	ప్లాట్ నెం 199,206	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
154	620/3	2.65	0.0267	పట్టా మాగాణి	ఇరిగినేని అంజనేయులు తండ్రి ఇరిగినేని తిరుపతయ్య	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	రోడ్డు	ప్లాట్ నెం 213	ప్లాట్ నెం 193	ఖాళీ
155	620/3	2.65	0.062	పట్టా మాగాణి	అడపాల సాల్మన్ రాజప్రియ తండ్రి ప్రభాకర్ రావు	ప్లాట్ నెం 210	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 194	ఖాళీ
156	620/3	2.65	0.0664	పట్టా మాగాణి	అడపాల సాల్మన్ రాజప్రియ తండ్రి ప్రభాకర్ రావు	ప్లాట్ నెం 209	ప్లాట్ నెం 211	రోడ్డు	ప్లాట్ నెం 195	ఖాళీ
157	620/3	2.65	0.0664	పట్టా మాగాణి	వగిడి జయంతి భర్త వగిడి ఆల్విస్ సామ్యూల్ దేవదాసు	ప్లాట్ నెం 208	రోడ్డు	ప్లాట్ నెం 210	ప్లాట్ నెం 196	ఖాళీ
158	620/3	2.65	0.0056	పట్టా మాగాణి	కొండా వాసవి భర్త శ్రీనివాసులు	ప్లాట్ నెం 157	ప్లాట్ నెం157B	ప్లాట్ నెం 188A	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
159	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	సి.హెచ్.శ్యామలా	ప్లాట్ నెం 158	ప్లాట్ నెం 185	ప్లాట్ నెం160	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
160	620/3	2.65	0.0413	పట్టా మాగాణి	ఆర్. సుందరయ్య	ప్లాట్ నెం 156	ప్లాట్ నెం 188B	ప్లాట్ నెం157A	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
161	620/3	2.65	0.014	పట్టా మాగాణి	కొండా వాసవి భర్త శ్రీనివాసులు	ప్లాట్ నెం 157	ప్లాట్ నెం 157B	ప్లాట్ నెం 188A	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
162	620/3	2.65	0.0317	పట్టా మాగాణి	ఎ.సంపత్	ప్లాట్ నెం 119	ప్లాట్ నెం 143	ప్లాట్ నెం 120	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
163	620/3	2.65	0.007	పట్టా మాగాణి	కోదూరు రాజేంద్ర కుమార్ చౌదరి తండ్రి కోదూరు చిన సుబ్రహ్మణ్యం	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 212	ప్లాట్ నెం 192	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
164	620/6	0.76	0.012	పట్టా మాగాణి	కోరమట్ల పార్థ కుమార్ తండ్రి నారాయణ	ప్లాట్ నెం 101	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 99	ప్లాట్ నెం 81	ఖాళీ
165	620/6	0.76	0.008	పట్టా మాగాణి	చిట్టి బిందు మాధవి భర్త అజయ్ బాబు	ప్లాట్ నెం 80	ప్లాట్ నెం.82	ప్లాట్ నెం 100	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ఖాళీ
166	620-1	0.76	0.0028	పట్టా మాగాణి	అర్యాట్ సంబంధం తండ్రి అంజనేయం	ప్లాట్ నెం 143	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 141	ప్లాట్ నెం 120	ఖాళీ
167	620-1	0.76	0.0015	పట్టా మాగాణి	అర్యాట్ ఉషా రాణి భర్త శ్రీనివాసులు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 139	ప్లాట్ నెం 132	ఖాళీ
168	620-1	0.76	0.0175	పట్టా మాగాణి	అక్కచ్చికుప్పం ఆనంద్ భర్త గోపాల్	ప్లాట్ నెం 142	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం 121	ఖాళీ
మొత్తము		270.76	5.5957							

ఈ భూమి ప్లాను శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు వారి కార్యాలయంలో ఉంచుటమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోనవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన వారు ఎవ్వరునూ లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గానీ లేదా ఒక ప్రత్యేక భాగములో గానీ ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుటగాని చేయవలెను.

సం/- కె.వి.యస్. చక్రధర్ బాబు IAS
జిల్లా కలెక్టర్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు.

మోసకారి లోన్ యాప్‌లపై ఉక్కుపాదం



సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో బహుముఖ వ్యూహానికి రూపకల్పన

- ఫిర్యాదులకు ప్రత్యేక కాల్ సెంటర్
- జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు
- సీఈఆర్టీతో కలసి కార్యాచరణ
- గుర్తింపులేని లోన్‌యాప్‌లపై నిషేధం
- రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు

సాక్షి, అమరావతి : సామాన్యులను లక్ష్యంగా చేసుకొని మోసాలు, వేధింపులకు పాల్పడుతున్న లోన్‌యాప్‌లపై కఠిన చర్యలకు పోలీసు శాఖ కార్యాచరణను వేగవంతం చేసింది. లోన్‌యాప్‌ల ఆగడాలపై ఉక్కుపాదం మోపాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజా ఆదేశాలతో బహుముఖ వ్యూహంతో ముందుకెళ్తోంది. ఇప్పటికే ఈ యాప్‌ల వేధింపులపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు వాటిపై కఠిన చర్యలకు పోలీసు శాఖ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. జాతీయ నోడల్ ఏజెన్సీ 'ఇండియన్ కంప్యూటర్ ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్టీ)తో కలసి ఇటువంటి యాప్‌లపై నిషేధం విధించేందుకు సిద్ధమవుతోంది.

ప్రత్యేక కాల్ సెంటర్..
జిల్లాలవారీగా ప్రత్యేక బృందాలు

లోన్‌యాప్‌ల మోసాలపై తక్షణం కేసులు నమోదు చేసి నేరాన్ని నిరూపించి న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించేందుకు పోలీసు శాఖ కార్యాచరణ రూపొందిస్తోంది. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు రాష్ట్రస్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న డయల్ 1930, సైబర్ మిత్ర (వాట్సాప్ నంబర్ 9121211100), సైబర్ క్రైమ్ పోర్టల్‌లను అనుసంధానిస్తూ ఈ కాల్ సెంటర్ సేవలు అందిస్తుంది. దీనికి వచ్చే ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీసు స్టేషన్లకు నివేదించి కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తుంది. దాంతోపాటు లోన్ యాప్ వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలవారీగా ప్రత్యేక బృందాలను నియమించనున్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పనిచేసే ఈ బృందాలు వేధింపులకు పాల్పడే యాప్ కంపెనీలపై కేసుల నమోదు, బాధ్యుల అరెస్టు, విచారణ ప్రక్రియను పర్యవేక్షిస్తాయి.

సీఈఆర్టీతో కలసి కార్యాచరణ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గుర్తింపు ఉన్న నాన్ బ్యాంకింగ్ కంపెనీలే లోన్‌యాప్ ద్వారా వ్యవహారాలను నిర్వహించాలి. కానీ దేశంలో 75 శాతం లోన్ యాప్ కంపెనీలు ఆర్‌బీఐ గుర్తింపు లేనివే. ప్రధానంగా చైనా కేంద్రంగా పనిచేసే ఈ కంపెనీలు మన దేశంలో కాల్ సెంటర్లను ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడుతున్నాయి. వీటిపై ఫిర్యాదు చేస్తే ఆర్‌బీఐ నిషేధం విధిస్తుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులు నమోదు చేస్తుంది. అందుకోసం పోలీసు శాఖ కేంద్ర ఐటీ శాఖకు చెందిన సీఈఆర్టీ తో కలసి పనిచేయనుంది. ఈ కంపెనీలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేస్తారు. వాటికి సహకరిస్తున్న సంస్థలు, వ్యక్తులను గుర్తించి ఈడీకి నివేదిస్తారు. వీటిని నిషేధించడంతోపాటు ఐటీ, ఆర్థిక నేరాల నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేస్తారు.

ప్రజల్లో అవగాహనకు సదస్సులు

సులభంగా రుణాలు ఇస్తున్నారన్న ఆతృతతో పలువురు లోన్‌యాప్ కంపెనీల బారినపడుతున్నారు. అందుకే వీటి మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు. ఆర్థిక నిపుణులు, ఐటీ నిపుణులతో పోలీసు అధికారులు జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాల్లో సదస్సులు నిర్వహించనున్నారు. టీవీలు, సినిమా థియేటర్లలో ప్రకటనలు, ప్రత్యేక పోస్టర్ల ద్వారా కూడా ప్రచారం చేస్తారు. వీటిపై ఎలా ఫిర్యాదు చేయాలి, పోలీసు సేవలు ఎలా వినియోగించుకోవాలో కూడా వివరిస్తారు.

కఠిన చర్యలు తీసుకోండి



మోసాలు, వేధింపులకు పాల్పడే లోన్‌యాప్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకొని, వాటికి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పోలీసు అధికారులను ఆదేశించారు. అమెరికాలో ఉన్న ఆమె పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. రాజమహేంద్రవరంలో దంపతులు ఆత్మహత్య చేసుకునేలా వేధించిన లోన్‌యాప్ కంపెనీలు, వాటి ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

– హోం మంత్రి తానేటి వనిత

మోసాలకు పాల్పడే లోన్‌యాప్‌లను నిషేధిస్తాం



మోసాలు, వేధింపులకు పాల్పడే లోన్‌యాప్ కంపెనీలపై ఉక్కుపాదం మోపుతాం. ఆ కంపెనీలను నిషేధించడంతోపాటు ఐటీ, సైబర్ చట్టాల కింద కేసులు నమోదు చేస్తాం. మోసాలకు గురికాకుండా ఉండేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి

పశువుల్లో లంపీస్కిన్ వ్యాధిపై అప్రమత్తం

మూడు జిల్లాల్లో 52 పశువులకు నిర్ధారణ



లంపీ స్కిన్ వ్యాధి నివారణకు కోసం అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం చీకల బయలు గ్రామంలో పశువులకు సామూహిక వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న సిబ్బంది



లంపీ స్కిన్ వ్యాధి నివారణ కోసం తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ గ్రామంలో పశువుకు వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్య సిబ్బంది

- మరో నాలుగు జిల్లాల్లో వ్యాధి లక్షణాలు గుర్తింపు
- గోట్ పాక్స్ టీకాతో కట్టడికి చర్యలు.. 18లక్షల డోసులు సిద్ధం
- పశు రవాణాను అడ్డుకునేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు
- ఇప్పటికే 2.43 లక్షల పశువులకు వ్యాక్సినేషన్.. 13,679 పశువులకు రింగ్ వ్యాక్సిన్

సాక్షి, అమరావతి: పశువుల్లో విస్తరిస్తున్న లంపీస్కిన్ వ్యాధిపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే ఈ వ్యాధితో దేశవ్యాప్తంగా 27 వేల పశువులు మృత్యువాతపడడంతో రాష్ట్రంలో పశు మరణాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో 52 పశువులు ఈ వ్యాధి బారినపడినట్లు గుర్తించారు. అలాగే, కృష్ణా, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న పశువుల నుంచి నమూనాలను సేకరించి భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ప్రయోగశాలకు పంపించారు. మరోవైపు.. స్థానిక సంతల్లో పశు క్రయవిక్రయాలు తాత్కాలికంగా నిలిపివేశారు. అంతర్రాష్ట్ర పశువుల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. అలాగే, 'గోట్ పాక్స్' వ్యాక్సినేషన్ ద్వారా ఈ వ్యాధికి అడ్డుకట్ట వెయ్యొచ్చని నిర్ధారణ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల టీకాలను సిద్ధంచేశారు. వ్యాధి ప్రబలిన జిల్లాలతో పాటు సరిహద్దు జిల్లాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటివరకు 2,43,597 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. వ్యాధికి గురైన, వ్యాధి లక్షణాలతో ఉన్న పశువులను మంద నుంచి వేరుచేసి వైద్యం అందిస్తున్నారు. అలాగే, వ్యాధి లక్షణాలు గుర్తించిన ప్రాంతాల చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో రింగ్ వ్యాక్సినేషన్ చేస్తున్నారు. ఇలా 13,679 పశువులకు టీకాలు వేశారు. ఇక లంపీస్కిన్ వ్యాధిపట్ల ఎవరూ ఆందోళన చెందొద్దని, వ్యాక్సినేషన్ ముమ్మరంగా జరుగుతోందని పశుసంవర్థక శాఖ డైరెక్టర్ ఆర్. అమరేంద్ర కుమార్ తెలిపారు.

వ్యాధి లక్షణాలు ..

- కాప్రి పాక్స్ అనే వైరస్ ద్వారా ఈ వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరంతో బాధపడుతుంటాయి.
- ముక్కు, కళ్ల నుంచి ద్రవాలు కారడంతో పాటు శరీరంపై కణుతులు, బొడిపెలు, కురుపులు, దద్దుర్లు ఏర్పడతాయి.
- వ్యాధి నిరోధకశక్తి క్షీణించి నడవలేని స్థితికి చేరుకుంటాయి. వ్యాధి తీవ్రత పెరిగేకొద్దీ శరీరంపై ఏర్పడిన మసూచి తరహా పొక్కులు పగిలి పుండ్లుగా మారి రంధ్రాలు ఏర్పడతాయి.
- ఈగలు, దోమలు, గోమార్లు, పిడుదులు, ఇతర క్రిమి కీటకాల ద్వారా ఇది వ్యాపిస్తుంది.

ఆ కౌంటర్‌ను ఎవరు ఆమోదించారు?

- ఆ విషయాన్ని తెలుసుకోవాలని అనుకుంటున్నాం
- అందుకు వ్యవసాయ వర్సిటీబాధ్యులు కోర్టుకు హాజరుకావాలి: హైకోర్టు

సాక్షి, అమరావతి : నంద్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (ఆర్ఏఆర్ఎస్)కు చెందిన 50 ఎకరాల భూమిలో వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించి ఆర్ఏఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ దాఖలు చేసిన కౌంటర్‌ను ఎవరు ఆమోదించారో తెలుసుకోవాలని భావిస్తున్నామని హైకోర్టు తెలిపింది. ఇందుకోసం అప్పటి బాధ్యులను స్వయంగా కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 14కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

అది ప్రభుత్వ ఇష్టం

ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన సీజే ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారించింది. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, మెగా సీడ్‌పార్క్ ఏర్పాటుకోసం వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తంగడంచ గ్రామంలో 500 ఎకరాలు కేటాయించారన్నారు. వైద్య కళాశాలను ఎక్కడ ఏర్పాటుచేయాలి? వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటుచేయాలి? అన్న విషయాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనివని తెలిపారు. వైద్య కళాశాల కోసం కేవలం 50 ఎకరాల భూమే తీసుకున్నామని.. దీనికి ప్రత్యామ్నాయంగా తంగడంచ వద్ద 50 ఎకరాలను ఉచితంగా ఇచ్చేందుకు వ్యవసాయ వర్సిటీ పాలక మండలి ఏకగ్రీవంగా అంగీకరించిందన్నారు. అలాగే, నంద్యాలలో వైద్య కళాశాల ఏర్పాటుచేయాలంటే ప్రభుత్వాసుపత్రికి 10 కి.మీ.లోపు వైద్య కళాశాల ఉండాలని నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు చెబుతున్నాయన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది బొజ్జా అర్జున్‌రెడ్డి వాదనలు వినిపించారు.

అత్యున్నత ప్రమాణాలతో టెనెట్ డయాగ్నోస్టిక్స్

లబ్బీపేట (విజయవాడ తూర్పు): రోగ నిర్ధారణలో ఖచ్చితత్వంతో పాటు, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో టెనెట్ డయాగ్నోస్టిక్స్‌లో అన్ని రకాల పరీక్షలను ఒకేచోట అందిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ దేవినేని సురేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చరణ్ అన్నారు. విజయవాడలోని మొగల్రాజపురం శాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఈ సెంటర్‌ను శుక్రవారం డైరెక్టర్ డాక్టర్ విజయేందర్, రేడియాలజిస్ట్ డాక్టర్ కావ్యలతో కలిసి దేవినేని సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో అగ్రగామిగా సేవలందిస్తున్న టెనెట్ అత్యున్నత స్థాయి వైద్యుల పర్యవేక్షణలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ వద్ద 3టీ ఎంఆర్ఐ, సీటీ స్కాన్, పీఎఫ్‌టీ, లేబొరేటరీ సర్వీసెస్, టీఎంటీ, బీఎండీ డెక్సా, ఈసీజీ, 2డీ ఎకో, మామోగ్రఫీ, అల్ట్రా సౌండ్, వాక్సినేషన్స్, ఎక్స్‌రే సేవలతో పాటు, వైద్యుల కన్సల్టేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియాలజీ డైరెక్టర్ డాక్టర్ సందీప్ జువ్వాది, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్మిత తదితరులు పాల్గొన్నారు.



టెనెట్ డయాగ్నోస్టిక్స్‌ను ప్రారంభిస్తున్న సంస్థ చైర్మన్ దేవినేని సురేష్, చిత్రంలో డాక్టర్ కావ్య తదితరులు

'డీలర్ డీల్'పై సర్కారు సీరియస్

- టీడీపీ షి'కారు'పై లోతైన పరిశీలన
- ప్రజాధనం లూటీపై తదుపరి చర్యలకు సమాయత్తం

సాక్షి, అమరావతి : ఎస్సీ యువత ఉపాధి నిమిత్తం వాహనాలు ఇవ్వకపోగా, కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని డీలర్లకు దారి మళ్లించిన బాగోతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ''షికారు వెనుక డీలర్ల డీల్–ఎస్సీ కార్పొరేషన్ నిధులు పరాయి పాలు'' శీర్షికన సాక్షి కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. డీలర్ల డీల్ విషయమై చట్టపరమైన చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు జరుపుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు ఏం జరిగాయి? డీలర్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు ఎలా జరిగాయి? తదితర కోణాల్లో ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఎండీ చినరాముడు, జనరల్ మేనేజర్ సునీల్ రాజ్‌కుమార్‌ల నుంచి వాటికి సంబంధించిన రికార్డులు, ఆధారాలను ఉన్నతస్థాయి అధికారులు గురువారం పరిశీలించారు.

విజిలెన్స్ దర్యాప్తులో అనేక నిజాలు

గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ యువత పేరుతో టీడీపీ నేతల బినామీలకు, వారు సిఫారసులు చేసిన వారికి కేటాయించి అసలు లక్ష్యాన్ని దారి మళ్లించిన వ్యవహారంపై ఇప్పటికే విజిలెన్స్ దర్యాప్తులో అనేక నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీనికితోడు కోట్లాది రూపాయలు అడ్వాన్సులుగా తీసుకుని ఒప్పందం ప్రకారం వాహనాలు ఇవ్వకుండా, డబ్బులు తిరిగి చెల్లించకుండా ముఖం చాటేసిన డీలర్ల డీల్ వ్యవహారం తోడైంది. నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌డీసీ), నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌కెఎఫ్‌డీసీ) పథకాల కింద 2017–18 నుంచి 2018–19 వరకు సబ్సిడీపై వాహనాల కోసం గత ప్రభుత్వం రూ.365.67 కోట్లను డీలర్లకు అడ్వాన్సులుగా చెల్లించింది. ఆ మొత్తంలో వాహనాలు ఇవ్వకుండా సుమారు రూ.67.68 కోట్లు డీలర్ల వద్దే ఉండిపోయాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది.

అడ్వాన్స్‌ను చెల్లించని డీలర్లు

ఇక సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున సంబంధిత డీలర్లతో ఒకటి, రెండుసార్లు సమావేశం నిర్వహించి వాహనాలు ఇవ్వలేకపోతే, అడ్వాన్స్ డబ్బులైనా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని కోరినా ఫలితం లేకపోయింది. ఇన్నోవాలు, ఇటియోస్‌లు ఇచ్చేందుకు అడ్వాన్సులు తీసుకున్న రాధా మాధవ్ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్ (విజయవాడ) కంపెనీ రూ.23.05 కోట్లకు పైగా, కినెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్(పూణే), ఈగల్ అగ్రీ ఎక్విప్‌మెంట్ (కావలి) పేరుతో అడ్వాన్సులు తీసుకున్న ప్రకాశం జిల్లాకు చెందిన అనిల్ రూ.41.67 కోట్లకు పైగా, ఎంట్రాన్ ఆటోమొబైల్స్ ప్రైవేటు లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా) పేరుతో గమ్మిడి మోహిని రూ.2.93 కోట్ల మొత్తాన్ని వసూలుచేసేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టింది. వాహనాలు ఇవ్వకుండా ప్రజాధనం లూటీచేసిన వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని తదుపరి చర్యలకు సమాయత్తమైంది. ఈ మొత్తం వ్యవహారంపై లోతైన పరిశీలన చేసి చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధంచేస్తోంది.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శనివారం ॥ 10-9-2022

స్ఫూర్తి సుధ





బాలికల చిరునవ్వుల మధ్య...

సైకిల్ దీదీ...

సుధా వర్గీస్ సేవకు షష్టిపూర్తి

చదువు బతకడానికి అవకాశం ఇస్తుంది. అదే చదువు ఎంతోమందిని బతికించడానికి ఓ కొత్త మార్గాన్ని చూపుతుంది. బీహార్‌లో సామాజికంగా అత్యంత వెనకబడిన ముసహర్ కమ్యూనిటీకి చెందిన బాలికల సాధికారతకు ఆరు దశాబ్దాలుగా కృషి చేస్తున్న సుధా వర్గీస్ చదువుతో పాటు ప్రేమ, ధైర్యం, కరుణ అనే పదాలకు సరైన అర్థంలా కనిపిస్తారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన అమ్మాయి సామాజిక నాయికగా ఎలా ఎదిగిందో తెలుసుకుందాం...

ముసహర్ సమాజంలో సైకిల్ దీదీగా పేరొందిన సుధా వర్గీస్ పుట్టి పెరిగింది కేరళలోని కొట్టాయంలో. స్కూల్‌లో చదువుకుంటున్నప్పుడు ఒక పేపర్‌లోని వార్త ఆమెను ఆకర్షించింది. అందులో.. బీహార్‌లోని ముసహర్‌ల సమాజం ఎదుర్కొంటున్న భయానకమైన జీవనపరిస్థితులను వివరిస్తూ ఫొటోలతో సహా ప్రచురించారు. 'ముసహర్' అంటే 'ఎలుకలు తినేవాళ్లు' అనేది తెలుసుకుంది. తాను పుట్టి పెరిగిన కేరళలో ఇలాంటివి ఎన్నడూ చూడని ఆ సామాజిక వెనుకబాటుతనం సుధను ఆశ్చర్యపరిచింది. 'వీరి పరిస్థితిని మెరుగుపరచడానికి ఏమీ చేయలేమా..?!' అని ఆలోచించింది. తనవంతుగా కృషి చేయాలని అప్పుడే నిర్ణయించుకుంది.

కాలేజీ రోజుల్లోనే...

ముసహర్ ప్రజలకోసం పనిచేయాలని నిర్ణయించుకొని బీహార్‌లోని పాట్నా నోట్రే డామ్ అకాడమీలో చేరింది. అక్కడ శిక్షణ పొందుతున్న సమయంలోనే ఇంగ్లిష్, హిందీ నేర్చుకుంది. 1986లో తన సౌకర్యవంతమైన జీవితాన్ని విడిచిపెట్టి ముసహర్‌లతో కలిసి జీవించాలని, వారికి విద్యను అందించాలని, వారి జీవితాలను మెరుగుపరచడానికి తన సమయాన్ని, వనరులను వెచ్చించాలని నిర్ణయించుకుంది.

గుడిసెలో జీవనం...

ముసహర్‌లు గ్రామాల సరిహద్దుల్లో ఉండేవారు. ఆ సరిహద్దు గ్రామాల్లోని వారిని కలుసుకోవడానికి సైకిల్ మీద బయల్దేరింది. అక్కడే ఓ పూరి గుడిసెలో తన జీవనం మొదలుపెట్టింది. 'ఇది నా మొదటి సవాల్. ఆ రోజు రాత్రే భారీ వర్షం. గుడిసెల్లోకి వరదలా వర్షం నీళ్లు. వంటపాత్రలతో ఆ నీళ్ల తోడి బయట పోయడం రాత్రంతా చేయాల్సి వచ్చింది. కానీ, విసుగనిపించలేదు. ఎందుకంటే నేను ఇక్కడే ఉండాలని నిర్ణయించుకుని వచ్చాను. ఎలాంటి ఘటనలు ఎదురైనా వెనక్కి వెళ్లేదే లేదు' అనుకున్నాను అంటూ తన ప్రారంభ రోజులను గుర్తుచేసుకుంటారు సుధ. పేదరికంతోనేకాదు శతాబ్దాలనాటి కులతత్వంపై కూడా పోరాటానికి సిద్ధమవడానికి ప్రకృతే ఓ పాఠమైందని ఆమెకు అర్థమైంది.

ముసహర్లు తమజీవితంలోని ప్రతి దశలోనూ, ప్రాంతీయ వివక్షను ఎదుర్కొంటున్నారు. వారికి చదువుకోవడానికి అవకాశాల్లేవు. స్కూల్లోకి ప్రవేశం లేదు. సేద్యం చేసుకోవడానికి భూమి లేనివారు. పొట్టకూటి కోసం స్థానికంగా ఉన్న పొలాల్లో కూలీ పనులు చేస్తుంటారు. ఈ సమాజంలోని బాలికలు, మహిళలు తరచు అత్యాచారం, లైంగిక వేధింపులకు గురవుతున్నారు.



ముసహర్ మహిళలతో...



మార్షల్ ఆర్ట్స్ శిక్షణలో బాలికలు

మొదటి పాఠశాల...

ముసహర్ గ్రామంలో వారిని ప్రాధేయపడితే చదువు చెప్పడానికి అంగీకరించారు. బాలికలకు చదువు, కుట్లు, అల్లికలు నేర్పించడానికి ఆమె ప్రతిరోజూ పోరాటమే చేయాల్సి వచ్చేది. దశాబ్దాల పోరాటంలో 2005లో సామాజికంగా వెనుకబడిన సమూహాలకు చెందిన బాలికల కోసం ఓ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత నుంచి వెనకబడిన సమాజానికి చెందిన బాలికల కోసం అనేక రెసిడెన్షియల్ స్కూళ్లను నడుపుతోంది. ఆమె కృషిని అభినందిస్తూ 2006లో భారతప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.

కుటుంబం నుంచి

ఆరుగురు తోబుట్టువులలో పెద్ద కూతురుగా పుట్టిన సుధ కళల పట్ల ప్రేమతో స్కూల్లో నాటకాలు, నృత్యం, పాటల పోటీలలో పాల్గొనేది. పెద్ద కూతురిగా తల్లీ, తండ్రి, తాత, బామ్మలు ఆమెను గారాబంగా పెంచారు. 'స్కూల్లో నేను చూసిన పేపర్లోని ఫొటోల దృశ్యాలు ఎన్ని రోజులైనా నా తలలో నుంచి బయటకు వెళ్లిపోలేదు. అందుకే నేను బీహార్ ముసహర్ సమాజం వైపుగా కదిలాను' అని చెబుతారు ఈ 77 ఏళ్ల సామాజిక కార్యకర్త. 'మొదటగా నేను తీసుకున్న నిర్ణయానికి మా అమ్మ నాన్నలు అస్సలు ఒప్పుకోలేదు. నేనేం చెప్పినా వినిపించుకోలేదు. కానీ, నా గట్టి నిర్ణయం వారి ఆలోచనలనూ మార్చేసింది' అని తొలినాళ్లను గుర్తుచేసుకుంటారు ఆమె.

బెదిరింపుల నుంచి...

అమ్మాయిలకు చదువు చెప్పడానికి ముసహర్ గ్రామస్తులను ఒక స్థలం చూపించమని అడిగితే తాము తెచ్చుకున్న ధాన్యం ఉంచుకునే ఒక స్థలాన్ని చూపించారు. అక్కడే ఆమె బాలికల కోసం తరగతులను ప్రారంభించింది. 'ఈ సమాజానికి ప్రధాన ఆదాయ వనరు మద్యం తయారు చేయడం. మద్యం కొనుగోలు చేసేందుకు వినియోగదారులు వస్తుండటంతో యువతుల చదువుకు ఆటంకం ఏర్పడేది. దీంతో నేనుండే గుడిసెలోకి తీసుకెళ్లి, అక్కడే వారికి అక్షరాలు నేర్పించేదాన్ని. కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ క్లాసులు కూడా తీసుకునేదాన్ని. రోజు రోజుకూ అమ్మాయిల సంఖ్య పెరుగుతోంది. వారిలో స్వయం ఉపాధి కాంక్ష పెరుగుతోంది. కానీ, అంతటితో సరిపోదు. వారి హక్కుల కోసం గొంతు పెంచడం అవసరం. తిరుగుబాటు చేస్తారనే ఆలోచనను గమనించిన కొందరు వ్యక్తులు బెదిరింపులకు దిగారు. చంపేస్తారేమో అనుకున్నాను. దీంతో అక్కణ్ణుంచి మరో చోటికి అద్దె ఇంటికి మారాను. కానీ, ఇలా భయపడితే నేననుకున్న సహాయం చేయలేనని గ్రహించాను. ఇక్కడి సమాజానికి అండగా ఉండాలని వచ్చాను, ఏదైతే అది అయ్యిందని తిరిగి మొదట నా జీవనం ఎక్కడ ప్రారంభించానో అక్కడికే వెళ్లాను' అని చెబుతూ నవ్వేస్తారు ఆమె.

ముసహర్ల కోసం సేవా బాట పట్టి ఆరు దశాబ్దాలు గడిచిన సుధ ఇప్పుడు వెనకబడిన సమాజపు బాలికల కోసం అనేక రెసిడెన్షియల్ స్కూళ్లను నడుపుతోంది. యువతులకు, మహిళలకు జీవనోపాధి కార్యక్రమాలను చేపడుతోంది. ఈ దళిత సంఘాలను అగ్ర కులాల సంకెళ్ల నుండి శక్తిమంతం చేస్తోంది. ఈమె శతమానం పూర్తి చేసుకోవాలని కోరుకుందాం.

నైపుణ్యాల దిశగా..

సుధ వర్గీస్ ఏర్పాటు చేసిన ముసహర్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలికలు చదువులోనే కాదు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పతకాలను సాధించుకు వస్తున్నారు. ఇక్కడ నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, నాయకులు కావడానికి సన్నద్ధం అవుతున్నారు. ఈ సమాజంలోని మహిళలు బృందాలుగా కూరగాయలు పండిస్తూ జీవనోపాధిని మెరుగుపరుచుకుంటున్నారు. వీరు చేస్తున్న హస్తకళలను ప్రభుత్వ, ఉన్నత స్థాయి ఈవెంట్లలో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ నుంచి చవకగా లభించే శానిటరీ న్యాప్‌కిన్‌లను తయారు చేస్తున్నారు.

కొత్త దారి



సంచార ఇంటిలో రుచీ పాండే, దీపక్

సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందం ఏమున్నది!

ప్రయాణంలో ఏమున్నది? అనే ఒకే ప్రశ్నకు వందల సమాధానాలు దొరుకుతాయి. సేద తీర్చే సెలయేరున్నది... నీడ కోసం చింత చెట్టున్నది... సితారు కొమ్మన తేనెపట్టున్నది. వీటికి మించి మనల్ని కొత్తగా వెలిగించే తత్వం దాగున్నది. అందుకే రుచీపాండే, దీపక్ దంపతులు వ్యాన్‌నే ఇంటిని చేసుకొని లోకసంచారం చేస్తున్నారు...

డెహ్రాడూన్(ఉత్తరాఖండ్) కాలేజీలో చదువుకునే రోజుల్లో రుచీ పాండే, దీపక్‌లు మంచి స్నేహితులు. ప్రేమలో పడడానికి ముందే 'ట్రావెలింగ్'తో ప్రేమలో పడ్డారు. ప్రయాణం అంటే ఇద్దరికీ చెప్పలేనంత ఇష్టం. మొదట్లో డెహ్రాడూన్ నగరం ప్రతి మూలా చుట్టేశారు. ఆ తరువాత పొరుగు నగరాలు.

'పెళ్లికి ముందు ఎన్నో అనుకుంటాం. పెళ్లి తరువాత అన్నీ ఆవిరైపోతాయి' అని భారంగా నిట్టూర్చేవాళ్లను చూస్తుంటాం. అయితే ఒకేరకమైన అభిరుచులు ఉన్న రుచీ, దీపక్‌లు పెళ్లి తరువాత కూడా తమకు ఇష్టమైన ప్రయాణాలను మానలేదు. దీపక్‌ది రెండు సంవత్సరాలకు ఒకసారి బదిలీ అయ్యే ఉద్యోగం. ఎక్కడికి బదిలీ అయినా అక్కడి చుట్టుపక్కల కొత్త ప్రదేశాల గురించి ఆరా తీసి రుచీపాండేతో కలిసి ప్రయాణానికి ఛలో అనేవాడు.

మొదట్లో టాటా ఇండికా వాడేవారు. ఆ తరువాత సఫారిలోకి షిఫ్ట్ అయ్యారు.

ఒకప్పుడంటే తాము ఇద్దరమే కాబట్టి ఈ వాహనం ఓకే. కాని ఇప్పుడు ఇద్దరు పిల్లలు, రెండు పెంపుడు శునకాలు.

కరోనా వల్ల హోటల్లో ఉండలేని పరిస్థితి, ఎక్కడ పడితే అక్కడ తినే వీలు లేకపోవడం... వీటిని దృష్టిలో పెట్టుకొని 'కారవ్యాన్'పై దృష్టి పెట్టారు.

గత సంవత్సరం ఫోర్స్ ట్రావెలర్ 3350 కొనుగోలు చేశారు. తమ సౌకర్యాలకు అనుగుణంగా దీన్ని మార్చుకోవడానికి యూఎస్ నుంచి విడిభాగాలను దిగుమతి చేసుకోవడానికి బాగా ఖర్చయింది. ఇది ఒక ఎత్తయితే 'వైట్-బోర్డ్ వెహికిల్' కోసం ఆర్టీవో నుంచి అనుమతి పొందడం అనేది మరో ఎత్తు.

'ఈ వాహనం మా కుటుంబం కోసమే, కమర్షియల్ వర్క్ కోసం కాదు అని ఉన్నతాధికారులను నమ్మించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది' అంటుంది రుచీపాండే.

విదేశాలకు చెందిన రకరకాల కారవ్యాన్‌లను చూస్తూ డిజైన్‌పై ఒక అవగాహనకు వచ్చారు. ఈ వీడియోలను నిపుణులైన పనివాళ్లకు చూపిస్తూ వ్యాన్ డిజైన్ చేయించారు. మూడు నెలలు నాన్-స్టాప్‌గా కష్టపడిన తరువాత తమ కలల వాహనం సిద్ధం అయింది.

ఖర్చు లక్షలు అయింది

ఇందులో సౌకర్యవంతమైన సీట్లు, కిచెన్, బాత్‌రూమ్, రెండు బెడ్‌లు, వాటర్ ట్యాంక్, షవర్, గ్యాస్, మైక్రోవేవ్, పైన సోలార్ ప్యానల్స్, కెమెరాలు...ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇంటిని మరిపించే సంచార ఇల్లు ఇది. దీన్ని తమ అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దుకోవడానికి చేసిన ఖర్చుతో సెకండ్ హ్యాండ్ వ్యాన్ కొనుగోలు చేయవచ్చు. తొలి ప్రయాణం లేహ్, లద్దాఖ్. దీపక్ తల్లిదండ్రులు కూడా వచ్చారు. నచ్చిన చోట ఆగడం, ప్రకృతి అందాలను వీక్షించడం...ప్రయాణంలోని మజాను దీపక్ తల్లిదండ్రులు ఆస్వాదించారు.





బహదూరపు బాటసారులు రుచీ పాండే, దీపక్

'సాధారణ కారులో సుదూర ప్రాంతాలు ప్రయాణం చేయడం కష్టం. భోజనం నుంచి నిద్ర వరకు రకరకాల ఇబ్బందులు ఎదురవుతాయి. అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉండడం, స్మూత్ డ్రైవింగ్ వల్ల మా వ్యాన్‌లో పిల్లలతో పాటు పెద్దలు కూడా ఎంజాయ్ చేశారు. గ్రామీణప్రాంతాలలో పార్కింగ్ అనేది కష్టం కాదు. అయితే పట్టణ ప్రాంతాలలో మాత్రం హోటల్ పార్కింగ్‌లను ఎంచుకునేవాళ్లం. వ్యాన్‌లోనే అన్ని సౌకర్యాలు ఉండడం వల్ల బయట క్యాంప్ ఏర్పాటు చేసుకునే అవసరం రాలేదు' అంటుంది రుచీ పాండే. గుజరాత్‌లో 5,000 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసిన అనుభవం తమకు ప్రత్యేకమైనది.

వీరి భవిష్యత్ ప్రణాళిక ఏమిటి?

ఈ కారవ్యాన్‌పై నలభై దేశాలు చుట్టి రావాలనేది వారి కల.

వైరల్

తల్లిప్రేమ ముందు పులి ఎంత!

పులి అనగానే అమ్మో అనుకుంటాం. కాని అమ్మ ముందు పులి బలమెంత! ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పులితో పోరాడిన సాహసం సోషల్‌మీడియాలో వైరల్ అయింది...



అర్చన

మధ్యప్రదేశ్‌లోని ఉమేరియా జిల్లాలోని బంధవ్‌ఘర్ టైగర్ రిజర్వ్‌కు సమీపంలో రోహనియా అనే గ్రామం ఉంది. ఈ గ్రామానికి చెందిన అర్చన చౌదరికి పదిహేను నెలల కొడుకు రవిరాజ్. కొడుకు నవ్వితే నవ్వేంత, ఏడిస్తే ఏడ్చేంత ప్రేమ తనకు!

కొన్ని నెలల క్రితం చీమ కుట్టి కొడుకు ఏడుస్తుంటే తాను కూడా ఏడ్చేసింది.

ఈసారి మాత్రం చీమ కుట్టలేదు.

పులి ఎదురైంది! బిడ్డను నోట కరుచుకుపోవడానికి రెడీ అయిపోయింది.

అయితే ఇప్పుడు మాత్రం అర్చన ఏడ్వలేదు. వణికిపోలేదు. ఏం జరిగిందంటే...

ఆరోజు రాత్రి బిడ్డ రవిరాజ్‌ను తీసుకొని ఇంటి నుంచి బయటికి వచ్చింది అర్చన. అక్కడి పొదల్లో ఒక పులి కాచుకొని కూర్చుంది. వీరిని చూడగానే బయటికి వచ్చింది. పిల్లాడిని దూరంగా ఎత్తుకుపోవడానికి ప్రయత్నించింది. అంతే... అర్చన తన శక్తినంతా కూడదీసుకొని పెద్దగా అరుస్తూ ఎదురుదాడి ప్రారంభించింది.

అర్చన కేకలు విన్న గ్రామస్థులందరూ మెరుపు వేగంతో పరుగెత్తుకు వచ్చారు. వారిని చూసి పులి తోకముడిచి సమీపంలోని అడవిలోకి పారిపోయింది!

తల, వీపు వెనుక గాయాలైన బిడ్డను, ఒళ్లంతా గాయాలైన తల్లిని గ్రామస్థులు వెంటనే హాస్పిటల్‌లో చేర్పడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

'ఒక పులి టైగర్ రిజర్వ్ దాటి జనావాసాలలోకి వచ్చింది అని ప్రచారం చేస్తున్నాం. ఈ విషయం చాలామందికి తెలుసు' అని అటవీశాఖ అధికారులు చెబుతున్నారుగానీ అదెంత వరకు నిజమో తెలియదు.

'మాకు అలాంటి వార్త గురించి ఏమీ తెలియదు' అని చెబుతున్నాడు అర్చన భర్త బోలా చౌదరి. అరుదుగా మాత్రమే ఊరు దాటేది అర్చన. అలాంటి అర్చన పేరు ఇప్పుడు ఊళ్లు, జిల్లాలు, రాష్ట్రాలు దాటింది.

'తల్లి శక్తి ఏమిటో నిరూపించావు' అని వేనోళ్ల కొనియాడుతున్నారు నెటిజనులు.

'మా ఊళ్లోనే కాదు, ఇంకా చాలా ఊళ్లలో అర్చన పేరు గొప్పగా చెప్పుకుంటున్నారు. ఆమె సాహసం అద్భుతం. పులిని చూడగానే వణికిపోయి, భయపడి ఉంటే ఏం జరిగి ఉండేదో ఊహించడానికి కూడా భయంగా ఉంది. ఎంతోమంది తల్లులకు స్ఫూర్తిని ఇచ్చే సాహసం ఆమెది' అంటుంది రోహనియ గ్రామానికి చెందిన కులుమతి.

ఆరోజు అర్చన అరుపులు విని పరుగెత్తుకు వచ్చిన వారిలో కుష్వా అనే రైతు ఉన్నాడు.

'అరుపులు వినగానే ప్రమాదాన్ని ఊహించి కట్టె తీసుకొని పరుగెత్తుకు వచ్చాను. అక్కడికి వెళ్లగానే విషయం అర్థమైంది. అందరం గట్టిగా అరుస్తూ ముందుకు వెళుతుంటే పులి భయపడి పారిపోయింది. తల్లీబిడ్డలను ఆ దేవుడే రక్షించాడు' అంటున్నాడు కుష్వా.

చాలామందికి మాత్రం అర్చన తన బిడ్డను రక్షించుకున్న దేవత. ఊరి జనాల నుంచి నెటిజనుల వరకు అర్చనా చౌదరి సాహసానికి అందరూ జై కొడుతున్నారు.



టిప్



గడ్డకట్టిన నెయిల్ పాలిష్ సీసాను పడేయకుండా.. అందులో కొద్దిగా నెయిల్ పాలిష్ రిమూవర్ వేసి షేక్ చేస్తే నెయిల్ పెయింట్ వాడుకోవడానికి అనుకూలంగా కొత్తదానిలా తయారవుతుంది.

ఉచితంగా చదువుకోండి ఉన్నతంగా ఎదగండి

నిరుపేద కుటుంబాల్లో తల్లిదండ్రులిద్దరూ పనిచేస్తే గానీ పూటగడవని పరిస్థితి. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యనందిస్తున్నప్పటికీ, బడిలో నేర్చున్న పాఠాలను ఇంట్లో వల్లెవేయించడానికి గానీ, హోంవర్క్ చేయించడానికి కానీ ఎవరూ ఉండరు. పిల్లలకు సొంతంగా హోమ్‌వర్క్ ఎలా చేయాలో తెలియదు. దీంతో వాళ్లు మరుసటి రోజు టీచర్ హోంవర్క్ అడుగుతుందని స్కూలుకు వెళ్లడానికి భయపడి మధ్యలోనే స్కూలు మానేసి అరకొర చదువులతో భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి వారిని ఆదుకోవడానికి 70 ఏళ్ల శివస్వామి, మహాలక్ష్మి దంపతులు ఏర్పాటు చేసిన ఉచిత సెంటరే 'కల్వితునై'. 'ఉచితంగా నేర్చుకుని ఉన్నతంగా ఎదగండి' అని చెబుతున్నారు ఈ దంపతులు.

కోయంబత్తూరుకు చెందిన మహాలక్ష్మి దంపతులు 2010లో రిటైర్ అయ్యారు. 'సమాజం ఇచ్చినదాన్ని తిరిగి ఇవ్వాలి' అన్న ఆలోచనా దృక్పథం కలిగిన వారు కావడంతో.. నిరుపేద పిల్లలు పడుతోన్న ఇబ్బందులను గమనించి వారికోసం ఏకంగా నలభై లక్షల రూపాయలను పెట్టి 2014లో 'కల్వితునై' పేరిట విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. నాలుగో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఒక బ్యాచ్‌గా, తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు రెండో బ్యాచ్‌గా పిల్లలకు ట్యూషన్ చెబుతున్నారు. అలా ఈ సెంటర్‌లో నిత్యం 130 మంది పిల్లలు చదువుకుంటున్నారు. వీరి కోసం టీచర్లకు జీతాలు చెల్లించి చదువు చెప్పిస్తున్నారు ఈ దంపతులు. ఇప్పటి దాకా వెయ్యిమందికిపైగా విద్యార్థులు ఇక్కడ చదువుకోగా, 350 మందికిపైగా మంచి ఉద్యోగాల్లో రాణిస్తున్నారు.



చదువునుంచి దృష్టి మరల్చకుండా...

నిరుపేదలకు కనీస అవసరాలు తీరాలన్నా కష్టమే. అందుకే వాళ్లు డబ్బు సంపాదన మీదే దృష్టిపెడతారు. పిల్లల చదువుల గురించి శ్రద్ధ తీసుకునే అవగాహన, సమయం వారికి ఉండదు. దానివల్ల వారి భవిష్యత్ తరాలు కూడా పేదరికంలోనే మగ్గిపోతున్నారు. ఇటువంటివారికి ఉచితంగా ట్యూషన్ చెప్పడం ద్వారా వారి భవిష్యత్ మారుతుందని ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. దీనిద్వారా కొంతమంది టీచర్లకు ఉపాధి దొరకడంతోపాటు విద్యార్థులకు చక్కని బోధన అందుతుంది. ఎప్పుడూ చదువే కాకుండా వివిధ రకాల విజ్ఞాన, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, సంక్రాంతి సమయంలో కొత్త బట్టలు ఇవ్వడం, రోజూ ఆరోగ్యకరమైన స్నాక్స్ అందిస్తూ చదువునుంచి పిల్లల దృష్టి మరలకుండా చూస్తున్నాం"

– శివస్వామి, మహాలక్ష్మి

చదువుతోపాటు...

పాఠాలేగాక కథలు చెప్పించడం, మొక్కలు నాటించడం, కల్చరల్ ఈవెంట్స్, జాతీయ పర్వదినాలను నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇంకా సమ్మర్ క్యాంప్‌లు, టూర్‌లకు తీసుకెళ్లడం, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాలికలకు మెనుస్ట్రేషన్ సెషన్స్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ తయారీలో శిక్షణ ఇప్పిస్తున్నారు. విద్యార్థులు ఎటువంటి పరిస్థితుల్లోనూ జారిపోకుండా ఉండేందుకు వొకేషనల్ ట్రైనింగ్ కోర్సులు, సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణను మొదలు పెట్టారు. బేసిక్ కంప్యూటర్ కోర్సులు, బయట యాభైవేల రూపాయలు ఖరీదు చేసే సీఏ ఫౌండేషన్ కోర్సును 4,500కే అందించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్‌ను బంగారుమయం చేస్తున్నారు. ఇవన్నీ చేయడానికి నెలకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది. సీఎస్ఆర్, బాష్, విప్రో, ఇంకా ఇతరులు ఇచ్చే విరాళాల ద్వారా సెంటర్‌ను నడిపిస్తున్నారు. వీరి వద్ద చదువుకున్న వాళ్లు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదంతా చూస్తుంటే ఇలాంటి వారు మన రాష్ట్రాల్లోనూ ఉంటే బాగుంటుంది అనిపిస్తుంది కదా.



కల్వితునైలో చదువుకుంటున్న విద్యార్థులు



కల్వితునై విద్యాసంస్థ

బ్యూటిప్స్

కాంతిమంతమైన పాదాల కోసం

ముఖానికి ఇచ్చినంత ప్రాముఖ్యత పాదాలకు ఇవ్వకపోడంవల్ల .. ముఖం తెల్లగా ఉన్నప్పటికీ పాదాలపై ట్యాన్ పేరుకుపోయి నల్లగా కాంతిహీనంగా కనిపిస్తాయి. కాళ్లమీద నలుపు తగ్గి, ఆకర్షణీయంగా కనిపించేందుకు చిన్నపాటి ఇంటిచిట్కా పాటిస్తే సరిపోతుంది.







- పావు బకెట్ నీళ్లలో టేబుల్ స్పూను వంటసోడా, టీస్పూను అలోవెరా జెల్, టీస్పూను ఉప్పు వేసి బాగా కలపాలి. ఆ నీటిలో పాదాలను ఉంచి, ఐదునిమిషాలపాటు స్క్రబర్‌తో రుద్దాలి. తరువాత గోరువెచ్చని నీటిలో పాదాలను పదిహేను నిమిషాలపాటు నానబెట్టాలి
- తరవాత పాదాలను బయటకు తీసి తడిలేకుండా శుభ్రంగా తుడిచి కొబ్బరి నూనె రాసి మర్దన చేయాలి
- రోజూ క్రమం తప్పకుండా ఈ పద్ధతిని అనుసరిస్తే కొద్దిరోజుల్లోనే పాదాలు మంచి నిగారింపుని సంతరించుకుంటాయి.



ఎక్కువసేపు కూర్చునే ఉంటారా?

ఇటీవలి కాలంలో కూర్చుని పనిచేయడం ఎక్కువైంది. అందులోనూ కరోనా ప్రభావం వల్ల ఇంటి దగ్గరే ఉండి కూర్చుని పని చేయడం మరికాస్త ఎక్కువైంది. కూర్చుని పని చేస్తే ఏమైంది, చక్కగా ఒళ్లు అలవకుండా ఉంటుంది కదా అని మురిసిపోవద్దు. అలా గంటల తరబడి కదలకుండా పని చేయడం వల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. కేవలం కంప్యూటర్ ముందు కూర్చుని పని చేయడం ఒక్కటే కాదు, గంటలకొద్దీ డ్రైవ్ చేయడం కూడా భవిష్యత్తులో అనేక రకాల సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కూర్చునే ఉండటం వల్ల నష్టాలేమిటో తెలుసుకుంటే.. స్థిమితంగా కూర్చోలేరేమో!

ధూమపానం, ఊబకాయం వల్ల ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందో రోజుకు ఏడెనిమిది గంటలపాటు కూర్చోవడం వల్ల కూడా అలాంటి అనారోగ్య సమస్యలే ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్నో అధ్యయనాల్లో తేలింది. తక్కువగా కూర్చోవడం, పడుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు దరిచేరకుండా జాగ్రత్త పడవచ్చని నిపుణుల సలహా.

నిల్చోవడం, నడవడం వంటి వాటితో పోల్చితే కూర్చోవడం వల్ల చాలా తక్కువ శక్తి ఖర్చవుతుంది. దీనివల్ల ఊబకాయం రావటం, రక్తంలో చక్కెర స్థాయి పెరిగిపోవడం, నడుము చుట్టూ అధికంగా కొవ్వు పేరుకుపోవడం, కొలెస్ట్రాల్ స్థాయుల్లో అసమతుల్యత ఏర్పడటం వంటి సమస్యలు తలెత్తుతాయి.

సుదీర్ఘకాలం కూర్చోవడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుంది. ఎక్కువసేపు కూర్చోవడానికి, అనారోగ్య సమస్యలకు దారితీసే కారకాలకు మధ్య గల సంబంధం ఏమిటో తెలుసుకోవడానికి అనేక దఫాలుగా అధ్యయనాలు జరిగాయి. ఆ అధ్యయనాలలో ఎవరైతే కదలకుండా రోజుకు 8 గంటలకు పైగా కూర్చున్నారో వారి ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉన్నట్టు తేలింది.

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల...

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాలు, పిరుదుల కండరాలు శక్తి హీనంగా తయారవుతాయి. నడవడానికి, స్థిరంగా నిలబడడానికి ఉపయోగపడే ఈ పెద్ద కండరాలు బలహీనంగా తయారైతే... వ్యాయామాలు చేసినా, కిందపడినా తీవ్రమైన గాయాలవుతాయి.

అదేపనిగా గంటలకొద్దీ కూర్చోవడం వల్ల ఊపిరితిత్తులు, గర్భాశయం, పెద్ద పేగు క్యాన్సర్లతో సహా మరికొన్ని రకాల క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

రోజులో ఎక్కువసార్లు కండరాలను కదిలించడం వల్ల శరీరంలోని కొవ్వులు, చక్కెరలు సంపూర్ణంగా జీర్ణమవుతాయి. అదేగనక మనం రోజంతా కూర్చున్నట్లయితే, జీర్ణ వ్యవస్థ బలహీనపడి శరీరంలో కొవ్వులు, చక్కెరనిల్వలు అలాగే పేరుకుని పోతాయి. అంతేకాదు, గంటలకొద్దీ కూర్చోవడం వల్ల తొడ కండరాలు కుచించుకుపోయి జాయింట్ పెయిన్ వస్తుంది.

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఎన్ని వ్యాయామాలు చేసినా వాటివల్ల ఏమంతగా ఫలితం కలగదు.

రోజంతా చురుగ్గా ఉండటం వల్ల, ఎక్కువసేపు తిరుగుతూ ఉండటం వల్ల ఏ విధమైన అనారోగ్య సమస్యలూ దరిచేరవు. అందువల్ల కూర్చొని పనులు చేసేవారు 30 నిమిషాలకొకసారి లేచి అటు ఇటు తిరగడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. నిలబడి పని చేస్తే ఆరోగ్యం మెరుగు పడుతుంది. టీవీ చూస్తున్నప్పుడు లేదా ఫోన్ మాట్లాడుతున్నప్పుడు కూడా నడవటం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చు.

ఎక్కువసేపు కూర్చుని పని చేయడం కన్నా, ఎక్కువసేపు నిల్చుని పని చేయడం కొంత మెరుగయినదే అయినా, అది కూడా పూర్తిగా క్షేమం కాదు. మధ్య మధ్యలో టీ బ్రేక్‌లు, భోజన విరామాలు తీసుకోవడం, మంచినీళ్లు తెచ్చుకోవడం మేలు చేస్తుంది. కాబట్టి ఫ్యాన్ కింద కూర్చుని పని చేసేవారి గురించి అసూయ పడకండి మరి!



ఆరోగ్యానికి అండ... ఆకాకర

చూసేందుకు చిన్నగా... ఆకుపచ్చని రంగులో గుండ్రంగా, బొడిపెలతో ఉండే ఆకాకర కాయలు లేదా బోడ కాకర కాయలు కాసింత ఖరీదు ఎక్కువ కావచ్చు. అయితేనేం, ఇవి నోటికి అందించే రుచి, ఒంటికి అందించే ఆరోగ్యంతో పోల్చుకుంటే... పెద్ద ఖరీదేం కాదనిపిస్తుంది. ఇంతకీ ఆకాకర ప్రత్యేకత ఏమంటారా? ఆకాకర కాయల్లో క్యాలరీలు తక్కువ. పోషకాలు ఎక్కువ. పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మోతాదులో ఉండే ఆకాకరతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలెన్నో... అవేమిటో చూద్దామా?

వర్షాకాలంలో విరివిగా లభిస్తాయి ఆకాకర. వీటిని తరచు తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, వివిధ అలెర్జీలు దూరమవుతాయి.

సాధారణ కాకర కాయ తరహాలోనే ఆకాకర కూడా డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. ఆకాకరలోని ఫోలేట్ల వల్ల శరీరంలో కొత్త కణాలు వృద్ధి చెందుతాయి. ఇవి గర్భస్థ శిశువు ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడతాయి.

ఆకాకర కాయలోని కెరోటినాయిడ్లు కంటి సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి.

దీనిలో నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది, కాబట్టి బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇది శరీరంలో టాక్సిన్లను తొలగించడంలో ప్రయోజనకరంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

దీనిలో ఉండే లుటీన్ వంటి కెరోటినాయిడ్లు వివిధ కంటి వ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్‌లను నివారించడంలో సహాయపడతాయి. విటమిన్ సి మూలంగా సహజ యాంటీ ఆక్సిడెంట్‌గా పని చేసి శరీరంలోని టాక్సిక్ ఫ్రీ రాడికల్స్‌ని తొలగిస్తుంది, తద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది.

ఇన్ని ప్రయోజనాలున్న ఆకాకరను ఆహారంలో భాగం చేసుకోవడం మరచిపోరుగా!



వీటిని కూడా ఫ్రిజ్‌లో పెడుతున్నారా?

కూరగాయలు, పండ్లు... ఇలా ఏవైనా బయటి నుంచి కొనుక్కుని రాగానే శుభ్రం చేసి ఎక్కువ కాలం తాజాగా ఉండాలని ఫ్రిజ్‌లో పెట్టేస్తాం. అది కొంతవరకూ నిజమే. అయితే కొన్ని కూరగాయలు, పండ్లను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల అవి వాటి సహజ గుణాలను కోల్పోతాయి. ఒక్కోసారి అవే మన అనారోగ్యానికి కారణమవుతాయి. అలాగని ఫ్రిజ్‌లో పెట్టవలసిన వాటిని పెట్టడం మానకూడదు. అయితే ప్రస్తుతానికి మనం ఫ్రిజ్‌లో ఏమేమి పెట్టకూడదో తెలుసుకుందాం.

ఈ కింది వాటిని ఎప్పుడూ ఫ్రిజ్‌లో పెట్టకండి. వీటికి గది ఉష్ణోగ్రతే సరిపోతుంది. ఇంతకీ అవేమిటి? వాటిని ఫ్రిజ్‌లో పెడితే ఏమౌతుందో తెలుసుకుందాం.

టమాటా: టమాటాలు ఫ్రిజ్‌లో పెడితే గట్టిపడిపోతాయి. వాసన కూడా పోతుంది. దీంతో మనం ఏదైనా వంటకం చేస్తే రుచీపచీ ఉండదు. కాబట్టి ఈసారి మీరు ఇంటికి టమాటాలు తీసుకువస్తే శుభ్రం చేసిన తర్వాత ఫ్రిజ్‌లో పెట్టకుండా బయట గది ఉష్ణోగ్రత వద్దే ఉంచడం మరచిపోకండి.

అరటికాయలు: అరటికాయలను ఫ్రిజ్‌లో పెడితే తొందరగా నల్లబడిపోతాయి. ఇలా నల్లబడిన అరటికాయలను చూస్తూ చూస్తూ పారేయలేము. అలాగని తినలేము కూడా. ఒకవేళ తిన్నా కూడా రుచి ఉండదు. అందువల్ల ఫ్రిజ్‌లో పెట్టకుండా ఎక్కువ రోజులు అరటికాయలు తాజాగా ఉండాలంటే వాటిని తడి లేని ప్రదేశంలో ఉంచి ప్లాస్టిక్ కవర్ సగం వరకు తొడగండి. అరటి కాయలే కాదు, అరటి పండ్లు కూడా ఫ్రిజ్‌లో పెట్టకూడదు.

అవకాడో: ఫ్రూట్స్‌లో కాసింత ఖరీదయినది అవకాడో. మరి అంత ఖరీదు పెట్టి అవకాడో కొన్నాం కదా అని దానిని తీసుకెళ్లి పదిలంగా ఫ్రిజ్‌లో పెట్టేయద్దు. దానివల్ల అవకాడో రుచి మారుతుంది. వాటిని తడి లేని చోట, గాలి మారే చోట భద్రపరిస్తే మంచిది.

పుచ్చకాయ: ఇంటికి పుచ్చకాయ తెస్తే సగం కోసి మిగిలింది ఫ్రిజ్‌లో పెట్టేస్తాం. అందరి ఇళ్లల్లో జరిగేదే ఇది. కానీ, పుచ్చకాయని ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్‌ని కోల్పోతాం. ఫలితంగా పుచ్చకాయ తిన్నా కడుపు నిండుతుందేమో గానీ ఆరోగ్య ప్రయోజనాలు అందవు.

వంకాయ: వంకాయలను ఫ్రిజ్‌లో పెడితే తొందరగా పాడైపోతాయి. ఇవి ఫ్రిజ్‌లో కంటే బయట ఉంటేనే తాజాగా ఉంటాయి.

ఉల్లి, వెల్లుల్లి: వెల్లుల్లిపాయలు ఫ్రిజ్‌లో కంటే గాలి, వెలుతురు ఉండే చోట పెడితే నెలరోజులైనా ఫ్రెష్‌గా ఉంటాయి. వీటిని ఫ్రిజ్‌లో పెడితే జిగురు వస్తుంది. ఉల్లి కూడా అంతే!

చాక్లెట్లు: చాలామంది పేరెంట్స్ చాక్లెట్లను ఫ్రిజ్‌లో పెట్టి పిల్లలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసి ఇస్తుంటారు. అయితే అలా ఫ్రిజ్‌లో పెట్టిన చాక్లెట్లు ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పైగా ఫ్రిజ్ లో పెట్టడం వల్ల చాక్లెట్లకు ఉండే సహజమైన రుచి, ఫ్లేవర్ దెబ్బతింటాయి. అయితే బయట పెట్టినా వీటిని ఎండలో కాకుండా కాంతి కిరణాలకు దూరంగా ఉంచడం మంచిది.

గుడ్లు: చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ తెరవగానే ఎగ్ ట్రేస్ దర్శనమిస్తాయి. అయితే ఎగ్స్‌ని ఎప్పుడూ ఫ్రిజ్‌లో పెట్టకూడదు. మార్కెట్లలో కూడా గుడ్లను ఫ్రిజ్‌లో ఉంచరు. వీలయినంత వరకు వీటిని బయట ఉంచితేనే బెటర్.


బ్రెడ్: బ్రెడ్‌ని ఫ్రిజ్‌లో ఉంచితే తొందరగా పాడవుతుంది. అది త్వరగా ఎండిపోతుంది. బ్రెడ్ ప్యాకెట్ ఓపెన్ చేసిన తర్వాత కూడా బయట ఉంచితే అది ఫ్రెష్‌గా ఉంటుంది.

బత్తాయి పండ్లు: సిట్రస్ యాసిడ్ ఉన్న బత్తాయిలు ఫ్రిజ్‌లో ఉంచితే త్వరగా పాడైపోతాయి.

తేనె, కాఫీ గింజలు, కెచప్, పీనట్ బటర్, దోసకాయలు, స్ట్రాబెర్రీస్‌లను ఫ్రిజ్‌లో పెట్టద్దు. మరేం చేయాలి.. అని చికాకు పడకండి. మరీ సంచులు సంచులు కాకుండా వారానికి సరిపడా కూరగాయలు, పండ్లు తెచ్చుకోండి చాలు. ఆ తర్వాత మళ్లీ తాజాగా తెచ్చుకుంటే సరి. అప్పుడు అనారోగ్యాలు మీ దరి చేరవు.

మీకు తెలుసా?

పిల్లలు, వృద్ధుల ఎముకలు దృఢంగా ఉండాలంటే..?



- పిల్లలకు ఎదిగే వయసులోనూ, వృద్ధులకూ ఎముకలు దృఢంగా మారాలంటే ప్రతిరోజు కొన్ని ఖర్జూరాలను ఇవ్వాలి. ముఖ్యంగా ఎండు ఖర్జూరాలను ప్రతిరోజు రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే గింజలు తీసేసి, వాటిని మిక్సీ పట్టి పిల్లలతో తాగించడం వల్ల ఎముకలు దృఢంగా మారడమే కాకుండా వారి శరీరానికి పోషకాలు లభిస్తాయి..
- రాగులు.. తృణధాన్యాలలో రాగులు కూడా ప్రత్యేకమైన స్థానాన్ని సొంతం చేసుకున్నాయి. వీటిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది కాబట్టి ఎదిగే పిల్లలకు రాగి పిండితో తయారు చేసిన ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల వారు మరింత ఆరోగ్యంగా తయారవుతారు.
- ఇక వీటితోపాటు మఖానాలు, పాలు, పెరుగు, బాదం, జున్ను, ఆకుకూరలు, చేపలు, గుడ్లు, చియా సీడ్స్ వంటివి డైట్ లో చేర్చితే వారు మరింత ఆరోగ్యంగా ఉండటమే కాకుండా వారి ఎముకల దృఢత్వాన్ని కూడా పెంపొందించవచ్చు.

సినిమా

జిన్నా నా మనసుకు దగ్గరైన సినిమా

– మంచు విష్ణు


పాయల్ రాజ్‌పుత్, మంచు విష్ణు, సన్నీ లియోన్

''మా ఫ్యాన్స్ ప్రేమ, అభిమానం కోసమే మేం సినిమాలు చేసేది. అభిమానులు లేకపోతే మేము లేము. నా మనసుకి దగ్గరైన సినిమా 'జిన్నా'' అని హీరో మంచు విష్ణు అన్నారు. ఈశాన్ సూర్య దర్శకత్వంలో మంచు విష్ణు హీరోగా, పాయల్ రాజ్‌పుత్, సన్నీ లియోన్ హీరోయిన్లుగా తెరకెక్కుతోన్న చిత్రం 'జిన్నా'. అవ్రామ్ భక్త మంచు సమర్పణలో అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ– ''జిన్నా' చిత్రంలో నా బంగారు తల్లులు అరియానా, వివియానా (విష్ణు కుమార్తెలు) పాట పాడారు. నేను డౌన్‌లో ఉన్న టైమ్‌లో దర్శకుడు నాగేశ్వరరెడ్డిగారు 'దేనికైనా రెడీ'తో సూపర్ హిట్ ఇచ్చారు. 'ఢీ' వంటి హిట్ ఇచ్చిన శ్రీను వైట్లగారి తర్వాత నన్ను అంతలా మెప్పించాడు సూర్య. ఈ చిత్రంలో హీరోయిన్లుగా సన్నీ, పాయల్ అనగానే ఇక నన్ను ఎవరు చూస్తారనుకున్నా (నవ్వుతూ)'' అన్నారు. చిత్ర క్రియేటివ్ ప్రొడ్యూసర్, స్క్రిప్ట్ రైటర్ కోన వెంకట్ మాట్లాడుతూ– ''విష్ణు, నా కాంబినేషన్‌లో వచ్చిన 'ఢీ, దేనికైనా రెడీ' బ్లాక్ బస్టర్స్ అయ్యాయి. ఆ రెండింటినీ మించిన హిట్ 'జిన్నా' అవుతుంది'' అన్నారు. ''జిన్నా' చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎన్నో సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి'' అన్నారు ఈశాన్ సూర్య. 'టీజర్ జస్ట్ శాంపిల్.. పిక్చర్ అదిరిపోతుంది' అన్నారు పాయల్. ''మా టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశాం. ఈ టీమ్‌తో వర్క్ చేయడం ఫ్యామిలీతో ఉన్నట్టు అనిపించింది'' అన్నారు సన్నీ లియోన్. ఈ కార్యక్రమంలో జి. నాగేశ్వర రెడ్డి, అనూప్ రూబెన్స్ పాల్గొన్నారు.


సమంత

చాలా జాగ్రత్తగా ఉండాలి!

''యశోదా.. కంగ్రాట్స్ .. నువ్వు ప్రెగ్నెంట్‌వి.. మొదటి మూడు నెలలు చాలా జాగ్రత్తగా ఉండాలి'' అంటూ ఓ డాక్టర్ చెబుతున్న డైలాగ్‌తో 'యశోద' టీజర్ రిలీజ్ అయింది. సమంత లీడ్ రోల్‌లో హరి–హరీష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'యశోద'. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. 'యశోద'లో సమంత గర్భవతిగా కనిపించనున్నారని టీజర్ స్పష్టం చేసింది. ప్రెగ్నెంట్ లేడీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్ ఆమెకు చెబుతుంటే... అందుకు విరుద్ధంగా ఆమె జీవితంలో ఘటనలు జరుగుతున్నట్లు టీజర్‌లో చూపించారు. శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ– ''యశోద' టీజర్‌ని జాతీయ స్థాయిలో దాదాపు 1400లకు పైగా థియేటర్లలో విడుదల చేశాం.. ఇన్ని థియేటర్లలో టీజర్ విడుదల చేయడం ఇదే ప్రథమం. ఇదొక సీట్ ఎడ్జ్ యాక్షన్ థ్రిల్లర్. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నాం.. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్, ఉన్ని ముకుందన్, రావు రమేష్, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: ఎం. సుకుమార్, లైన్ ప్రొడ్యూసర్: విద్య శివలెంక, సహనిర్మాత: చింతా గోపాల కృష్ణారెడ్డి.

పరాక్రమవంతుడి గాథ


సూర్య

సూర్య శక్తిమంతమైన పాత్రలో రూపొందనున్న తాజా చిత్రం మోషన్ పోస్టర్ విడుదలైంది. శివ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ పతాకాలపై వంశీ, ప్రమోద్, జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. సూర్యకి ఇది 42వ సినిమా. ఈ చిత్రం మోషన్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఒక పరాక్రమవంతుడి గాథ అనే క్యాప్షన్‌తో ఈ మోషన్ పోస్టర్ సాగుతుంది. అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ చిత్రంగా శివ తెరకెక్కించనున్నారని పోస్టర్ స్పష్టం చేస్తోంది. ''త్వరలో మరిన్ని విశేషాలు తెలియజేస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త.

ఒక ముత్తు జీవితం

శింబు హీరోగా గౌతమ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన మూడో చిత్రం 'వెందు తనిందదు కాడు'. సిద్ధీ ఇద్నానీ హీరోయిన్‌గా నటించారు. ఇషారి కె. గణేష్ నిర్మించిన ఈ తమిళ చిత్రాన్ని 'ది లైఫ్ ఆఫ్ ముత్తు' పేరుతో తెలుగులో శ్రీ స్రవంతి మూవీస్‌పై నిర్మాత 'స్రవంతి' రవికిషోర్ రిలీజ్ చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 15న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా 'స్రవంతి' రవికిషోర్ మాట్లాడుతూ– ''ఈ చిత్రం ట్రైలర్ పాజిటివ్‌గా ఉందనిపించింది. శింబు యాక్టింగ్, గౌతమ్ మీనన్ టేకింగ్, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణ. ఇంతకు ముందు మా సంస్థలో అనువదించిన 'నాయకుడు', 'పుష్పక విమానం', 'రెండు తోకల పిట్ట', 'రఘువరన్ బీటెక్' చిత్రాలు తెలుగులో హిట్ సాధించాయి. ఇప్పుడు 'ది లైఫ్ ఆఫ్ ముత్తు'తో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం తెలుగువారికి కచ్చితంగా నచ్చుతుంది'' అన్నారు.


సిద్ధీ, శింబు

శ్రీవల్లి కళ్యాణంకి శ్రీకారం


రామ సత్యనారాయణ, శ్రీనివాస్, రాఘవేంద్ర రావు

చిన్న చిత్రాల నిర్మాతగా కెరీర్‌ని ఆరంభించిన తుమ్మలపల్లి రామసత్యనారాయణ నూరవ చిత్రాన్ని నిర్మించే సన్నాహాల్లో ఉన్నారు. భీమవరం టాకీస్‌పై ఈ ల్యాండ్ మార్క్ చిత్రాన్ని కె. రాఘవేంద్ర రావుతో నిర్మించనున్నట్లు శుక్రవారం రామసత్యనారాయణ తెలిపారు. నేడు రామసత్యనారాయణ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ''త్వరలోనే 'శ్రీవల్లి కళ్యాణం' చిత్రం షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది విడుదల చేస్తాం. సుమన్, రవళి జంటగా నిర్మించిన 'ఎస్.పి. సింహ'తో నిర్మాతగా నా కెరీర్ చిన్నగా ఆరంభమైంది. ఆ తర్వాత ఎన్నో చిత్రాలు నిర్మించాను. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తీసిన 'ఐస్‌క్రీమ్' పార్ట్ వన్, పార్ట్ టూలతో నిర్మాతగా నా కెరీర్ పుంజుకుంది. 'ట్రాఫిక్', 'వీరుడొక్కడే', 'బచ్చన్', 'శీనుగాడి లవ్ స్టోరీ' తదితర అనువాద చిత్రాలు లాభాలతోపాటు ఆత్మసంతృప్తిని ఇచ్చాయి. ఈ ఏడాది యండమూరి దర్శకత్వంలో సునీల్–బిగ్ బాస్ కౌశల్‌తో 'అతడు ఆమె ప్రియుడు' నిర్మించాను. యండమూరి కథతో వర్మ డైరెక్షన్‌లో 'తులసి తీర్థం' త్వరలో మొదలు కానుంది. అలాగే రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో నిర్మించనున్న నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'శ్రీవల్లి కళ్యాణం' ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి కావచ్చాయి'' అన్నారు.

నేను స్టూడెంట్ సార్


గణేష్

బెల్లంకొండ గణేష్ హీరోగా నటించిన ద్వితీయ చిత్రం 'నేను స్టూడెంట్ సార్!'. డైరెక్టర్ తేజ శిష్యుడు రాఖీ ఉప్పలపాటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో 'నాంది' వంటి హిట్ సినిమా నిర్మించిన 'నాంది' సతీష్ వర్మ 'నేను స్టూడెంట్ సార్!'ని నిర్మించారు. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా 'నాంది' సతీష్ మాట్లాడుతూ– ''వైవిధ్యమైన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రమిది. దర్శకుడు కృష్ణ చైతన్య మంచి కథ అందించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి'' అన్నారు. సముద్ర ఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్, ప్రమోదిని ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వరసాగర్, కెమెరా: అనిత్ మధాడి.

మాస్ అజయ్


అజయ్

'బిగ్ బాస్' ఫేమ్ అజయ్ కతుర్వార్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'అజయ్ గాడు'. భానుశ్రీ, శ్వేతా మెహతా హీరోయిన్లుగా నటించారు. చందనా కొప్పిశెట్టి సహకారంతో అజయ్ కుమార్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అజయ్ కతుర్వార్ నిర్మించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని హీరో సత్యదేవ్ విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ''అజయ్ గాడు' టైటిల్ అందర్నీ ఆకట్టుకుంటోంది. మాస్ క్యారెక్టర్‌లో అజయ్ అలరించనున్నారు. త్వరలోనే టీజర్‌ను విడుదల చేయనున్నాం'' అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్ కొడగండ్ల, సుమంత్ బాబు, ప్రతీక్, మణి జెన్నా, సిద్ధార్థ్, కెమెరా: అజయ్ నాగ్, హర్ష హరి జాస్తి, నేపథ్య సంగీతం: సిద్ధార్థ్ శివుని.

అహింస అయినప్పటికీ...


అభిరామ్

దగ్గుబాటి అభిరామ్, గీతిక జంటగా నటించిన చిత్రం 'అహింస'. తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సదా, కమల్ కామరాజు కీలక పాత్రలు పోషించారు. పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ''యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. 'అహింస' అనే టైటిల్ ఉన్నప్పటికీ యాక్షన్ డోస్ హెవీగా ఉంటుంది'' అని చిత్రబృందం పేర్కొంది. రజత్ బేడీ, రవి కాలే, మనోజ్ టైగర్, కల్పలత, దేవీ ప్రసాద్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఆర్పీ పట్నాయక్, కెమెరా: సమీర్ రెడ్డి.

స్టాక్‌ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్ ▲ 105	నిఫ్టీ ▲ 35
59,793	17,833

మరిన్ని బిజినెస్‌ వార్తల కోసం 'సాక్షి ప్లస్‌' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్‌	12,099	▲	237
డోజోన్స్‌	32,118	▲	344
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,351	▲	89
డాక్స్‌	13,088	▲	184
షాంఘై	3,262	▽	26
నికాయ్‌	28,215	▽	149

•అమెరికా •బ్రిటన్‌ •జర్మనీ •చైనా •జపాన్‌

ఒమేగా సీకి 'విక్టర్‌'



హైదరాబాద్, బిజినెస్‌ బ్యూరో: ఎలక్ట్రిక్‌ వాహనాల తయారీలో ఉన్న ఒమేగా సీకి మొబిలిటీ.. సరుకు రవాణా కోసం విక్టర్‌ పేరుతో ఈ–త్రీ వీలర్‌ను ప్రవేశపెట్టింది. ఒకసారి చార్జ్‌ చేస్తే 250 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ ప్రకటించింది. సబ్సిడీ పోను ఢిల్లీ ఎక్స్‌షోరూంలో పరిచయ ఆఫర్‌లో ధర రూ.5 లక్షలు. 20 కిలోవాట్‌ అవర్‌ బ్యాటరీ పొందుపరిచారు. రూ.9,999 చెల్లించి బుక్‌ చేసుకోవచ్చు. నవంబర్‌ నుంచి డెలివరీలు ఉంటాయి. భారీ డిమాండ్‌ కారణంగా వచ్చే ఏడాది భారత ఎలక్ట్రిక్‌ వాహన రంగం రెండంకెల వృద్ధి నమోదు చేస్తుందని ఒమేగా సీకి మొబిలిటీ సీఎండీ ఉదయ్‌ నారంగ్‌ తెలిపారు.

టియాగో ఎలక్ట్రిక్‌ వస్తోంది



హైదరాబాద్, బిజినెస్‌ బ్యూరో: వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్‌ నుంచి మరో ఈవీ ఎంట్రీ ఇస్తోంది. ఈ నెలాఖరులోగా టియాగో ఎలక్ట్రిక్‌ వెహికల్‌ రంగ ప్రవేశం చేయనుంది. ఇప్పటికే కంపెనీ నెక్సాన్‌ ఈవీ, టిగోర్‌ ఈవీ, ఎక్స్‌ప్రెస్‌–టి మోడళ్లను విక్రయిస్తోంది. నెక్సాన్‌ ఈవీ, టిగోర్‌ ఈవీ వ్యక్తిగత వాహన విభాగానికి, ఎక్స్‌ప్రెస్‌–టి క్యాబ్‌ సెగ్మెంట్‌ కోసం రూపొందించారు. వచ్చే అయిదేళ్లలో 10 రకాల ఎలక్ట్రిక్‌ మోడళ్లను ప్రవేశపెట్టాలన్నది కంపెనీ లక్ష్యం.

కోడిగుడ్లు (హోల్‌సేల్‌-నెక్‌ / 100కు రూ.లలో)

10-9-2022	
విశాఖ	475–00
చిత్తూరు	473–00
ఈస్ట్, వెస్ట్‌ గోదావరి	445–00
విజయవాడ	445–00
రిటైల్‌ ధర (డజను)	66.00
9-9-2022 ఫామ్‌ ధర...	
హైదరాబాద్‌	400–00
వరంగల్‌	402–00
రిటైల్‌ ధర	4.55

అక్రమ రుణ యాప్‌లకు చెక్‌!


- కట్టడికి పటిష్ట చర్యలు...
- అధికారులతో సమావేశంలో ఆర్థిక మంత్రి సీతారామన్‌ నిర్ణయం



న్యూఢిల్లీ: డిజిటల్‌ మోసాల ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో అక్రమ రుణాల యాప్‌లను కట్టడి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా చట్టబద్ధంగా అనుమతులు పొందిన యాప్‌ల లిస్టును రిజర్వ్‌ బ్యాంక్‌ తయారు చేయనుండగా, అవి మాత్రమే యాప్‌ స్టోర్స్‌లో అందుబాటులో ఉండేలా ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ (మెయిటీ) జాగ్రత్తలు తీసుకోనుంది. వివిధ శాఖలు, ఆర్‌బీఐ అధికారులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. వీటి ప్రకారం మనీ లాండరింగ్‌ కోసం ఉపయోగించేందుకు అద్దెపై తీసుకుని ఉండొచ్చని భావిస్తున్న ఖాతాలను ఆర్‌బీఐ పర్యవేక్షించనుంది. అలాగే నాన్‌–బ్యాంకింగ్‌ ఫైనాన్షియల్‌ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీ) దుర్వినియోగం కాకుండా నిద్రాణంగా ఉంటున్న సంస్థల లైసెన్సులను సమీక్షించడం లేదా రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటుంది. అలాగే నిర్దిష్ట కాల వ్యవధిలో పేమెంట్‌ అగ్రిగేటర్ల రిజిస్ట్రేషన్‌ పూర్తయ్యేలా చూడటం, నమోదు చేసుకోని అగ్రిగేటర్లను కార్యకలాపాలు నిర్వహించనివ్వకపోవడం వంటి అంశాలపై దృష్టి పెడుతుంది.

ఇక ఇలాంటి యాప్‌లు విస్తరించకుండా డొల్ల కంపెనీలను గుర్తించి, వాటిని డీ–రిజిస్టర్‌ చేసే బాధ్యత కార్పొరేట్‌ వ్యవహారాల శాఖ తీసుకుంటుంది. అలాగే కస్టమర్లు, బ్యాంకు ఉద్యోగులు, చట్టాలు అమలు చేసే ఏజెన్సీలు, ఇతర వర్గాల్లోనూ సైబర్‌ భద్రతపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ, ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ విభాగాల కార్యదర్శులు, ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్, ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ తదితరులు పాల్గొన్నారు. అక్రమ రుణాల యాప్‌లు, మనీ లాండరింగ్, పన్ను ఎగవేతలు, డేటా ఉల్లంఘన తదితర అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

17,800 పైకి నిఫ్టీ



- సెన్సెక్స్‌ లాభం 105 పాయింట్లు
- సూచీలకు రెండోరోజూ లాభాలే
- కలిసొచ్చిన అంతర్జాతీయ సంకేతాలు

ముంబై: సానుకూల అంతర్జాతీయ సంకేతాల అండతో దేశీయ స్టాక్‌ సూచీలు రెండోరోజూ లాభపడ్డాయి. సెన్సెక్స్‌ 105 పాయింట్లు పెరిగి 59,793 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 35 పాయింట్లు బలపడి 17,833 వద్ద నిలిచింది. క్రూడాయిల్‌ ధరలు చల్లబడటం, విదేశీ ఇన్వెస్టర్ల వరుస కొనుగోళ్లు, రూపాయి రికవరీ అంశాలు కలిసొచ్చాయి. ఐటీ, బ్యాంక్, మెటల్‌ షేర్లకు డిమాండ్‌కు నెలకొంది. టెలికం, క్యాపిటల్‌ గూడ్స్, సిమెంట్, రియల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ. 2,132 కోట్ల షేర్లను కొన్నారు. దేశీయ ఇన్వెస్టర్లు రూ.1,167 కోట్ల షేర్లను అమ్మేశారు. ఈసీబీ, ఫెడ్‌ రిజర్వ్‌ వడ్డీరేట్ల పెంపు, కఠిన ద్రవ్య విధాన వైఖరి అంశాలను డిస్కౌంట్‌ చేసుకున్న తర్వాత ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు లాభాలతో ట్రేడ్‌ అవుతున్నాయి. సెన్సెక్స్‌ వరుస ర్యాలీతో గడిచిన రెండురోజుల్లో స్టాక్‌ మార్కెట్లో రూ.2.16 లక్షల కోట్ల సంపద సృష్టి జరిగింది. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈ కంపెనీల మొత్తం మార్కెట్‌ విలువ జీవితకాల రికార్డు స్థాయి రూ.283 లక్షల కోట్లకు చేరింది. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్‌ 990 పాయింట్లు, నిఫ్టీ 294 పాయింట్లు లాభపడ్డాయి. దీంతో స్టాక్‌ సూచీల రెండువారాల వరుస నష్టాలకు స్వస్తి పలికినట్లైంది.

''సెన్సెక్స్‌ సాంకేతికంగా కీలకమైన 60 వేల స్థాయిపైకి చేరిన తర్వాత లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. నిఫ్టీ 18 వేల కీలక నిరోధాన్ని ఛేదించాల్సి ఉంటుంది. స్టాక్‌ మార్కెట్లో ఒడిదుడుకులను సూచించే వీఐఎక్స్‌ ఇండెక్స్‌ 3% క్షీణించి 17.7 స్థాయికి దిగివచ్చింది. రానున్న రోజుల్లోనూ ప్రపంచ పరిణామాలే కీలకం కానున్నాయి'' అని రెలిగేర్‌ బ్రోకింగ్‌ రీసెర్చ్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ అజిత్‌ మిశ్రా తెలిపారు.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- లండన్‌ మెటల్‌ ఎక్స్ఛేంజీలో అల్యూమినియం, కాపర్‌ ధరలు పెరగడంతో హిందాల్కో షేరు ఒకటిన్నర శాతం లాభపడి రూ.426 వద్ద నిలిచింది.
- ఐటీ షేర్ల ర్యాలీలో భాగంగా టెక్‌ మహీంద్రా షేరు మూడుశాతం లాభపడి రూ.1,127 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌ సూచీలోని అత్యధికంగా లాభపడిన షేరు ఇదే.

ఈ ఏడాదే ఏడబ్ల్యూఎస్‌ హైదరాబాద్‌ కార్యకలాపాలు

గురుగ్రామ్‌: క్లౌడ్‌ కంప్యూటింగ్‌ కంపెనీ అమెజాన్‌ వెబ్‌ సర్వీసెస్‌ (ఏడబ్ల్యూఎస్‌) హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రీజియన్‌ కార్యకలాపాలు ఈ ఏడాదే ప్రారంభించనుంది. కంపెనీ వైస్‌ ప్రెసిడెంట్‌ మ్యాక్స్‌ పీటర్సన్‌ ఈ విషయం వెల్లడించారు. హైదరాబాద్‌ ఏడబ్ల్యూఎస్‌ రీజియన్‌లో మూడు జోన్‌లు ఉంటాయని, ప్రతి జోన్‌లో ముందుగా రెండు డేటా సెంటర్లతో ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. కంపెనీ తమ తొలి ఏడబ్ల్యూఎస్‌ రీజియన్‌ను 2016లో ముంబైలో ప్రారంభించింది. ఇప్పటివరకూ స్థానిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాల కల్పన తదితర అంశాలపై భారత్‌లో 3.71 బిలియన్‌ డాలర్లు ఇన్వెస్ట్‌ చేసినట్లు ఏడబ్ల్యూఎస్‌ సదస్సులో పాల్గొన్న సందర్భంగా పీటర్సన్‌ పేర్కొన్నారు. క్వాంటమ్‌ కంప్యూటింగ్‌ అంశంపై పరిశోధనలకు కొత్త బ్యాచ్‌ను కూడా ఆయన ప్రకటించారు.

బులియన్‌ రూ.లలో

ముంబై			
బంగారం (99.9 స్వచ్ఛత)	50,877	▼	25
బంగారం (99.5 స్వచ్ఛత)	50,673	▼	26
వెండి (కిలో)	54,700	▲	1,204

అదానీ రుణ మదింపులో సవరణ

క్రెడిట్‌సైట్స్‌ తాజా వివరణ



న్యూఢిల్లీ: ప్రైవేట్‌ రంగ దిగ్గజం అదానీ గ్రూప్‌ రుణాలపై ఫిచ్‌ గ్రూప్‌ కంపెనీ క్రెడిట్‌సైట్స్‌ తాజాగా మాట మార్చింది. అదానీ గ్రూప్‌ యాజమాన్యంతో చర్చల తదుపరి రెండు కంపెనీల రుణ మదింపులో పొరపాట్లు జరిగినట్లు కొత్తగా జారీ చేసిన నోట్‌లో పేర్కొంది. అయితే గ్రూప్‌ అధిక రుణ భారాన్ని మోస్తున్నట్లు తెలియజేసింది. దీంతో తొలుత ఇచ్చిన ఇన్వెస్ట్‌మెంట్‌ సిఫారసుల విషయంలో ఎలాంటి మార్పులనూ చేపట్టడంలేదని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్‌పై ఆగస్ట్‌ 23న ప్రకటించిన నివేదికలో రెండు కంపెనీల రుణ మదింపులో పొరపాట్లు జరిగినట్లు క్రెడిట్‌సైట్స్‌ వెల్లడించింది. గ్రూప్‌ అత్యంత భారీగా రుణగ్రస్తమైనట్లు గతంలో పేర్కొంది. పరిస్థితులు వికటిస్తే రుణ ఊబిలో కూరుకుపోవడంతో పాటు డిఫాల్ట్‌ అయ్యే అవకాశమున్నట్లు అభిప్రాయపడింది. కాగా.. తాజా నోట్‌లో అదానీ గ్రూప్‌నకు అత్యధిక స్థాయిలో రుణాలున్నట్లు మాత్రమే పేర్కొంది. వీటిపై స్పందనగా అదానీ గ్రూప్‌ నిర్వహణ లాభ నిష్పత్తితో పోలిస్తే నికర రుణభారం మెరుగుపడినట్లు ప్రకటించింది. గ్రూప్‌లోని కంపెనీలు నిలకడగా రుణ భారాన్ని తగ్గించుకుంటున్నట్లు తెలియజేసింది. గత తొమ్మిదేళ్లలో ఇబిటాతో నికర రుణ నిష్పత్తి 7.6 రెట్ల నుంచి 3.2 రెట్లకు తగ్గినట్లు వివరించింది.

పొరపాట్లు ఇలా

అదానీ గ్రూప్‌లోని అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పవర్‌ రుణాల విషయంలో లెక్కల్లో తప్పులు దొర్లినట్లు క్రెడిట్‌సైట్స్‌ పేర్కొంది. అదానీ ట్రాన్స్‌మిషన్‌ ఇబిటా అంచనాలను తాజాగా రూ. 4,200 కోట్ల నుంచి రూ. 5,200 కోట్లకు సవరించింది. ఇక అదానీ పవర్‌ స్థూల రుణ అంచనాలను రూ. 58,200 కోట్ల నుంచి రూ. 48,900 కోట్లకు తగ్గించింది. అయితే ఈ సవరణలతో ఇన్వెస్ట్‌మెంట్‌ రికమండేషన్స్‌లో ఎలాంటి మార్పులనూ చేపట్టలేదని క్రెడిట్‌సైట్స్‌ తెలియజేసింది.

ఈక్విటీ ఫండ్స్‌కు తగ్గిన ఆదరణ

- ఆగస్టులో రూ.6,120 కోట్లు రాక
- జూలైతో పోలిస్తే క్షీణత
- డెట్‌ పథకాల్లోకి రూ.49,164 కోట్లు



న్యూఢిల్లీ: ఈక్విటీ మ్యూచువల్‌ ఫండ్స్‌లోకి పెట్టుబడుల రాక క్రమంగా తగ్గుతోంది. ఆగస్టులో కేవలం రూ.6,120 కోట్ల వరకే వచ్చాయి. అంతకు ముందు నెలలో (జూలై) వచ్చిన రూ.8,898 కోట్లతో పోలిస్తే 30 శాతం తగ్గాయి. అంతేకాదు ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.15,890 కోట్లు, మే నెలలో రూ.18,529 కోట్లు, జూన్‌లో రూ.15,495 కోట్ల చొప్పున వచ్చిన పెట్టుబడులు.. తర్వాతి రెండు నెలల్లో గణనీయంగా తగ్గుముఖం పట్టినట్టు తెలుస్తోంది. మ్యూచువల్‌ ఫండ్స్‌ అసోసియేషన్‌ (యాంఫి) విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే.. ఆగస్టులో వచ్చిన పెట్టుబడులు 2021 అక్టోబర్‌ (రూ.5,215 కోట్లు) తర్వాత అత్యంత కనిష్ట స్థాయి కావడం గమనార్హం. అయితే, ఈక్విటీల్లోకి నికర పెట్టుబడుల రాక 18వ నెలలోనూ నమోదైంది.

సిప్‌ ద్వారా రూ.12,693 కోట్లు..: ఫ్లెక్సీక్యాప్, లార్జ్‌ అండ్‌ మిడ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌ ఫండ్స్‌లోకి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి. కొత్త పథకాల ఆవిష్కరణపై సెబీ నియంత్రణ ఎత్తివేయడంతో ఏఎంసీలు పలు కొత్త పథకాల ద్వారా నిధులు సమీకరించాయి. హైబ్రిడ్‌ పథకాల నుంచి ఇన్వెస్టర్లు రూ.6,601 కోట్లను వెనక్కి తీసుకున్నారు. బంగారం ఎక్స్ఛేంజ్‌ ట్రేడెడ్‌ ఫండ్స్‌ నుంచి రూ.38 కోట్లు బయటకు వెళ్లిపోయాయి. సిస్టమ్యాటిక్‌ ఇన్వెస్ట్‌మెంట్‌ ప్లాన్‌ (సిప్‌) రూపంలో ఆగస్టులో రూ.12,693 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సిప్‌ ఖాతాల సంఖ్య అత్యంత గరిష్ట స్థాయి 5.71 కోట్లకు చేరింది.

డెట్‌లోకి భారీగా..

ఇక డెట్‌ మ్యూచువల్‌ ఫండ్స్‌లోకి ఆగస్టులో రూ.49,164 కోట్లు వచ్చాయి. జూలైలో వచ్చిన రూ.4,930 కోట్లతో పోలిస్తే పది రెట్లు పెరిగాయి.

నేడు ఇంగ్లండ్, భారత మహిళల తొలి టి20

కామన్వెల్త్‌ గేమ్స్‌ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన చోటే భారత మహిళలు ఇప్పుడు ఇంగ్లండ్‌పై గెలిచేందుకు శ్రమించనున్నారు. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా ఇరుజట్ల మధ్య తొలి పోట్టీ మ్యాచ్‌ నేడు చెస్టర్‌ లీ స్ట్రీట్‌లో జరుగుతుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న హర్మన్‌ప్రీత్‌ సేన ఫినిషింగ్‌ లోపాలతో 'బంగారం'లాంటి అవకాశాన్ని చేజార్చుకుంది. బ్యాటింగ్‌లో అప్పటి దాకా బాగా ఆడే అమ్మాయిలు విజయానికి చేరువగా వచ్చి చేతులెత్తేయడం ఐసీసీ ఈవెంట్లలో పరిపాటిగా మారింది. అయితే ఇకపై ఆ పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటామని కెప్టెన్‌ హర్మన్‌ప్రీత్‌ కౌర్‌ తెలిపింది. 'కామన్వెల్త్‌లో మేం బాగా ఆడాం. కానీ ఇంకా మెరుగవ్వాలి. లోపాలు సరిదిద్దుకోవాల్సి వుంది' అని కెప్టెన్‌ చెప్పింది. రా.గం. 11.30 నుంచి జరిగే మ్యాచ్‌ను సోనీ టెన్‌–1 చానెల్‌ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.



శ్రీలంక 'హ్యాట్రిక్‌'

- పాక్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు
- ఆసియా కప్‌

దుబాయ్‌: ఆసియా కప్‌ టి20 టోర్నమెంట్‌లో శ్రీలంక 'సూపర్‌–4'లో హ్యాట్రిక్‌ విజయాలు సాధించింది. ఫైనల్‌కు ముందు ప్రాక్టీస్‌లా శుక్రవారం జరిగిన 'సూపర్‌–4' ఆఖరి పోరులో శ్రీలంక 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్‌ 19.1 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌటైంది. లంక బౌలర్లు సమష్టిగా పాక్‌ ఇన్నింగ్స్‌ను కూల్చారు. ఓపెనర్, కెప్టెన్‌ బాబర్‌ ఆజమ్‌ (29 బంతుల్లో 30; 2 ఫోర్లు), నవాజ్‌ (18 బంతుల్లో 26; 1 ఫోర్, 2 సిక్స్‌లు)లు మాత్రమే కాస్త మెరుగనిపించారు. ఫామ్‌లో ఉన్న రిజ్వాన్‌ (14), ఫఖర్‌ జమన్‌ (13), ఇఫ్తికార్‌ (13) తేలిగ్గానే వికెట్లను సమర్పించుకున్నారు. లంక బౌలర్లలో 'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌' హసరంగ 3 వికెట్లు పడగొట్టగా, తీక్షణ, మదుశన్‌ రెండేసి వికెట్లు తీశారు. ధనంజయ, చమికలకు చెరో వికెట్‌ దక్కింది. అనంతరం సునాయాస లక్ష్యాన్ని శ్రీలంక 17 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసి గెలిచింది. టాపార్డర్‌లో ఓపెనర్‌ కుశాల్‌ (0), గుణతిలక (0) డకౌట్‌ కావడంతో లంక 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ధనంజయ డిసిల్వా (9) కూడా నిరాశపరిచాడు. ఈ దశలో మరో ఓపెనర్‌ నిసాంక (48 బంతుల్లో 55 నాటౌట్‌; 5 ఫోర్లు, 1 సిక్స్‌) బాధ్యతగా ఆడి జట్టును గెలిపించాడు. రాజపక్స (19 బంతుల్లో 24; 2 సిక్సర్లు), కెప్టెన్‌ షనక (16 బంతుల్లో 21; 1 ఫోర్, 2 సిక్స్‌లు) నిసాంకకు అండగా నిలిచారు. ఈ రెండు జట్ల మధ్య ఆదివారం ఇక్కడే తుదిపోరు జరుగుతుంది.


హసరంగ

అటు అన్స్‌... ఇటు ఇగా


జబర్‌


స్వియాటెక్‌

- మహిళల సింగిల్స్‌ తుది పోరుకు జబర్, స్వియాటెక్‌
- సెమీస్‌లో గార్సియా, సబలెంకా చిత్తు
- యూఎస్‌ ఓపెన్‌ గ్రాండ్‌స్లామ్‌ టోర్నీ

న్యూయార్క్‌: ఈ సీజన్‌ ఆఖరి గ్రాండ్‌స్లామ్‌ టెన్నిస్‌ టోర్నీ యూఎస్‌ ఓపెన్‌లో మహిళల సింగిల్స్‌లో కొత్త విజేతను చూడొచ్చు. ప్రపంచ నంబర్‌వన్‌ ఇగా స్వియాటెక్‌ (పోలండ్), ఐదో సీడ్‌ అన్స్‌ జబర్‌ (ట్యునీషియా) తొలిసారిగా యూఎస్‌ ఓపెన్‌లో టైటిల్‌ పోరుకు అర్హత సంపాదించారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున జరిగిన మహిళల సింగిల్స్‌ సెమీఫైనల్లో వరల్డ్‌ నంబర్‌వన్‌ స్వియాటెక్‌ 3–6, 6–1, 6–4తో ఆరోసీడ్‌ అరియానా సబలెంక (బెలారస్‌)పై గెలుపొందగా, జబర్‌ 6–1, 6–3తో 17వ సీడ్‌ కరొలిన్‌ గార్సియా (ఫ్రాన్స్‌)ను ఓడించింది. శనివారం రాత్రి జరిగే ఫైనల్లో స్వియాటెక్‌తో జబర్‌ తలపడుతుంది. స్వియాటెక్‌కు యూఎస్‌ ఓపెన్‌ ఫైనల్‌ కొత్త కానీ... ఆమె ఖాతాలో రెండు గ్రాండ్‌స్లామ్‌ టైటిళ్లున్నాయి. 2020, 2022లలో ఈ పోలండ్‌ స్టార్‌ ఫ్రెంచ్‌ ఓపెన్‌ గెలుచుకుంది. మరో వైపు జబర్‌ ఈ సీజన్‌లో వరుసగా రెండో గ్రాండ్‌స్లామ్‌లో ఫైనల్‌ చేరింది. వింబుల్డన్‌లో రన్నరప్‌గా నిలిచిన ట్యునీషియా అమ్మాయి ఈ సారి 'గ్రాండ్‌' ముచ్చట తీర్చుకోవాలనే పట్టుదలతో ఉంది.

శ్రమించిన టాప్‌సీడ్‌...

తొలి సెమీ ఫైనల్లో టాప్‌సీడ్‌ స్వియాటెక్‌కు ప్రత్యర్థి సబలెంక నుంచి గట్టి పోటీ ఎదురైంది. మొదటి సెట్‌లో రెండుసార్లు సర్వీస్‌ను బ్రేక్‌ చేసిన సబలెంక అదే ఉత్సాహంతో సుదీర్ఘంగా జరిగిన ఐదో గేమ్‌ను గెలుచుకుంది. 8, 9 గేమ్‌లను చకచకా ముగించి తొలిసెట్‌ను వశం చేసుకుంది. తర్వాత రెండో సెట్‌లో స్వియాటెక్‌ పుంజుకోవడంతో సబలెంక చేతులెత్తేసింది. వరుస రెండు గేముల్ని అవలీలగా గెలుచుకున్న స్వియాటెక్‌కు మూడో గేమ్‌లో పోటీ ఎదురైంది. ఆ గేమ్‌ సబలెంక గెలిచినా...

తదుపరి మూడు గేముల్లో తన రాకెట్‌ పదునేంటో చూపించిన స్వియాటెక్‌ 6–1తో సెట్‌ నెగ్గింది. నిర్ణాయక మూడో సెట్లో ఆరంభంలో దూకుడుగా ఆడిన సబలెంక 2–0తో ముందంజలో నిలిచింది. ఈ దశలో మూడు, నాలుగు గేముల్లో ఏస్‌లు, విన్నర్లు కొట్టిన ఫ్రెంచ్‌ ఓపెన్‌ చాంపియన్‌ 2–2తో సమం చేసింది. ఆ తర్వాత రెండు గేముల్ని పట్టుదలగా ఆడిన బెలారస్‌ స్టార్‌ 4–2తో ఒత్తిడి పెంచింది. ఈ దశలో నంబర్‌వన్‌ తన అసలైన ప్రదర్శనతో వరుసగా నాలుగు గేములు గెలిచింది. 2 ఏస్‌లు సంధించిన స్వియాటెక్‌ 3 డబుల్‌ఫాల్ట్‌లు, 31 అనవసర తప్పిదాలు చేయగా, సబలెంక 4 ఏస్‌లు కొట్టి ఏడుసార్లు డబుల్‌ఫాల్ట్‌లు చేసింది. 44 అనవసర తప్పిదాలు చేసింది. రెండో సెమీఫైనల్లో ఐదో సీడ్‌ జబర్‌ అలవోకగా ప్రత్యర్థి ఆటకట్టించింది. 8 ఏస్‌లతో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వని జబర్‌ వరుస సెట్లలో కేవలం 66 నిమిషాల్లోనే సెమీస్‌ మ్యాచ్‌ను ఏకపక్షంగా 21 విన్నర్లు కొట్టిన జబర్‌ 15 అనవసర తప్పిదాలు చేయగా, రెండు ఏస్‌లు సంధించిన గార్సియా, 23 అనవసర తప్పిదాలు చేసింది.

'కోహినూర్‌' నీరజ్‌

- డైమండ్‌ లీగ్‌ ఫైనల్స్‌లో విజేతగా నిలిచిన స్టార్‌
- 88.44 మీటర్లు దూసుకెళ్లిన జావెలిన్‌



జ్యూరిచ్‌: అంతర్జాతీయ వేదికలపై భారత స్టార్‌ అథ్లెట్‌ నీరజ్‌ చోప్రా విజయ ప్రస్థానం కొనసాగుతూనే ఉంది. ఒలింపిక్స్‌ స్వర్ణంతోనే తాను ఆగిపోనని చాటుతూ ఆపై ప్రపంచ చాంపియన్‌షిప్‌లోనూ పతకం అందుకున్న అతను... ఇప్పుడు మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. అథ్లెటిక్స్‌ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే డైమండ్‌ లీగ్‌ ఫైనల్స్‌లో భారత జావెలిన్‌ త్రోయర్‌ నీరజ్‌ చోప్రా విజేతగా నిలిచాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత అథ్లెట్‌గా గుర్తింపు పొందాడు. గురువారం రాత్రి జరిగిన ఈ పోటీల్లో సత్తా చాటిన అతను 88.44 మీటర్ల దూరం జావెలిన్‌ విసిరి అగ్రస్థానం అందుకున్నాడు. చెక్‌ రిపబ్లిక్‌కు చెందిన జాకబ్‌ వాలెచ్‌ (86.94 మీటర్లు) రెండో స్థానంలో నిలవగా, జూలియన్‌ వెబర్‌ (ఇంగ్లండ్‌)కు మూడో స్థానం దక్కింది. విజేతగా నిలిచిన నీరజ్‌కు డైమండ్‌ ట్రోఫీతో పాటు 30 వేల డాలర్లు (సుమారు రూ. 24 లక్షలు) ప్రైజ్‌మనీగా దక్కింది.

ఎదురు లేని ప్రదర్శన...

గాయం కారణంగా బర్మింగ్‌హామ్‌ కామన్వెల్త్‌ క్రీడలకు దూరమైన నీరజ్‌ గత నెల 26న లాసానేలో జరిగిన డైమండ్‌ లీగ్‌ అంచెలో అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. ఫలితంగా ఫైనల్స్‌కు అర్హత సాధించడంతో పాటు 2023లో జరిగే వరల్డ్‌ చాంపియన్‌షిప్‌కు కూడా క్వాలిఫై అయ్యాడు. గురువారం ఈవెంట్‌లో నీరజ్‌ తొలి ప్రయత్నం 'ఫౌల్‌' అయింది. అయితే రెండో ప్రయత్నంలో అతని జావెలిన్‌ 88.44 మీటర్లు దూసుకుపోయింది. తర్వాతి మరో నాలుగు ప్రయత్నాల్లోనూ (88 మీ., 86.11 మీ., 87 మీ., 83.60 మీ.) దీనికంటే మెరుగైన ప్రదర్శన ఇవ్వలేకపోయినా... విజేతగా నిలిచేందుకు 88.44 మీటర్లు సరిపోయాయి.



> 'జావెలిన్‌ను 90 మీటర్లు విసిరేందుకు ప్రయత్నించా. దానిని అందుకోలేకపోయినా బాధపడటం లేదు. ఎందుకంటే డైమండ్‌ ట్రోఫీ గెలవడం అన్నింటికంటే ముఖ్యం. అది నేను సాధించాను. 90 మీటర్ల మార్క్‌ అనేది పరిస్థితులను బట్టి ఆధారపడి ఉంది. దానిని అందుకొని కూడా పతకం గెలవకపోతే వృథా కదా! ప్రపంచ అథ్లెటిక్స్‌లో భారత ఆటగాళ్లకు గుర్తింపు రావడం కూడా ఎంతో అవసరం. అన్నింటికి మించి నా కుటుంబం కూడా ఇక్కడే ఉంది. తొలిసారి వారంతా నేను పాల్గొన్న ఒక అంతర్జాతీయ ఈవెంట్‌కు హాజరయ్యారు. మరో వైపు నాపై ఇప్పటికే అంచనాల ఒత్తిడి తీవ్రంగా ఉంది. కొత్తగా ఒత్తిడి పెంచుకోలేను. అందరూ ఇప్పుడు స్వర్ణమే ఆశిస్తున్నారు. నేను 100 శాతం ప్రయత్నిస్తాను కానీ అది ఎప్పుడూ సాధ్యం కాదని అందరూ అర్థం చేసుకోవాలి'
>
> –నీరజ్‌ చోప్రా

రహానే డబుల్‌ సెంచరీ



చెన్నై: భారత టెస్టు జట్టులో కోల్పోయిన స్థానాన్ని మళ్లీ సాధించాలని పట్టుదలగా ఉన్న అజింక్య రహానే దేశవాళీ సీజన్‌ను ఘనంగా ప్రారంభించాడు. నార్త్‌ ఈస్ట్‌ జోన్‌తో జరుగుతున్న దులీప్‌ ట్రోఫీ క్వార్టర్‌ ఫైనల్లో వెస్ట్‌జోన్‌ బ్యాటర్‌ రహానే (264 బంతుల్లో 207 బ్యాటింగ్‌; 18 ఫోర్లు, 6 సిక్స్‌లు) డబుల్‌ సెంచరీతో సత్తా చాటాడు. అతనికి తోడు యశస్వి జైస్వాల్‌ (321 బంతుల్లో 228; 22 ఫోర్లు, 3 సిక్స్‌లు) కూడా ద్విశతకం బాదడం విశేషం. ఫలితంగా రెండో రోజు ఆట ముగిసే సరికి వెస్ట్‌ తమ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 590 పరుగులు చేసింది. ఓపెనర్‌ పృథ్వీ షా (121 బంతుల్లో 113; 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) కూడా శతకం సాధించాడు. బలమైన వెస్ట్‌జోన్‌ బ్యాటింగ్‌ లైనప్‌ ముందు అనామక జట్టుగా నార్త్‌ ఈస్ట్‌ తేలిపోయింది.

భారత్‌ 'ఎ' 229/6

బెంగళూరు: న్యూజిలాండ్‌ 'ఎ'తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సరికి భారత్‌ 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. ప్రియాంక్‌ పాంచల్‌ (87), ఆంధ్ర ప్లేయర్‌ కోన శ్రీకర్‌ భరత్‌ (74 బ్యాటింగ్‌) అర్ధసెంచరీలు సాధించారు. తొలి రోజు వర్షం కారణంగా పూర్తిగా ఆట రద్దు కాగా, శుక్రవారం 66 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది.

జడేజా 'గాయం'పై బోర్డు ఆగ్రహం!



ముంబై: ఆసియా కప్‌ మధ్యలో రవీంద్ర జడేజా అనూహ్యంగా మోకాలి గాయానికి గురై టోర్నీనుంచి తప్పుకున్నాడు. ఇటీవల శస్త్ర చికిత్స కూడా అయింది. అయితే అతను కోలుకొని త్వరలో జరిగే టి20 ప్రపంచకప్‌కు అందుబాటులోకి రావడం సందేహంగా మారింది. సరదాగా సాహస క్రీడలకు ప్రయత్నించి జడేజా గాయపడ్డాడు. దుబాయ్‌ సముద్ర తీరంలో 'స్కై బోర్డు'పై విన్యాసాలు చేయబోయిన అతను జారిపడటంతో మోకాలికి గాయమైంది. అయితే ఒక కాంట్రాక్ట్‌ ప్లేయర్‌ ఇలా మైదానం బయట ఆటతో సంబంధం లేని చోట గాయపడటంపై బీసీసీఐ ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

క్లుప్తంగా

పీజీ ప్రవేశాల దరఖాస్తుల గడువు పొడిగింపు

సాక్షి, అమరావతి: పీజీ వైద్య విద్య కోర్సుల్లో 2022–23 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర కోటా సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పొడిగించింది. ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు శుక్రవారం వెల్లడించారు.

నేడు దూరవిద్య టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన దూరవిద్య పదో తరగతి, ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. ఫలితాలను శనివారం ఉదయం 11 గంటలకు www.apopenrchoo.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచనున్నట్లు సంస్థ డైరెక్టర్ కేవీ శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

‘సీపెట్’ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

సాక్షి, అమరావతి: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ(సీపెట్)లోని రెండేళ్ల పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ సీహెచ్ శేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ ఉత్తీర్ణులైన వారు ప్రవేశాల కోసం 7893586494 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. పీజీ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్, టెస్టింగ్ కోర్సులకు ప్రవేశాలు ఉంటాయన్నారు. మొదటి ఏడాది ప్లాస్టిక్ మెటీరియల్స్ ప్రొడక్షన్ టెక్నాలజీ, క్వాలిటీ నిర్ధారణ విభాగాల్లో శిక్షణ ఉంటుందన్నారు. రెండో ఏడాది కంపెనీలలో స్టైఫండ్‌తో కూడిన ట్రైనింగ్ పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రముఖ ప్లాస్టిక్, అనుబంధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

పాలిసెట్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు పూర్తి

సాక్షి, అమరావతి: పాలిసెట్–2022 కౌన్సెలింగ్‌లో తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. తుది విడతతో కలిపి 260 కాలేజీల్లోని మొత్తం 36,349 సీట్లను భర్తీ చేసినట్లు కన్వీనర్ సి.నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా 37,993 సీట్లు మిగిలి ఉన్నట్లు వివరించారు.

డీఎంఈగా వినోద్‌కుమార్ బాధ్యతల స్వీకారం

సాక్షి, అమరావతి: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)గా డాక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న వినోద్‌కు డీఎంఈగా పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ క్రమంలో ఆయన డీఎంఈ డాక్టర్ రాఘవేంద్రరావు నుంచి బాధ్యతలు స్వీకరించారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్ కొత్త ఆవిష్కరణ

టిగ్‌ల వెల్డింగ్‌కు నూతన పరికరం తయారీ



షిప్‌యార్డు తయారు చేసిన పరికరం

సాక్షి, విశాఖపట్నం: నౌకల తయారీలో రికార్డులు సృష్టిస్తున్న హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) కొత్త పరికరాన్ని ఆవిష్కరించింది. నౌకల నిర్మాణం, మరమ్మతుల సమయంలో టిగ్‌ల వెల్డింగ్ చేసేందుకు కాపర్ నికెల్ గన్ మెటల్‌ను తయారు చేసినట్లు షిప్‌యార్డ్ సీఎండీ హేమంత్ ఖత్రి తెలిపారు. ఈ పరికరం వల్ల టిగ్‌లని వెల్డింగ్ చేసే సమయం, ఖర్చు, శ్రమ ఆదా అవుతాయని చెప్పారు. దీని పేటెంట్‌కు కూడా దరఖాస్తు చేశామన్నారు. ఈ తరహా నూతన ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈలని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పదమ్ సింగ్‌పై సీబీఐ కేసు

దొండపర్తి(విశాఖ దక్షిణ): ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన ప్లాంట్ క్వారంటైన్ స్టేషన్ కార్యాలయంలోని ప్రొటెక్షన్ ఆఫీసర్ పదమ్ సింగ్‌పై సీబీఐ అధికారులు శుక్రవారం కేసు నమోదు చేశారు. 2020 డిసెంబర్ 2 నుంచి 2022 జూలై 15 మధ్యకాలంలో సింగ్ రూ.1,98,22,794 విలువైన స్థిర, చరాస్తులు సంపాదించినట్లు వారు గుర్తించారు. అలాగే ఈ రెండేళ్ల కాలంలో పదమ్‌సింగ్ వాస్తవ ఆదాయం రూ.11,62,816 కాగా.. రూ.20,52,717 ఖర్చు చేసినట్లు తేల్చారు.



మరణమే శరణ్యమా..? కానే కాదు..

దేశంలో పెరుగుతున్న ఆత్మహత్యలు

- బలవన్మరణాలకు కారణమవుతున్న చిన్న చిన్న సమస్యలు
- 2021 సంవత్సరంలో 1.64 లక్షల మంది బలవన్మరణం
- చాలా రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో బలవన్మరణాలు తక్కువే
- దేశవ్యాప్తంగా 33.6 శాతం మంది కుటుంబ సమస్యలతోనే ఆత్మహత్య
- మానసిక, శారీరక రుగ్మతలతో మరో 18 శాతం
- కుంగదీస్తున్న చెడు వ్యసనాలతో 6 శాతం మంది ప్రాణం మీదకు
- కౌన్సెలింగే పరిష్కారమంటున్న నిపుణులు

సాక్షి ప్రతినిధి, అనంతపురం

- ఫ్యాను కొక్కేలే ఉరి కంబాలవుతున్నాయి. పురుగు మందులే పానీయాలవుతున్నాయి. నదీ ప్రవాహం, రైలు పట్టాలు.. ఏది మదిలో తోస్తే అదే మృత్యువుకు మార్గంగా ఎంచుకుంటున్నారు. క్షణాల్లో వారి ప్రాణాలు వారే తీసుకుంటున్నారు. మరికొందరు కుటుంబ సభ్యులను కూడా బలి పెడుతున్నారు.
- సమస్య చిన్నదే.. దాని గురించే పెద్దగా ఆలోచించడం, సమస్యను అధిగమించలేమని భావించడం, సన్నిహితులతో కూడా పంచుకోలేకపోవడం, జీవితం వృథా అనుకోవడం.. చివరకు బలవన్మరణానికి పాల్పడటం.

సమస్య ఏదైనా ఆత్మహత్యే శరణ్యమనుకొనే వారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతోంది. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం 2021 సంవత్సరంలో భారతదేశంలో 1,64,033 మంది కేవలం ఆత్మహత్యల ద్వారానే మృతిచెందారు. చాలా మంది చిన్న చిన్న కారణాలతోనే మానసికంగా కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నట్టు తేలింది. చిన్న వయసులోనే మానసిక రుగ్మతలు, కుటుంబ కలహాలతో కలత చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇలాంటి మృతులను కౌన్సెలింగ్ ద్వారా నియంత్రించే అవకాశమున్నా.. అవి కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఏపీలో తక్కువగా..

రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో బలవన్మరణాలు చాలా తక్కువగా ఉన్నట్లు తేలింది. రాష్ట్రంలో 7,043 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఎక్కువ ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదయ్యాయి. మహారాష్ట్రలో 19,909 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. తమిళనాడులో 16,883 మంది, మధ్యప్రదేశ్‌లో 14,578 మంది, పశ్చిమ బెంగాల్‌లో 13,103 మంది, కర్ణాటకలో 12,259 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. కేవలం ఈ ఐదు రాష్ట్రాల్లోనే 50.8 శాతం ఆత్మహత్యలు నమోదయ్యాయి.

కుటుంబ కలహాలతోనే ఎక్కువగా..

కుటుంబాల్లో చిన్న చిన్న కలహాలే అధిక శాతం ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాయి. ఈ కలహాలతోనే 33.6 శాతం మంది ఆత్మహత్యకు పాల్పడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. చాలామంది యువతీ యువకులు కుటుంబంలో గొడవలకు మనస్తాపం చెంది క్షణికావేశంలో బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ప్రేమలో విఫలమవడం వంటివీ ఎక్కువయ్యాయి. ఒంటరితనం, సామాజిక, లైంగిక వేధింపులు, హింసకు గురవడం, ఆర్థిక సమస్యలు, దీర్ఘకాలిక శారీరక సమస్యలు వంటివి కూడా ఆత్మహత్య వైపు పురిగొల్పుతున్నాయి. చెడువ్యసనాలతో మానసిక కుంగుబాటుకు గురై మరికొందరు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఉరేసుకోవడం, పురుగుల మందు తాగడం, నీటిలో దూకడం, ఒంటికి నిప్పు పెట్టుకోవడం వంటి మార్గాల ద్వారా ఎక్కువమంది ప్రాణాలు తీసుకుంటున్నారు.

కౌన్సెలింగ్ మేలు

సమస్యల్లో ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. మానసిక వేదనతో బాధ పడుతున్న వారిని సన్నిహితులు, స్నేహితులు గుర్తించాలి. వారిని వేధిస్తున్న సమస్య నుంచి బయటపడేసే మార్గాలు చూడాలి. వారిలో మనోధైర్యం కల్పించాలి. ఇంకా అవసరమైతే సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ ఇప్పించాలి. వారి సమస్యకు పరిష్కారాలున్నాయని, మరణమే శరణ్యం కాదని విశదీకరించి చెప్పాలి. అప్పుడే వారు ఆత్మహత్య చేసుకోవాలన్న భావన నుంచి బయటకొచ్చి మామూలు మనుషులుగా మారతారని నిపుణులు చెబుతున్నారు.

ఆత్మహత్యలు ఇలా..

కారణం	శాతం
కుటుంబ సమస్యలు	33.6
మానసిక, శారీరక సమస్యలు	18
చెడు వ్యసనాలు	6
వైవాహిక సమస్యలు	5
ప్రేమలో వైఫల్యం	4.4
ఆర్థిక సమస్యలు	3.4
నిరుద్యోగం	2.3
పరీక్షలు తప్పడం	1.4
పేదరికం	1.2

దీన్ని సమస్యగా చూడకపోవడమే పెద్ద సమస్య



గాయం తగిలితే వెంటనే డాక్టరు దగ్గరకు తీసుకెళుతున్నారు. అదే మానసిక సమస్యతో బాధపడే వారిని పట్టించుకోవడం లేదు. దీన్ని సమస్యగా చూడటంలేదు. డిప్రెషన్‌తో బాధపడుతున్న వారిని సకాలంలో గుర్తించి కౌన్సెలింగ్ ఇప్పిస్తే ఆత్మహత్యలను నియంత్రించవచ్చు. దేశవ్యాప్తంగా మానసిక సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న వారు పెరుగుతున్నారు. ఇలా అర్ధంతరంగా జీవితాలని ముగిస్తున్న వారిలో యువత ఎక్కువగా ఉండటం విస్మయపరిచే అంశం.

– డాక్టర్ విశ్వనాథరెడ్డి, మానసిక వైద్య నిపుణులు, నేషనల్ హెల్త్ మిషన్

ప్రధాన రాష్ట్రాల్లో ఆత్మహత్యల శాతం

రాష్ట్రం	శాతం	రాష్ట్రం	శాతం
మహారాష్ట్ర	13	గుజరాత్	5.3
తమిళనాడు	11	తెలంగాణ	5.3
మధ్యప్రదేశ్	9.5	ఛత్తీస్‌గఢ్	5.0
పశ్చిమబెంగాల్	8.6	ఆంధ్రప్రదేశ్	4.6
కర్ణాటక	8.0	ఒడిశా	3.6
కేరళ	5.6	ఉత్తరప్రదేశ్	3.1

తల్లుల ఖాతాల్లో యూనిఫాం కుట్టు కూలీ

రూ.61.73 కోట్లు జమ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి :‘జగనన్న విద్యాకానుక’లో భాగంగా 2021–22 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఇచ్చిన 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టు కూలీ కోసం 43,06,032 మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.61,72,82,160 జమ చేసింది. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.120.. తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు రూ.240 చొప్పున ఇచ్చామని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుక పథకం కింద ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్, జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, పిక్టోరియల్, ఆక్స్ ఫర్డ్ డిక్షనరీతో పాటు బ్యాగును కిట్‌గా అందించామని తెలిపారు.

తెలంగాణ

కుటుంబ పార్టీలు దేశం కోసం ఆలోచించవు

- కేసీఆర్‌పై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ ధ్వజం
- బీజేపీకి వ్యతిరేకంగా ప్రజల్ని ఏకం చేయాలంటే కేసీఆర్‌కు మరో 50 ఏళ్లు పడుతుందేమోనని ఎద్దేవా




సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఒక్క కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందుతోందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ విమర్శించారు. ప్రభుత్వం అనేది ప్రజలందరి కోసం పనిచేయాలి గానీ, ఒక కుటుంబం కోసం కాదన్నారు. కుటుంబ పార్టీలు కొడుకు, కూతురు గురించి తప్ప దేశం కోసం ఆలోచించవని విమర్శించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనడానికి వచ్చిన అస్సాం సీఎం చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. బీజేపీకి వ్యతిరేకంగా దేశ ప్రజల్ని ఏకం చేయడానికి కేసీఆర్‌కు మరో 50 ఏళ్లు పడుతుందేమోనని ఆయన ఎద్దేవాచేశారు. రాహుల్‌గాంధీకి నిజంగా దేశ భక్తి ఉంటే 1947లో ఎక్కడైతే విభజన జరిగిందో అక్కడ భారత్ జోడో యాత్ర చేయాలని వ్యాఖ్యానించారు. ఎక్కడైతే జోడించాలో అక్కడ ఆ పని చేయాలి తప్ప పటిష్టంగా ఉన్న దేశంలో ‘భారత్ జోడోలు’ ఎందుకని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వినాయక శోభాయాత్రను చూడటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా, శోభాయాత్రలో భాగంగా హైదరాబాద్ మొజంజాహి(ఎంజే) మార్కెట్ వద్ద హిమంత ఉన్న వేదిక పైకి టీఆర్ఎస్ నేత నంద కిషోర్ వ్యాస్ దూసుకెళ్లడం ఉద్రిక్తతకు దారితీసింది. ఆ సమయంలో ప్రసంగిస్తున్న ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవంతరావు నుంచి మైకును పక్కకు లాగారు. పక్కనున్న హిమంతను నిలదీసేందుకు ప్రయత్నించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

వైఎస్సార్ అవార్డులకు అర్హుల ఎంపికకు హైపవర్ కమిటీ

- 2022 సంవత్సరానికి ఎంపికకు సజ్జల నేతృత్వంలో కమిటీ
- నవంబర్ 1న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అవార్డుల బహూకరణ

సాక్షి, అమరావతి: వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులకు అర్హులను ఎంపిక చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైపవర్ స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. 2022 సంవత్సరానికి ప్రజాసేవలో విశేష ప్రతిభ కనపర్చినవారిని ఈ అవార్డులకు ఎంపిక చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో తొమ్మిదిమంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీలో ప్రభుత్వ సలహాదారులు దేవులపల్లి అమర్, జి.వి.డి.కృష్ణమోహన్, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రేవు ముత్యాలరాజు, అనూరాధ రాజరత్నం, సాయిప్రసాద్, గిరిజాశంకర్, బాలసుబ్రమణ్యంరెడ్డి, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ విజయకుమార్‌రెడ్డి ఉన్నారు. అవార్డులకు ఎంపికచేసిన వారి జాబితాను సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సీఎస్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నవంబర్ 1న ఏటా ఈ అవార్డులను బహూకరించనున్నారు. 2021 సంబంధించిన అవార్డులను గతేడాది నవంబర్ 1న అందజేసిన విషయం తెలిసిందే.



రూ.కోటితో విఘ్నేశ్వరుడు ధగధగ

కోటి రూపాయల కరెన్సీ నోట్ల అలంకారంలో గణనాథుడు

ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని వాసవి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు కోటి రూపాయల కరెన్సీ నోట్లతో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితికి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రోజుకొక అలంకరణతో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం గణనాథుడితో పాటు మండపాన్ని సైతం కరెన్సీ నోట్లతో అలంకరించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. - నందిగామ



చిత్తూరులో దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు



నెల్లూరు నవాబుపేటలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్

మీ వెంటే మేమంతా

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తోన్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ప్రజా సంక్షేమానికై అహర్నిశలూ శ్రమిస్తున్న జగనన్న వెంటే తామంతా నడుస్తామని నాయకులతో ప్రజలు చెబుతున్నారు. అన్ని జిల్లాల్లో శుక్రవారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు తమ దృష్టికి వస్తే అక్కడికక్కడే పరిష్కరించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను నెరవేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.



పశ్చిమగోదావరి జిల్లా ఎల్బీచర్లలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.